గూగుల్‌కు భారీ షాక్..
రూ.4,433 కోట్ల జరిమానా..!
2 లో

# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:27 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | బుధవారం 23 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-

రూ.11,359 కోట్ల పనులకు

## సీఎం చంద్రబాబు శ్రీకారం

- రాష్ట్రవ్యాప్తంగా రూ.11,359 కోట్ల పట్టణ అభివృద్ధి పనులకు శ్రీకారం
- హెచ్ఏఎం పద్ధతిలో తొలిసారిగా 123 మున్సిపాలిటీల్లో పనుల ప్రారంభం
- కుప్పం నుంచి లాంఛనంగా పనులను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- సుమారు 2,165 కిలోమీటర్ల రోడ్లు, 502 పార్కుల నిర్మాణం లక్ష్యం
- శాంతిపురం వద్ద హంద్రీనీవా కాలువకు జలహారతి ఇవ్వనున్న ముఖ్యమంత్రి




కుప్పం: రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు ) వర్చువల్‌గా శంకు స్థాపన చేశారు. కుప్పం నియోజకవర్గం కడపల్లెలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు"రాష్ట్ర మున్సిపల్ చరిత్రలో ఇవాళ సువర్ణాధ్యాయం. పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేసేలా కార్యక్రమాన్ని చేపట్టిన మున్సిపల్ శాఖ మంత్రి, అధికారులకు అభినందనలు. రెండేళ్లపాటు సంక్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని అభివృద్ధి దిశగా పాలన కొనసాగిస్తున్నాం. ఇవాళ పట్టణ ప్రాంతాల్లో రూ.11,359 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టాం. ప్రస్తుతం జరుగుతున్న పనులతో కలిపి రూ.50 వేల కోట్ల పనులకు ప్రతిపాదనలు చేశాం. ఈ పనులు పూర్తయితే రాష్ట్రం దశ-దిశ మారుతుంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రూ.22,330 కోట్ల పనులు కొనసాగుతున్నాయి. మరో ఆరు నెలల్లో రూ.17వేల కోట్ల పనులను ప్రారంభిస్తాం. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో రూ.7,496 కోట్ల పనులు చేపడుతునాఒక్క విశాఖ కార్పొరేషన్ పరిధిలోనే రూ.3,890 కోట్ల పనులు జరుగుతాయి. రోడ్లు, పార్కులు, సెంట్రల్ మీడియన్లు, సీనరేజి పనుల్ని మున్సిపాలిటీల్లో చేపట్టాలని నిర్ణయించాం. రిజర్వాయర్ల ద్వారా నీటిని నిల్వ చేసేందుకు కూడా కార్యక్రమం చేపట్టాం. 2027 నాటికి రాష్ట్రంలోని టిడ్కో గృహాలను పూర్తి చేస్తాం. విశాఖలో 28,500 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇచ్చాం. అభ్యంతరం లేనిచోట్ల ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. ఎకానమీలో పట్టణ ప్రాంతాలు గ్రోత్ ఇంజిన్లుగా ఉంటాయి. వీకెండ్ ఎకానమీ పెంపొందించేలా వివరాలు2లో..

ఆదిలాబాద్ రిమ్స్

## విషాదం.. రేవంత్ విచారం

ఆసుపత్రిలో ఏసీ పేలి ఇద్దరు చిన్నారుల మృతి
అత్యంత బాధాకరమన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశం



2 లో

## ఓయో గదిలో యువతి మృతి...

### ప్రియుడి చుట్టూ




శేరిలింగంపల్లి,? మాదాపూర్ సిద్ధిఖీనగర్‌లోని ఓయో హోటలలో విశాఖపట్నం యువతి అనుమానాస్పదంగా మృతి చెందడంతో నగరంలో కలకలం నెలకొంది. మృతురాలిని షారోన్ నిఖిత టోప్నోగా మాదాపూర్ పోలీసులుగుర్తించారు. ఆమెతో కలిసి గది తీసుకున్న ప్రియుడు శ్రీనివాస రవి తేజ ఆసుపత్రి నుంచి తప్పించుకుపోయాడు. ప్రాథమిక విచారణలో తెలిసిందేమిటంటే.. సోమవారం మధ్యాహ్నం ఇద్దరూ హైదరాబాద్ చేరుకుని, సిద్ధిఖీనగర్ రోడ్ నం.5లోని హోటల్ ఓఎస్ఎల్ఎన్ టెర్మినస్‌లో 303వ గదిని ఓయో యాప్ ద్వారా బుక్ చేసుకున్నారు. తెల్లవారు జామున సుమారు ఒంటిగంటకు కొండాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రి నుంచి మహిళ మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం అందింది.నగర పర్యటనలను అన్వేషించండి యువతిని ప్రియుడు, హోటల్ సిబ్బందితో కలిసి అత్యవసరంగా ఆసుపత్రికి తీసుకెళ్లినా.. అక్కడికి చేరేలోపే ప్రాణాలు పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ముఖం, తలపై తీవ్ర గాయాలు, వాపులు కనిపించడంతో హత్యగా అనుమానం బలపడింది. ఆసుపత్రికి వచ్చిన రవి తేజ సిబ్బంది కంటపడకుండా అక్కడి నుంచి పరారయ్యాడు. ఘటనా స్థలమైన 303వ వివరాలు2లో..

### పిఠాపురం అభివృద్ధికి పవన్ బాట.. రూ.1,500 కోట్ల పనులు



పిఠాపురం: కాకినాడ జిల్లా పిఠాపురంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రెండోరోజు పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా రూ.1500 కోట్లతో పలు అభివృద్ధి పనులను ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. మంగళవారం ఉదయాన్నే పవన్ తన పర్యటనను ప్రారంభించారు. తొలుత గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని శ్రీసీతారామ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వివరాలు2లో..

## కావేరి జలాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు



హైదరాబాద్: కావేరి జలాల కేటాయింపుల విషయంలో కర్ణాటకకు అదనంగా 70టీఎంసీల(నీటిని కేటాయించాలని కోరుతూ దాఖలైన రిట్ పిటిషన్‌ను సుప్రీంకోరుకొట్టివేసింది. అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో సంబంధిత రాష్ట్రాలకే ప్రధానంగా చట్టపరంగా వాదించే హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసినట్లు పిటిషన్‌పై వచ్చిన వివరాలు సూచిస్తున్నాయి. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఇప్పటికే కావేరి జలాల అంశంపై చట్టపరమైన పోరాటం కొనసాగిస్తున్న నేపథ్యంలో, ప్రైవేట్ సొసైటీలు లేదా థర్డ్ పార్టీలుగా ఉన్న సంస్థలు ఈ వివాదంలో జోక్యం చేసుకోవడానికి అవకాశం లేదని కోర్టు పేర్కొన్నట్లు సమాచారంనగర పర్యటనలను అన్వేషించండప్రైవేట్ సొసైటీల పిటిషన్లను వరుసగా విచారిస్తూ పోతే అంతర్రాష్ట్ర జల వివాదాలకు ముగింపు ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. నదీ జలాల కేటాయింపులపై సంబంధిత రాష్ట్రాలే తమ వాదనలు వినిపించాల్సి ఉంటుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇప్పటికే కావేరి జలాల అంశానికి సంబంధించి పలు కేసులు పెండింగ్‌లో ఉన్నందున, అదే అంశంపై కొత్తగా థర్డ్ పార్టీల వ్యాజ్యాలకు తావు లేదన్న అభిప్రాయాన్ని కోర్టు వ్యక్తం చేసినట్లు పిటిషన్ వివరాలు పేర్కొంటున్నాయికావేరి జలాల వివాదంలో సుప్రీంకోర్టు 2018లో తుది ే వివరాలు2లో..

## రాప్తాడులో లోకేశ్‌కు బ్రహ్మరథం.. విగ్రహాల ఆవిష్కరణ



రాప్తాడు నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి లోకేశ్
భారీ ర్యాలీలో పాల్గొని ప్రజలకు అభివాదం చేసిన లోకేశ్
అనంతరం ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర విగ్రహాలను ఆవిష్కరణ
అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి

అమరావతి:రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో అపూర్వ స్వాగతం లభించింది. నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన ఆయనకు రాప్తాడు కూడలిలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు.రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు భారీ గజమాలతో మంత్రి లోకేశ్‌కు ఘనంగా వివరాలు2లో..

## వందేమాతరం గీతంపై సుప్రీంకోర్టు కీలక స్పందన



న్యూఢిల్లీ: వందేమాతరం గీతంలోని ఎన్ని చరణాలు పాడాలనే అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వందేమాతరం ఆలాపనకు సంబంధించి శిక్షాత్మక చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. వందేమాతరంలోని ఆరు చరణాలను తప్పనిసరిగా పాడాలంటూ కేంద్రం జారీ చేసిన మార్గదర్శకాలు, సంబంధిత చట్టపరమైన నిబంధనలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై కోర్టు విచారణ చేపట్టింది. ప్రముఖ సంగీత విద్వాంసుడు టి.ఎం. కృష్ణ ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు.అన్ని చరణాలను పాడని వ్యక్తులపై శిక్షాత్మక చర్యలు తీసుకోవచ్చా అనే ప్రశ్నను సుప్రీంకోర్టు పరిశీలించనుంది. అయితే వందేమాతరంలోని రెండు చరణాలా, ఆరు చరణాలా అనే అంశంపై ఈ దశలో వివరాలు2లో..

## యూపీఐ ఛార్జీలపై ఎన్‌పీసీఐ స్పష్టత..

### చిన్న వ్యాపారులపై భారం లేదు!

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా చేసే చెల్లింపుల్లో మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) పై జీఎస్టీ విధిస్తారని, దీనివల్ల డిజిటల్ చెల్లింపులు ఖరీదుగా మారతాయని, ముఖ్యంగా చిన్న వ్యాపారులపై భారం పడుతుందని కొన్ని మీడియా మాధ్యమాలలో వస్తున్న వార్తలను 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' (ఎన్‌పీసీఐ) ఖండించింది. ఈ ఆందోళనలు పూర్తిగా అవాస్తవమని, అపోహలు మాత్రమేనని ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.ఎన్‌పీసీఐ వివరణ ప్రకారం, ఎండీఆర్ అనేది కేవలం రూ.2,000 కంటే ఎక్కువ విలువైన 'పర్సన్-టు-మర్చంట్' (పీ2ఎం) లావాదేవీలకు వివరాలు2లో..



## గూగుల్‌కు భారీ షాక్.. రూ.4,433 కోట్ల జరిమానా..!

ఢిల్లీ: యూజర్ల లొకేషన్ డేటాను దుర్వినియోగం చేసిన ఆరోపణల నేపథ్యంలో గూగులకు ఐరోపా సమాఖ్యకు సుప్రీంకోర్టు భారీ జరిమానా విధించింది. వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించినందుకు సుమారు రూ.4,433 కోట్ల జరిమానా విధించినట్లు సమాచారం. యూజర్ల లొకేషన్ సమాచారాన్ని ఏ విధంగా సేకరిస్తోంది, ఉపయోగిస్తోంది, అలాగే ఆ డేటాపై వినియోగదారులకు ఎంత మేర నియంత్రణ కల్పిస్తోంది అనే అంశాలపై ఈ చర్యకు సంబంధించిన దర్యాప్తు సాగినట్లు తెలు స్తోంది. వ్యక్తిగత డేటా రక్షణ, వినియోగదారుల గోప్యతకు సం బంధించిన నిబంధనలను టెక్ సంస్థలు తప్పనిసరిగా పాటిం చాల్సిన అవసరాన్ని ఈ పరిణామం మరోసారి చర్చకు తెచ్చింది.

### రూ.11,359 కోట్ల పనులకు

## సీఎం చంద్రబాబు శ్రీకారం

మొదటి పేజి తరువాయి

చర్యలు తీసుకోవాలి. 2047 నాటికి ప్రతి మున్సిపాల్టీని స్వర్ణ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి. గత పాలనలో జల్ జీవన్ మిషన్ లాంటి కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు వాడకుండా నిర్లక్ష్యం చేశారు. పట్టణాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు శ్రద్ధ పెట్టాలి" అని చంద్రబాబు అన్నారు.హంద్రీనీవా జలాలకు సీఎం జలహారఅనంతరం గుండిశెట్టిపల్లె వద్ద హంద్రీనీవా జలాలకు సీఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. గంగమ్మకు పసుపు, కుంకుమ సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు అక్కడికి తరలివచ్చారు.

## ఓయో గదిలో యువతి మృతి...

మొదటి పేజి తరువాయి

గదిని పరిశీలించిన పోలీసులకు గోడలపై, బెడ్‌షీట్‌పై రక్తపు మరకలు కనిపించాయి. వెంటనే క్లూస్ టీమ్‌ను రప్పించి కీలక ఆధారాలు సేకరించారు. ప్రాథమికంగా రవి తేజే దాడి చేసి హత్య చేసి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. నివేదిక వస్తేనే మరణానికి అసలు కారణం స్పష్టమవుతుందని అధికారులు చెబుతున్నారు. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. హోటల్ సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగుతోంది.

## వందేమాతరం గీతంపై సుప్రీంకోర్టు కీలక స్పందన

మొదటి పేజి తరువాయి

తుది నిర్ణయం తీసుకోలేదని తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులవందేమాతరం సవరణ చట్టం, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు సంబంధించి కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఈ అంశంపై రెండు వారాల్లో సమాధానం ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. పౌరుల మత విశ్వాసాలు, రాజ్యాంగం కల్పించే హక్కులు కూడా ఈ వ్యవహారంలో పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలని విచారణ సందర్భంగా కోర్టు పేర్కొన్నట్లు సమాచారంపిటిషనర్ తరఫు న్యాయవాది మురళీధర్ వాదనల సందర్భంగా కూడా పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఆరోపణలు తీవ్రంగా ఉన్న వ్యక్తుల విషయంలోనూ చట్ట ప్రకారం విచారణ జరగాల్సిందేనని కోర్టు తెలిపింది. దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిన అంశంవందేమాతరం పూర్తి ఆరు చరణాల వెర్షన్‌పై కేంద్రం గతంలో మార్గదర్శకాలు జారీ చేసింది. 2026లో కాశవాణి కూడా ఆరు చరణాల వెర్షన్‌ను ప్రసారం చేయడం ప్రారంభించింది. ఇదిలా ఉండగా, కర్ణాటక ప్రభుత్వం సెప్టెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో సాధారణంగా మొదటి రెండు చరణాలు మాత్రమే ఆలపించేలా ఆదేశాలు జారీ చేయగా, దీనిని సవాల్ చేస్తూ కర్ణాటక హైకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది.ఈ నేపథ్యంలో వందేమాతరం ఆలాపన, పౌరుల హక్కులు, ప్రభుత్వ మార్గదర్శకాల అమలు వంటి అంశాలపై సుప్రీంకోర్టు విచారణకు ప్రాధాన్యం ఏర్పడింది.

## పిఠాపురం అభివృద్ధికి పవన్ బాట.. రూ.1,500 కోట్ల పనులు



మొదటి పేజి తరువాయి

పలు పథకాల లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను అందజేశారు. 30 మంది మత్స్యకారులకు రక్షణ పరికరాలు అందించారు. ఆ తర్వాత ఆర్‌ఆర్‌బీహెచ్‌ఆర్ మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో పవన్ మాట్లాడారు."పిఠాపురంలో శాశ్వత డంపింగ్ యార్డుకు పరిష్కారం చూపాం. రోజుకు 72 లక్షల లీటర్ల సామర్థ్యంతో 2 ఎస్‌పీటీల నిర్మాణం చేపట్టాం. రూ.225 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తున్నాం. రూ.34 కోట్లతో ఆలయాల అభివృద్ధి, పునరుద్ధరణ పనులు ప్రారంభించాం. రూ.2కోట్లతో కుంతీ మాధవస్వామి ఆలయ కోనేరును పునరుద్ధరించాం. మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనాలను ఏర్పాటు చేస్తున్నాం. 40 టన్నుల తడి చెత్తను శుభ్రం చేసే ప్లాంట్లు అందుబాటులోకి తీసుకొస్త్నున్నాం" అని పవన్

# యూపీఐ ఛార్జీలపై ఎన్‌పీసీఐ స్పష్టత..




మొదటి పేజి తరువాయి

మాత్రమే వర్తిస్తుంది. రూ.2,000 వరకు జరిపే లావాదేవీలకు ఎలాంటి ఎండీఆర్ లేనందున, వాటిపై జీఎస్టీ ప్రభావం కూడా ఉండదని స్పష్టం చేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం దేశంలో జరిగే మొత్తం యూపీఐ మర్చంట్ లావాదేవీల్లో 96% పైగా రూ.2,000 లోపువేనని, అందువల్ల అత్యధిక లావాదేవీలపై ఈ మార్పు ప్రభావం ఏమాత్రం ఉండదని పేర్కొంది.అంతేకాకుండా, నెలకు లక్ష రూపాయల వరకు యూపీఐ ద్వారా చెల్లింపులు స్వీకరించే చిన్న వ్యాపారులు ఎండీఆర్ చెల్లించాల్సిన అవసరం లేదని, కాబట్టి వారికి జీఎస్టీ సమస్యే ఉత్పన్నం కాదని తెలియజేసింది. ఒకవేళ రూ.2,000 పైబడి లావాదేవీలు జరిపి ఎండీఆర్ చెల్లించే వ్యాపారులు దానిపై జీఎస్టీ కట్టినా, ఆ మొత్తాన్ని వారు విక్రయించే వస్తువులపై చెల్లించాల్సిన జీఎస్టీ నుంచి మినహాయింపు (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్) పొందవచ్చని వివరించింది. ఫలితంగా, వ్యాపారులపై ఈ జీఎస్టీ భారం వాస్తవానికి ఉండదని ఎన్‌పీసీఐ స్పష్టం చేసిందివ్యక్తుల మధ్య జరిగే 'పర్సన్-టు-పర్సన్' (పీ2పీ) లావాదేవీలపై ఈ నిబంధనల ప్రభావం ఏమాత్రం ఉండదని కేంద్ర ఆర్థిక శాఖ ఇదివరకే స్పష్టం చేసింది. ఎంత మొత్తం బదిలీ చేసినా ఈ లావాదేవీలు ఎప్పటిలాగే పూర్తిగా ఉచితంగానే కొనసాగుతాయి. ఎండీఆర్ అనేది ప్రభుత్వం లేదా ఎన్‌పీసీఐ వసూలు చేసే పన్ను కాదని, యూపీఐ వ్యవస్థ నిర్వహణ, విస్తరణకు సహకరించేందుకు బ్యాంకులు, పేమెంట్ యాప్ ప్రొవైడర్ల వంటి భాగస్వాములకు పంచే రుసుము అని కూడా వివరించిందికొత్త నిబంధనల ప్రకారం రూ.2,000 దాటిన పీ2ఎం లావాదేవీలపై 0.4% నామమాత్రపు ఎండీఆర్ వర్తిస్తుంది. రూ.75,000, ఆపైబడిన లావాదేవీలకు ఎండీఆర్ గరిష్ఠంగా రూ.300గా పరిమితం చేశారు. రైల్వే, టెలికాం, ఇంధనం, వ్యవసాయం వంటి అత్యవసర, తక్కువ మార్జిన్లు ఉండే రంగాల్లో రూ.2,000 దాటిన లావాదేవీలకు ఒక్కోదానికి కేవలం రూ.5 ఫ్లాట్ ఛార్జీ వర్తిస్తుందని ఎన్‌పీసీఐ తెలిపింది.

## రాప్తాడులో లోకేశ్‌కు బ్రహ్మరథం.. విగ్రహాల ఆవిష్కరణ

మొదటి పేజి తరువాయి

స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు తరలివచ్చారుమంత్రి లోకేశ్ రాక సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్దఎత్తున బాణసంచా కాల్చి, డప్పు వాయిద్యాలతో సంబరాలు జరుపుకున్నారు. రాప్తాడు సర్కిల్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు యువనేత నారా లోకేష్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పరిటాల శ్రీరామ్‌తో కలిసి వాహనంపైకి ఎక్కిన లోకేశ్, దారిపొడవునా ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారుపార్టీ జెండాలు చేతబూనిన కార్యకర్తలు 'జై తెలుగుదేశం' నినాదాలతో రాప్తాడు రహదారులను హోరెత్తించారు. ఈ ర్యాలీ కారణంగా ఆ ప్రాంతమంతా పసుపుమయంగా మారిందిర్యాలీ అనంతరం మంత్రి లోకేశ్ తొలుత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ తర్వాత రాప్తాడు సర్కిల్‌లో ఏర్పాటు చేసిన



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు, దివంగత నేత పరిటాల రవీంద్ర విగ్రహాలను ఆవిష్కరించారు. మంత్రి పర్యటన నేపథ్యంలో రాప్తాడులో పండుగ వాతావరణం నెలకొంది.

## బాలికపై లైంగిక వేధింపులు.. రాజకీయ దుమారం రేపిన మంత్రి వ్యాఖ్యలు




బిహార్: బిహార్‌లోని జముయి జిల్లాలో ఓ అల్లరి మూక బాలికను చుట్టుముట్టి లైంగికంగా వేధించిన ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. అయితే.. ఈ ఘటనపై బిహార్ మంత్రి శ్రవణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. "ప్రపంచం పూర్తిగా నేర రహితంగా ఉండదు. ఇలాంటి చిన్నచిన్న ఘటనలు అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయి. వాటిపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది" అని మంత్రి అన్నారు. నిందితులు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని పేర్కొన్నారు. అయితే బాలికకు జరిగిన అన్యాయాన్ని.. చిన్న ఘటనగా పేర్కొనడంపై ప్రతిపక్షాలు ఆయనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నాయి. మహిళలకు, బాలికలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రతిపక్ష నేత తేజస్వీ యాదవ్ (వయిఖుంష్రుషఞ ్రాతీఖుయిుఎ ్ఖుఖుజ) మండిపడ్డారు.జముయిలో శనివారం రాత్రి స్నేహితులైన ఇద్దరు టీనేజర్లు.. కోచింగ్ సెంటర్‌కు వెళ్లి వస్తుండగా రోడ్డుపైనే దుండగులు అడ్డగించారు. వారిపై దాడి చేశారు. బాలికను వెంటపడి కొట్టారు. గట్టిగా పట్టుకుని లాక్కెళ్లారు. అభ్యంతరకరంగా తాకారు. ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఆ వీడియోల ఆధారంగా ఏడుగురు నిందితులను గుర్తించినట్లు జిల్లా ఎస్పీ బిశ్వజీత్ దయాల్ తెలిపారు. వారిలో ముగ్గురిని ఇప్పటికే అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ (చీఃఱశీఎఱ్రీ జశీఎఎఱంంఱశీఅ టశీ ఔశీఎవఅ) తీవ్రంగా స్పందించింది. నిందితులందరినీ గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని.. సామాజిక మాధ్యమాల నుంచి ఆ వీడియోను తొలగించాలని ఆదేశించింది.

## ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ధనార్జన సంస్థలు కారాదు

ఢిల్లీ: డబ్బు ఆర్జించటమే ప్రైవేటు విశ్వవిశ్వవిద్యాలయాల లక్ష్యం కారాదని, అందుకు ఆ సంస్థలను అనుమతించరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేటు విశ్వవిద్యాలయాలు తమ ఐదేళ్ల ఆడిటెడ్ ఆర్థిక గణాంకాల రికార్డుల వివరాలను ఆరు వారాల్లోగా సమర్పించాలని జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఎన్.వి.అంజరియా ధర్మాసనం ఆదేశించింది. నిధుల వినియోగం, రుసుముల వసూళ్లు, ఖర్చులు, నిధుల మిగులు, విద్యాకార్యకలాపాలతో నేరుగా సంబంధంలేని వ్యక్తులకు చెల్లింపులు తదితర వివరాలన్నీ ఉండాలని స్పష్టం చేసిందిఆ విశ్వవిద్యాలయాల నుంచి అందిన వివరాలతో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. 'ప్రతి విద్యాసంస్థకు సామాజిక లక్ష్యం ఉండాలి. సంస్థ సాఫీగా కొనసాగడానికి ఆర్థిక వనరుల బాధ్యతాయుత నిర్వహణ కొనసాగాలి. అదే సమయంలో బోధన, బోధనేతర సిబ్బంది శ్రమకు తగిన చెల్లింపులూ జరగాలి' అని ధర్మాసనం అభిప్రాయపడింది. నొయిడాలోని ఓ ప్రైవేటు విశ్వవిద్యాలయంపై విద్యార్థి వ్యాజ్యంపై విచారణలో భాగంగా ధర్మాసనం ఈ ఆదేశాలిచ్చింది. తదుపరి విచారణను నవంబరు 19కి వాయిదా వేసింది.మళ్లీ అరెస్టు చేయాలంటే మేజిస్ట్రేట్ అనుమతి తప్పనిసఅరెస్టు కారణాలు చూపలేకపోవడం, లేదా 24 గంటలకు పైగా నిర్బంధంలో ఉంచడం వల్ల విడుదల చేసిన వ్యక్తిని అదే కేసులో మళ్లీ అరెస్టు చేయడానికి మేజిస్ట్రేట్ అనుమతిని దర్యాప్తు సంస్థ తప్పనిసరిగా పొందాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 'రాజ్యాంగ అధికరణలు 22(1), 22(2) ప్రకారం..అకారణంగా ఏ వ్యక్తినీ అరెస్టు చేయకూడదు. నిర్బంధంలోకి తీసుకున్న ప్రతివ్యక్తినీ 24 గంటల్లోగా సమీప మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చాలి. ఈ నిబంధనలను ఉల్లంఘించడానికి వీల్లేదు' అని జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ ధర్మాసనం పేర్కొంది. నిబంధనలు



ఉల్లంఘించిన అధికారి విచక్షణకు మళ్లీ నిందితుడిని అరెస్టు చేసే అవకాశాన్ని వదిలిపెట్టరాదని తేల్చిచెప్పిందికేసు తదుపరి దర్యాప్తులో భాగంగా నిందితుడి అరెస్టు, రిమాండ్ తప్పనిసరైతే...అందుకుగల కారణాలను మేజిస్ట్రేట్‌కు దర్యాప్తు సంస్థ వివరించాలని చెబుతూ మిహిర్ రాజేశ్ కేసులో ఇచ్చిన తీర్పు(2025)ను ప్రస్తావించింది. నిందితుడి అరెస్టుకు కారణాలు చూపలేకపోయిన తొలి అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపింది. కేసును మరొక అధికారికి బదిలీ చేయాలని పేర్కొంది. తన వద్దకు వచ్చిన అభ్యర్థనపై మేజిస్ట్రేట్ వారంలోగా నిర్ణయం తీసుకోవాలని, సహజ న్యాయసూత్రాలను పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. పోక్సో కేసులో నిందితుడు జస్కరణ్ జీత్‌సింగ్‌ను మళ్లీ అరెస్టు చేసేందుకు అనుమతిచ్చిన పంజాబ్, హరియాణా హైకోర్టు నిర్ణయాన్ని కొట్టివేస్తూ సుప్రీం ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది.

# కావేరి జలాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

మొదటి పేజి తరువాయి

కటాయింపులపై తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఆ తీర్పులో కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిల మధ్య నీటి కేటాయింపులకు సంబంధించిన అంశాలను కోర్టు పరిశీలించింది.అయితే, మీరు అందించిన తాజా తీర్పు వివరాలకు సంబంధించిన అధికారిక సుప్రీంకోర్టు తీర్పు ప్రతిని నేను ప్రస్తుతం ధృవీకరించలేకపోయాను. అందువల్ల 70 టీఎంసీల పిటిషన్‌పై తీర్పు తేదీ, కేసు నంబర్, న్యాయమూర్తుల వివరాలను అధికారిక తీర్పు ఆధారంగా నిర్ధారించడం అవసరం.

## బంగాళాఖాతంలో వాయుగుండం.. తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు



హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో ఇవాళ, రేపు (మంగళ, బుధవారాల్లో) భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ 8 జిల్లాలకు అతి భారీ, 20 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు పేర్కొంది. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న 12 గంటల్లో వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు తెలిపింది. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో రాష్ట్రంలో పలు చోట్ల అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## జగదీశ్‌రెడ్డికి 50 ఎకరాల్లో ఫాంహౌస్

హైదరాబాద్: "తెలంగాణను తొమ్మిదిన్నరేళ్ల పాలించి ప్రభుత్వ, ఎసైన్డ్, ఇనాం భూములను ఆక్రమించి జలవనరులను కబ్జా చేసిన కేసీఆర్ కుటుంబ దోపిడీని అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి బట్టబయలు చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులతోపాటు.. భారాస నాయకులు చేసిన దారుణాలను బహిర్గతం చేసేందుకే నిజనిర్ధారణ యాత్రను చేపట్టాం" అని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల బృందం సభ్యులు, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూరులో సూర్యాపేట ఎమ్మెల్యే జి.జగదీశ్‌రెడ్డికి చెందిన ఫాంహౌస్‌ను ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి వారు సోమవారం సందర్శించారు. జగదీశ్‌రెడ్డికి మద్దూరులోని సర్వే నంబర్లు 162, 223లలోని 50 ఎకరాల్లో సుమారు 12 ఎకరాల ఇనాం భూములున్నాయని, జలవనరులనూ ఆక్రమించారని ఆరోపించారచామల మాట్లాడుతూ.. "జగదీశ్‌రెడ్డి మాయచేసి రూ.వందల కోట్లు సంపాదించారు. 2009 ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఆయన ఆస్తి రూ.12 లక్షలుగా చూపించారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో ఆస్తులు రూ.వందల కోట్లకు ఎలా పెరిగాయి? రంగారెడ్డి జిల్లాలో 50 ఎకరాల ఫాంహౌస్ ఎలా నిర్మించారు? ఇందులోనూ సుమారు 12 ఎకరాల ఇనాం భూమి ఉంది. వీటిని వెంటనే స్వాధీనం చేసుకుని అర్హులైన వారికి అందించాలని కలెక్టర్‌ను కోరుతున్నాం" అని అన్నారు.తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ.. రాజకీయాల్లోకి రాకముందు జగదీశ్‌రెడ్డి ఆస్తి మూడు ఎకరాల చలక, రెండు దున్నపోతులు మాత్రమేనని, స్వగ్రామం నాగారంలో 100 ఎకరాలు చెరబట్టారని ఆరోపించారు. ఆయన భార్య సొంతూరైన ఇప్పర్తిలో 80 ఎకరాలు సొంతం చేసుకున్నారన్నారు. జగదీశ్‌రెడ్డి మద్దూరులో కొన్న 50 ఎకరాల ఫాంహౌస్ మునిగిపోకుండా రోడ్లు వేయించారని, చేగూరు గ్రామ శివారులోని 433, 213 సర్వే నంబర్లలో గుట్టను తొలగించి మట్టిని కాలువలో వేసి మూసేయించారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. ఎంపీలు బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, ఎమ్మెల్యేలు నవీన్‌యాదవ్, బీర్ల ఐలయ్య, బత్తుల లక్ష్మారెడ్డి, కుంభం అనిల్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ పాల్గొన్నారు.

## నేడు బెంగళూరుకు తెలంగాణ మంత్రుల బృందం




హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. జూరాల నీటి విడుదలపై కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపుల అంశంపై చర్చించారు. మంగళవారం సాయంత్రం పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు బెంగళూరు వెళ్లనున్నారు. కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో మంత్రుల బృందం భేటీ కానుంది. ఆల్మట్టి- నారాయణపూర్ నుంచి జూరాలకు నీటి విడుదలపై కర్ణాటక సీఎంతో మంత్రులు చర్చించనున్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

బుధవారం,సెప్టెంబర్,23, 2026

www.trinetnews.com

# స్తంభాన్ని ఢీకొట్టిన బైక్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

ఘటన వివరాలు:
గుంటూరు జిల్లా కొల్లిపర మండలం చివూరు గ్రామం వద్ద కొల్లిపర నందివెలుగు రోడ్డులో రాఘవులు, బసవపున్నయ్యలు బైక్ పై వెళ్తుండగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న స్తంభాన్ని ఢీకొట్టారు.
రెస్క్యూ ఆపరేషన్
ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని గ్రామస్థులు 108కు సమాచారం అందించడంతో, 108 సిబ్బంది వెంటనే స్పందించి క్షతగాత్రులను తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
వైద్య చికిత్స:ప్రస్తుతం వైద్యులు వారికి తగిన చికిత్స



అందిస్తున్నారు.

# మానవత్వం చాటుకున్న జేసీ ప్రభాకర్ రెడ్డి (వీడియో)



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

**ఘటన వివరాలు:**
టీడీపీ సీనియర్ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతపురంలో ధర్మవరం వెళు
ుండగా ముచ్చుకోటు వద్ద ఒక ఆటో ప్రమాదానికి గురైంది.
క్షతగాత్రులకు సాయం:
ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చూసి చలించిపోయిన జేసీ ప్రభాకర్ రెడ్డి వెంటనే స్పందించి వారికి తక్షణ సాయం అందించారు. గాయపడిన వారిని తన సొంత వాహనంలో ఎక్కించి తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
వైద్యులకు సూచనలు:
ఆసుపత్రికి చేరుకున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులకు ఆయన ప్రత్యేకంగా సూచించారు.

# రాధాని అమరావతి కోసం మరో 14.36 ఎకరాలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

నిర్మాణ పనుల వేగవంతం:
రాధాని అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. రాజధాని విస్తరణ మరియు మౌలిక వసతుల కల్పన కోసం నిర్వహిస్తున్న రెండో విడత భూసమీకరణ ప్రక్రియకు భూములిచ్చేందుకురాజధానిప్రాంత రైతులు ముందుకొస్తున్నారు.
రైతుల స్వచ్ఛంద ముందుకురాక:ఇందులో భాగంగా వైకుంఠపురం గ్రామ పరిధిలోని మూదల కుటుంబం తమకు చెందిన 14.36 ఎకరాల భూమిని అమరావతి నిర్మాణం కోసం సీఆర్డీఏకు అందజేసేందుకు అంగీకరించింది.



# ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డు మూసివేత

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

**ఘటన వివరాలు:**
విజయవాడలో దసరా ఉత్సవాల ఏర్పాట్లు మరియు భద్రతా చర్యల నేపథ్యంలో ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డుకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు.
మూసివేత సమయం:
ఈ కారణాల రీత్యా రేపటి నుండి సరిగ్గా వారం రోజుల పాటు ఘాట్‌రోడ్డును పూర్తిగా మూసివేస్తున్నట్లు ఆలయ అధికారులు అధికారికంగా తెలిపారు.
భక్తులకు సూచనలు:
ఉత్సవాల సమయంలో ఘాట్‌రోడ్డు మార్గంలో రాకపోకలు నిలిచిపోనున్నందున, భక్తులు మరియు వాహనదారులు



ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు.

# పార్టీ కోసం నేతలు పనిచేయడం లేదు.. పవన్ అసంతృప్తి!



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

**సమీక్షా సమావేశం ప్రధానాంశాలు:**
కాకినాడ జిల్లా పిఠాపురంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన నేతలతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థగత బలోపేతంపై ఆయన దిశానిర్దేశం చేశారు.
నేతల తీరుపై పవన్ అసంతృప్తి:పార్టీ కోసం క్షేత్రస్థాయిలో నేతలు ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదంటూ పవన్ కళ్యాణ్ ఈ సమావేశంలో అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. స్థానిక ఎన్నికల సమయం దగ్గరకు వస్తున్న తరుణంలో నాయకులు మరింత చురుగ్గా వ్యవహరించాలని, పార్టీ బలాలు మరియు బలహీనతలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.
**ప్రత్యేక కమిటీ ఏర్పాటు:**ఈ సమీక్షలో తీసుకున్న నిర్ణయాల మేరకు, కాకినాడ పార్లమెంటరీ పరిధిలో 32 మందితో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఈ కమిటీలో వివిధ వర్గాలకు చెందిన జనసేన శ్రేణులకు అవకాశం కల్పించారు.

# రూ.4.50 కోట్ల కరెన్సీ నోట్లతో గణేషుడికి వైభవంగా అలంకరణ



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

**ఉత్సవాల ప్రధానాంశాలు:**
ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని ప్రముఖ వాసవి మార్కెట్ ప్రాంగణంలో వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. స్థానిక భక్తులు, నిర్వాహకులు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.
ప్రత్యేక ఆకర్షణ – రూ. 4.50 కోట్ల కరెన్సీ అలంకరణ:
ఈ ఏడాది ఉత్సవాల్లో భాగంగా మండపంలో కొలువుదీరిన గణపతికి సోమవారం నాడు అత్యంత అరుదైన రీతిలో రూ. 4.50 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో అద్భుతమైన అలంకరణ చేపట్టారు. వివిధ డినామినేషన్ల నోట్లను కళాత్మకంగా అమర్చిన తీరు భక్తులను ఎంతగానో కట్టిపడేస్తోంది. గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలు ఈసారితో 44వ వార్షికోత్సవ మైలురాయిని చేరుకున్నాయి. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకునే కమిటీ సభ్యులు ఈ భారీ కరెన్సీ అలంకరణను ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.
భక్తుల విశేష స్పందన:
కోట్ల రూపాయల కరెన్సీ నోట్లతో గణనాథుడు దివ్యరూపంలో భక్తులకు దర్శనమిస్తుండటంతో ఈ అద్భుత దృశ్యాన్ని కనులారా వీక్షించేందుకు నందిగామ చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు మరియు స్థానిక పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లను పర్యవేక్షిస్తున్నారు.

# నిరుద్యోగులు ప్రతి ఉద్యోగ,ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: సుంకిరెడ్డి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో మంగళవారం జరిగిన జాబ్ డ్రైవ్ ఇంటర్వ్యూ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ ఇంటర్వ్యూ కు కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా వెల్దండ మండలం నుండి ఎనిమిది మంది , కల్వకుర్తి మండలం నుండి ఇద్దరు,ఆమనగల్ మండలం నుండి ఆరు మంది,మాడ్గుల మండలం నుండి ఇద్దరు,కడ్తాల్ మండలం నుండి ఇద్దరు,మొత్తం ఇరవై (20)మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు.
ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూనిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ డ్రైవ్‌లు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ఉద్యోగం



కోసంఎదురుచూస్తున్నయువతకు అందుబాటులోకి వచ్చేప్రతిఅవకాశాన్నిసద్వినియోగం చేసుకుని,తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని పిలుపునిచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయనతెలిపారు. అర్హత,నైపుణ్యాలకుఅనుగుణంగా లభించే అవకాశాలను యువత సద్వినియోగం



చేసుకోవాలనిసూచించారు. జాబ్‌డ్రైవ్‌కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోకంపెనీప్రతినిధులువీర,మహేష్, శ్రీనివాస్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్ మరియు ఇంటర్వ్యూ కు హాజరైన నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# భైంసాలో ఘనంగా ప్రారంభమైన గణేష్ నిమజ్జనోత్సవం - ఎమ్మెల్యేతో కలిసి తొలి నిమజ్జనం చేసిన జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల, ఐపీఎస్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో కలిసి తొలి గణేష్ నిమజ్జనం చేసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్.భైంసా పట్టణంలో గణేష్ నిమజ్జనోత్సవం ఘనంగా ప్రారంభమైంది. గడ్డెన్న వాగు ప్రాజెక్టు నిమజ్జన ప్రదేశంలో క్రేన్ సహాయంతో తొలి గణపతిని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో కలిసి నిమజ్జనం చేసి ఉత్సవాలను ప్రారంభించారు. నిమజ్జనోత్సవం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మొత్తం 700 మంది పోలీసు



సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ, 14 మంది డీఎస్పీలు, 18 మంది సీఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు.
నిమజ్జన శోభాయాత్ర మార్గాలు, ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రదేశం, పరిసర ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. 100కు పైగా సీసీ కెమెరాలు, 2 డ్రోన్ల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టి, భక్తులు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు.
భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. శోభాయాత్ర సందర్భంగా పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో వికారాబాద్ అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్, భైంసా ఏఎస్పీ సాయి కుమార్, ఐపీఎస్, భైంసా అదనపు కలెక్టర్ అజ్మీరా సాకేత్, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి , బబ్లు మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నియామకాల నిబంధనల్లో కీలక మార్పులు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

ప్రభుత్వ కీలక నిర్ణయం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని పరిశ్రమలు, వాణిజ్యశాఖలో ఉద్యోగ నియామక నిబంధనలలో కీలక మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక క్యాడర్ విధానం: స్థానిక క్యాడర్ విధానానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీస్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ (1993)లో సవరణలు చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
అమలు తేదీ: ఈ సవరణలు ఈ ఏడాది జూలై 15 నుండి అమల్లోకి వచ్చాయి.
స్థానిక క్యాడర్లుగా ఏర్పాటు: ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం, పరిశ్రమల శాఖ పరిధిలోని పోస్టులను వివిధ స్థానిక క్యాడర్లుగా ఏర్పాటు చేసి ప్రత్యక్ష నియామకాలు చేపట్టనున్నారు.

# అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణకు కమిటీ ఉండాలి -ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమవతి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

గూడూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు విందూరు సెక్టార్ పరిధిలోని నెల్లటూరు అంగన్‌వాడీ కేంద్రంలో 9వ జాతీయ పోషక మాసం కార్యక్రమం నిర్వహించారు. సీడీపీవో ఎస్కే మెహబూబీ ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ బి. హైమవతి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ నిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మెనూ బోర్డును ప్రదర్శించి, లబ్ధిదారుల హక్కులు, పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన



కల్పించారు. పిల్లలకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సూపర్‌వైజర్ సూచించారు. “మన అంగన్‌వాడీ--మన బాధ్యత” అనే అంశంపై కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు.
అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం నాణ్యత, నిర్వహణ, పిల్లలకు అందుతున్న సేవలను కమిటీ పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త నెయ్యి హైమవతి, సహాయకులు ఎన్. శోభారాణి, ఎన్. సిద్ధమ్మ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో కొత్త పెన్షన్ దరఖాస్తులు 918 వచ్చాయని తెలిపిన రాయికల్ మండల అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో కొత్త పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియడంతో రాయికల్ మండలంలో వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతున్నట్లు ఎంపీడీవో చిరంజీవి తెలిపారు, మండల వ్యాప్తంగా మొత్తం 918 దరఖాస్తులు అందినట్లు పేర్కొన్నారు, దరఖాస్తుల పరిశీలనలో ఎంఈవో, అగ్రికల్చర్ అధికారి, ఏయి ఇరిగేషన్ తోపాటు పలువురు అధికారులు భాగస్వాములై పనిచేస్తున్నట్లు వెల్లడించారు, వెరిఫికేషన్ ప్రక్రియను ఈనెల 25 లోగా పూర్తి చేయనున్నట్లు స్పష్టం చేశారు.

# జగిత్యాల్ జిల్లా గణేష్ నిమజ్జనం సందర్భంగా మద్యం దుకాణాలు, బార్లు బంద్ సెప్టెంబర్ 23 నుంచి 25 వరకు మూసివేత



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

జగిత్యాల జిల్లాలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలను పురస్కరించుకుని మద్యం దుకాణాలు, బార్లను మూసివేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి తెలిపారు.
జగిత్యాల జిల్లాలోని 71 మద్యం దుకాణాలు, 20 బార్లు సెప్టెంబర్ 23, 2026 ఉదయం నుంచి సెప్టెంబర్ 25, 2026 ఉదయం వరకు తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు.
గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. సంబంధిత మద్యం దుకాణాలు, బార్ల నిర్వాహకులు ఉత్తర్వులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు

# స్కూటీ అదుపుతప్పి లోయలోపడ్డ యువతి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

ఘటన వివరాలు: ఏపీలోని విజయవాడ వెంకటాద్రిపై వెంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లి వస్తున్న జాహ్నవి (24) అనే యువతి స్కూటీ అదుపుతప్పి లోయలో పడిపోయింది.

రెస్క్యూ ఆపరేషన్: దాదాపు 30 అడుగుల లోతులో పడిపోయిన ఆమెను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సీఐ కేవీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని, యువతిని సురక్షితంగా బయటకు తీశారు.

చికిత్స: చిన్నపాటి గాయాలతో పాటు ఆందోళనకు గురైన ఆమెను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

# ప్రజల వద్దకే పాలనా నినాదంతో ప్రభుత్వం-ఎమ్మెల్యే జూలకంటి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు నినాదమైన ప్రజల వద్దకే పాలన కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక వివిఎన్ గార్డెన్ నందు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సుపరిపాలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారని తెలిపారు. నిత్యం ప్రజా సమస్యలపై అధికారులతో కూటమి పార్టీల నాయకులతో ప్రజా గ్రీవెన్స్ నిర్వహించి, తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని వివరించారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా గడిచిన రెండేళ్ల పాలనలో వేల కోట్లతో జల్ జీవన్ మిషన్, అమృత్ స్కీం, వరికపూడిశెల ప్రాజెక్టులన్నీ పట్టాలెక్కయని ఆయన వెల్లడించారు. మండాది, పట్లవీడు గ్రామాల మధ్య 500 ఎకరాల్లో టెక్సటైల్ పార్క్, 800 ఎకరాల్లో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపనలు జరుగుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి కృష్ణప్రియ,డిఆర్ఓ అద్దెయ్య, ఆర్డీవో మురళీకృష్ణ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి గబ్రూ నాయక్, జిల్లాస్థాయి అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఖ

# భారీ వర్షం.. వాగులో పడిపోయిన ఎడ్ల బండి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:




ఘటన వివరాలు: అనంతపురం జిల్లా విడపనకల్ మండలం పొలికి గ్రామంలో ఉరవకొండలో కురిసిన భారీ వర్షాల కారణంగా పించలపాడు వాగు ఉప్పొంగింది.

ప్రమాదం: ఈ క్రమంలో వాగును దాటుతున్న రైతు శివలింగం, ఆయన భార్య ప్రయాణిస్తున్న ఎడ్ల బండి నీటిలో కొట్టుకుపోయింది.

రెస్క్యూ & స్థానికుల స్పందన: స్థానికులు వెంటనే స్పందించి, ప్రమాదానికి గురైన రైతు దంపతులను సురక్షితంగా బయటకు తీశారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం రేగింది.

# లోడ్ లారీ, టిప్పర్ ఢీ.. డ్రైవర్ స్పాట్ డెడ్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

ఘటన వివరాలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, విజయనగరం జిల్లా, దత్తిరాజేరు మండలం కోమటపల్లి సమీపంలో లోడ్ లారీ మరియు టిప్పర్ వాహనాలు ఎదురెదురుగా అత్యంత తీవ్రంగా ఢీకొన్నాయి. ప్రాణనష్టం: ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.

సహాయక చర్యలు: ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో టిప్పర్ కేబిన్‌లో డ్రైవర్ మరియు క్లీనర్ ఇరుక్కుపోయారు. వారిని సురక్షితంగా బయటకు తీయడానికి పోలీసులు మరియు సహాయక సిబ్బంది ప్రత్యేక పరికరాలను ఉపయోగించి సుమారు నాలుగు గంటల పాటు శ్రమించి సహాయక చర్యలు చేపట్టారు.

క్షతగాత్రులు: ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం తక్షణమే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

ప్రమాదానికి కారణం: ఎదురెదురుగా వచ్చిన రెండు భారీ వాహనాలు బలంగా ఢీకొనడం వల్లే ఈ ప్రాణనష్టం జరిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

# సివిల్ వివాదాలలో పోలీసుల జోక్యాలపై హైకోర్టు ఆగ్రహం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:



హైకోర్టు తీవ్ర ఆగ్రహం: 'ఫ్రీ లిటిగేషన్ కౌన్సిల్ ఫోరమ్' పేరుతో సివిల్ వివాదాలలో పోలీసులు జోక్యం చేసుకోవడంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

ప్రశ్నించిన హైకోర్టు: పోలీసు యూనిఫాం ధరించి కౌన్సిలింగ్ చేయడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమేనని, సివిల్ వివాదాలతో పోలీసులకు సంబంధం ఏంటని హైకోర్టు నిలదీసింది. నోటీసులపై నివేదిక: విశాఖ పోలీసులను ప్రజలకు ఏ చట్టం ప్రకారం నోటీసులు ఇచ్చి స్టేషన్లకు పిలిపిస్తున్నారని ప్రశ్నించిన హైకోర్టు, ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని ఆదేశించింది.

# మాచర్ల పట్టణంలో రూ.30 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

అభివృద్ధి శంకుస్థాపన: మాచర్ల పట్టణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరేలా, సుమారు రూ. 30 కోట్ల భారీ వ్యయంతో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిజిటల్ కాన్ఫరెన్స్ ద్వారా అధికారికంగా శంకుస్థాపన చేయనున్నారు.

ప్రధాన వసతులు మరియు పనులు: ఈ నిధులతో మాచర్ల పట్టణంలోని అన్ని వార్డులలోనూ మెరుగైన రహదారులు, రాత్రి వేళల్లో భద్రత కోసం వీధి దీపాలు, ప్రజల ఆహ్లాదం కోసం పార్కులు మరియు ఇతర అత్యవసర మౌలిక వసతుల కల్పన పనులను ముమ్మరంగా చేపట్టనున్నారు.

అమలు చేసే విధానం: పనుల్లో పారదర్శకత మరియు నాణ్యతను ప్రమాణంగా తీసుకుంటూ, ఈ అభివృద్ధి ప్రాజెక్టులన్నింటినీ హైబ్రిడ్ యాన్యుటీ విధానం (హెచ్.ఏ.ఎం.) పథకం ద్వారా సక్రమంగా అమలు చేయనున్నట్లు అధికారులు మరియు నిర్వాహకులు స్పష్టం చేశారు.

# మెట్ పెల్లిలో గణేష్ నిమజ్జనానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి-అదనపు ఎస్పీ చేతన్ నితిన్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:)

జగిత్యాల్ జిల్లా మెట్టుపల్లిలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అదనపు ఎస్పీ చేతన్ నితిన్ పోలీసు అధికారులను ఆదేశించారు.

గణేష్ నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై మెట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో పోలీసులు అదనపు ఎస్పీ చేతన్ నితిన్ డిఎస్పి రాములు సిఐ సురేష్ బాబు ఎస్సై కిరణ్ కుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిమజ్జన మార్గాలు, విగ్రహాల రాకపోకలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, సున్నిత ప్రాంతాలు తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.అనంతరం మెట్‌పల్లి పట్టణంలోని గణేష్ మండపాలను, నిమజ్జన ప్రాంతాలను అదనపు ఎస్పీ స్వయంగా పరిశీలించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి రోజు రాత్రి నలుగురు వాలంటీర్లు మండపం వద్దే ఉండేలా చర్యలు



తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగాఉండాలని, పోలీసు శాఖ సూచించిన భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే డయల్–112కు సమాచారం అందించాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రధాన నిమజ్జన ప్రాంతాల్లో తగినంత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బారికేడింగ్, లైటింగ్, రోప్‌లు, గజ ఈతగాళ్లు, రెస్క్యూ సిబ్బంది అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు



చేపట్టాలనిసూచించారు.

ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, ప్రత్యామ్నాయ మార్గాల పై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో కార్యక్రమం జరిగేలా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.

# దారులు అన్ని మాటేగావ్ కట్టె గణపతి వైపు. తండోపతండాలు గా తరలి వెళ్తున్న ప్రజలు.



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

ప్రస్తుతం గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రం లోని పలు జిల్లా లా నుండి కట్టె గణపతిని చూడటానికి వెళు_న్నారు వాస్తవానికి ఈ యాత్ర సందర్భంగా నిర్మల్ జిల్లాలో ఉన్న నిర్మల్ మండలంలోని కాల్వ లక్ష్మి నర్సింహ స్వామి టెంపుల్ అక్కడి నుండి దిలావర్ పూర్ మండలంలోని కదిలి గ్రామంలో ఉన్న కదిలే పాప హరి స్వర స్వామి వారి టెంపుల్ నకు వెళ్లి అక్కడ వెలిసిన కదిలే శివలింగం ను దర్శించుకుని అందరూ పక్కన ఉన్న పద్దెనిమిది రకాల గా వెలిసిన మర్రి చెట్టు వద్దకు వెళ్లి చుట్టూ ప్రదక్షిణలు చేసి చెట్టుకు దారం కట్టుకుంటూ మొక్కులు కోరుతూ చుట్టూ ప్రదక్షిణలు చేయడం మరియు చెట్టు మధ్య ఉన్న చెట్టు గుహ రంధ్రం నుండి అక్కడకు వచ్చిన వారంతా అ యొక్క చెట్టుకొమ్మలను అనుకోని ఉన్న చిన్న రంధ్రం ద్వారా బయటకు రావడం ఇగఢము

ఇక్కడ జరుగుతున్న ఆనవాయితీ..ఇక్కడి నుంచి కల్లూరు లో నిర్మించిన సాయిబాబా గుడి ఎంతో ఎత్తున పెద్దా పెద్ద బండరాయి మేడ మీద ఉన్న రాళ్ల పైన ఎంతో ఆకర్షణీయంగా అందరినీ ఆశ్చర్యానికి గురి చేసే విధంగా ఆకర్షణగా నిర్మించిన కట్టడాలను చూస్తే బాగుంది అక్కడి నుంచి భైంసా మండలంలోని మాటేగాం గ్రామంలో గత తొమ్మిది సంవత్సరాల క్రితం వెలిసిన కట్టె కర్ర కోరాడ గణపతి వద్దకు వెళ్లి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అక్కడి నుండి చివరకు తెలంగాణ పరిధి దాటి బయటకు మహారాష్ట్రలో ఉన్న నాందేడ్ జిల్లా బొకార్ తాలుకా పరిధిలోని పాలజ? గ్రామంలో ఉన్న గణపతి దేవున్ని దర్శించుకుశీటారు

నిర్మల్ పట్టణంలో ఉన్న మొదట ఎంతో ప్రాధాన్యత పొందిన పట్టణం అందరూ ఎంతో గాను పూజించే మహాలక్ష్మి అమ్మవారి ఆలయం రెండవ రాజా శ్యామల దేవి గుడి ఆశ్రమం అక్కడి నుండి నేరుగా పట్టణానికి చెందిన ఎంతో పేరు ప్రతిష్ట ఉన్న గండి రామన్న ఆలయం అక్కడ ఉన్న సాయిబాబా గుడి నిజం గానే పండుకొని ఉన్నటువంటి సాయిబాబా విగ్రహం మరియు అక్కడ గుట్ట పైన ఉన్న




శివాలయం ఎంతో అందంగా ఉన్న శివాలయం ను చూసి ఎంతో చూడ ముచ్చటగా ఉన్నాయని అక్కడి నుంచి నేరుగా నంది గుండా దుర్గ గుడి ఎంతో పెద్దగా నిర్మించిన ఆలయం చూసి గర్భ గుడి యందు ఉన్న అమ్మ వారిని దర్శించుకున్నారు. అక్కడినుంచి పట్టణ నడిబొడ్డున ఉన్న దక్షిణ మూర్తి హనుమాన్ టెంపుల్ దక్షణం ముఖం ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఆంజనేయస్వామి వారిని దర్శన భాగ్యం కలగడం

**కోరాడ గణపతి చరిత్ర తొమ్మిది సంవత్సరాలు.**

2015 వ సంవత్సరం యందు మాటేగాం గ్రామానికి చెందిన ప్రకాష్ పటేల్ అనే రైతు తన వ్యవసాయ భూమి యందు కొన్ని చోట్ల చెట్లను జ్యసిబి సహాయంతో చెట్లు కూకటి వేళ్ళతో సహా పీకించి అక్కడే ఉన్న తుకారం డాక్టర్ ఇంటి పక్కనే వేయడం జరిగింది. తరువాత రైతు అవసరం నిమిత్తం అక్కడే ఉన్న తొలగించిన చెట్ల కొమ్మలను వాడుకొని మిగిలిన వాటిని అక్కడే ఉంచారు. వర్షాలు పడుతున్న సమయంలో నసుచు ఎండలకు ఎండుతూ ఉన్న సమయంలో గ్రామంలో ఉన్న కొంత మంది పిల్లలు 2017వేసవి కాలంలో ముగ్గురు పిల్లలుచక్రిష్ సాయి తేజ అను ముగ్గురు పిల్లలు క్రికెట్ ఆడుతున్న సమయంలో వారు ఆడుతున్న బంతి నేరుగా కోరాడ గణపతి మొద్దు వైపు పడి పొగ అక్కడి కి వెళ్ళి బంతి తీసుకొనే సమయంలో అక్కడే ఉన్న కోరాడ గణపతి ఆకారం లో ఉన్న మొద్దు ను పరిశీలించి చూడగా అది గణపతి ఆకారం కలిగిన విధమైనది గా ఉండటం చూసి మిగిలిన ఇద్దరు పిల్లలను కూడా పిలిచి వారంతా చూసి గ్రామ పెద్దలు వద్దకు విషయం చెప్పారు. గ్రామంలో ఉన్న ప్రజలు అందరూ కలిసి అక్కడికి చేరుకుని అక్కడ ఉన్న వారు పరిశీలించి చూడగా అందులో భాగంగా మొద్దు లలో కర్ర గణపతి ఆకారం యుండగా వారంతా సమావేశంలో చర్చించి గ్రామస్థులు అందరూ పూజలు ప్రారంభించారు. 23 జూలై 2017న శ్రవణం అమావాస్య రోజున వెద బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఎంతో పెద్దఎత్తున వైభవంగా వినాయక చవితి పండుగ రోజు ప్రతిష్టాత్మకంగా ప్రతిష్ట చేసి పూజలు నిర్వహించి ఆరోజు నుండి గ్రామంలో పెద్దలు ప్రజలు అందరూ కలిసి కట్టుగా పూజలు చేయడం ప్రారంభించారు. అనాటి నుంచి చుట్టుపక్కల గ్రామస్తులు మరియు ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఇతర జిల్లాలకు చెందిన వారు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు రావడంతో పెద్ద ఎత్తున గ్రామంలో ప్రతి వినాయక చవితి సందర్భంగా ప్రతి సంవత్సరం పన్నెండు రోజులుగా పండుగ వాతావరణం ఏర్పడుతుంది. ఇక్కడి కి వచ్చిన వారందరికీ అన్నప్రాశదం గ్రామస్తులు మరియు దాతలు సాహాయం తో అందచేయటం జరుగుతోంది..

78 సంవత్సరాల క్రితం నుండే నిమజ్జనం చేయకుండానే మహా గణనాథుఢికి పూజలు.

ప్రతి గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తొమ్మిది రోజులు పదకొండు రోజుల పాటుగా ఎంతో భక్తి శ్రద్ధ లతో పూజలు నిర్వహించి అనంతరం గణనాథుల విగ్రహ లను నిమజ్జనం చేయడం చూస్తున్నాము. కానీ మహారాష్ట్రలో పాలాజ? లో ఉన్న 78 సంవత్సరాల నుండి నిమజ్జనం చేయకుండా విగ్రహాన్ని భద్రపరుచుతునరు.

వినాయక చవితి పండుగ రోజు వినాయక విగ్రహా న్ని ప్రతిష్ట చేసి పదకొండు రోజుల పాటు ఎంతో ఘనంగా ఉత్సవాలను జరిపించి ఉత్సవాలు. అనంతరం విగ్రహానికి నీళ్ళు చల్లి భద్రపరుచుతుంటారు. 1948 సంవత్సరాల క్రితం అక్కడ ఉన్న గ్రామ ప్రజలు అందరికీ కలరా ప్రేగు వ్యాది ఇతర వ్యాధులు రావడంతో అక్కడ ఉన్న ప్రజలు చాలా మంది పెద్ద ఎత్తున చనిపోయారు. అందుకే అక్కడ ఉన్న ప్రజలు అందరూ కలిసి కట్టుగా గణపతి విగ్రహా న్ని తయారుచేసి పూజలు నిర్వహించారు. ఆనాటి నుండి నేటి వరకు చాలా మంది ప్రజానీకం అక్కడ ఉన్న ప్రజాదరణ కాక చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు చెందిన ప్రజలు మరియు ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు జిల్లాలోని పలు మండలాల్లో మరియు ఇతర ప్రాంతాల ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రజానీకం భక్తి భావం తో పాటు అటపాటలతో పిల్లల పెద్దలు అందరూ కలిసి కట్టుగా వచ్చి దర్శన ము చేసుకుని వెళ్తున్నారు. దీనికి గాను దిన దినం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది .

# జగిత్యాల శ్రీరామ థియేటర్ ఎదురుసందులో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ క్వార్టర్లను ప్రజావసరాలకు వినియోగించాలి.. -కోరిన కౌన్సిలర్ అరవలక్ష్మి ఏసిఎస్ రాజు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:)

జగిత్యాల పట్టణంలోని శ్రీరామ థియేటర్ ఎదురుసందు నుంచి టీవీ స్టేషన్ వరకు వెళ్లే మార్గంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ, మున్సిపల్ క్వార్టర్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ కౌన్సిలర్ అరవ లక్ష్మి, ఏసిఎస్ రాజు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

చాలా కాలంగా వినియోగంలో లేకపోవడంతో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డీఈ తదితర క్వార్టర్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, భవనాలు ప్రమాదకరంగా మారడంతో పాటు పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని వారు తెలిపారు. రాత్రి వేళల్లో ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారే అవకాశం ఉండటంతో స్థానిక



ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

అలాగే రైతుబజార్‌లో పెద్ద ఎత్తున కూరగాయల వ్యాపారం నిర్వహించే దళారుల బండ్లు రాత్రి వేళల్లో నివాస ప్రాంతాల గుండా రావడం వల్ల స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కూరగాయల వ్యాపారాన్ని బీట్ బజార్‌లోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

గతంలో రైతుబజార్ కోసం మున్సిపల్ నుంచి 32 గుంటల స్థలం తీసుకున్న నేపథ్యంలో, దరూర్ క్యాంప్ ప్రాంతంలో మున్సిపాలిటీకి కేటాయిస్తామని మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపిన 5 ఎకరాల స్థలాన్ని ఇప్పటికైనా కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

శిథిలమైన క్వార్టర్లను సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి, అవసరమైన భద్రతా చర్యలు చేపట్టి, సాధ్యమైన చోట వాటిని ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగంలోకి తీసుకురావాలని కౌన్సిలర్ అరవ లక్ష్మి, ఏసిఎస్ రాజు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

బుధవారం,సెప్టెంబర్,23, 2026

www.trinetnews.com

## గణపతి మండపాలకు కంబాల విరాళాల వెల్లువ...
## 120 మండపాలకు రూ.6.50 లక్షలు సాయం...





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:**

గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని, ఆధ్యాత్మికతతో పాటు సేవా స్ఫూర్తిని చాటేలా, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు విస్తృతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాలకు ఆయన అందిస్తున్న విరాళాలు నిర్వాహకుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైన నాటి నుంచి మండపాల నిర్వాహకుల నుంచి వచ్చిన విజ్ఞప్తులకు స్పందిస్తూ, కంబాల శ్రీనివాసరావు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. జగ్గంపేట, రంపచోడవరం, రాజానగరం, రాజమండ్రి, తదితర నియోజకవర్గాల పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సుమారు 120 గణపతి మండపాలకు ఒక్కో మండపానికి రూ.5 వేలు చొప్పున, రవాణా ఖర్చులతో కలిపి మొత్తం రూ.6.50 లక్షల మేర విరాళాలు అందించారు. ఆది, సోమవారం రెండు రోజుల పాటు గోకవరంతంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద మండపాల నిర్వాహకులకు కంబాల శ్రీనివాసరావు స్వయంగా ఈ విరాళాలను అందజేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన నిర్వాహకుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రవాణా ఖర్చులకు కూడా సహకారం అందించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, గణపతి నవరాత్రులు భక్తి, ఐక్యత, సేవా స్ఫూర్తికి ప్రతీకలని, ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మహిళలు, యువత, మండపాల నిర్వాహకులకు తన వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. గణపతి ఉత్సవాలను కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం చేయకుండా సామాజిక ఐక్యత, సేవా దృక్పథం పెంపొందించే విధంగా ఉండాలన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సేవా స్ఫూర్తితో విజయవంతంగా కొనసాగాలని, ప్రజలందరికీ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. గణపతి మండపాలకు విరాళాలు అందిస్తూ, ఉత్సవాల నిర్వహణకు అండగా నిలుస్తున్న కంబాల శ్రీనివాసరావుకు ఆయా గణపతి మండపాల నిర్వాహకులు, యువత, మహిళలు కృతజ్ఞతలు తెలిపారు

# గర్భసంచి ఆపరేషన్‌కు వెళ్లి మహిళ మృతి.

**- సాయి సుప్రియ ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన.. వైద్య నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:**

నిర్మల్ జిల్లా తానూర్ మండలం ఝరి (బి) గ్రామానికి చెందిన రుక్మాబాయి (35) కడుపునొప్పితో బాధపడుతూ భైంసా పట్టణంలోని సాయి సుప్రియ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తన భార్య మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రుక్మాబాయికి కడుపునొప్పి తీవ్రంగా ఉండటంతో గత వారం సాయి సుప్రియ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యుడు రజనీకాంత్ పరీక్షలు, స్కానింగ్ నిర్వహించిన అనంతరం గర్భసంచిలో పెద్ద కణితి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వైద్యుల సూచన మేరకు కణితిని తొలగించేందుకు ఆపరేషన్ నిర్వహించిన అనంతరం చికిత్స అందించి రెండు రోజుల క్రితం ఆమెను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

అయితే ఇంటికి వెళ్లిన తర్వాత మళ్లీ కడుపునొప్పి తీవ్రం కావడంతో రుక్మాబాయిని తిరిగి ఆసుపత్రికి తీసుకువచ్చారు. స్కానింగ్‌లో గర్భసంచిలో ఇన్ఫెక్షన్ ఉన్నట్లు గుర్తించిన నేపథ్యంలో మరోసారి ఆపరేషన్ నిర్వహించినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపినట్లు సమాచారం. రెండో ఆపరేషన్ అనంతరం ఉదయం వైద్యుడు రోగిని పరిశీలించినప్పుడు మాట్లాడుతున్నారని, కొద్దిసేపటి తర్వాత ఫిట్స్ రావడంతో అత్యవసర చికిత్స అందించినప్పటికీ మృతి చెందినట్లు వైద్యుడు రజనీకాంత్ తెలిపినట్లు సమాచారం.




**కుటుంబ సభ్యుల ఆరోపణలు**

అయితే వరుసగా రెండుసార్లు ఆపరేషన్ చేయాల్సి రావడం, చికిత్సలో లోపాలు ఉండటం వల్లే రుక్మాబాయి మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. వైద్య నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆసుపత్రి ఎదుట రోడ్డుపై ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకుని ఆసుపత్రి వైద్యుడితో మాట్లాడి వివరాలు సేకరించినట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

**రూ.8 లక్షల పరిహారానికి అంగీకారం?**

ఆందోళన నేపథ్యంలో భైంసా డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కుటుంబ సభ్యులతో చర్చలు జరిపినట్లు సమాచారం. మృతురాలి పిల్లల భవిష్యత్ కోసం రూ.8 లక్షలను వారి పేర్లపై డిపాజిట్ చేయడానికి అంగీకరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ఆందోళనను విరమించి మృతదేహాన్ని అంత్యక్రియల కోసం స్వగ్రామమైన ఝరి (బి)కి తీసుకెళ్లినట్లు తెలిసింది.

**గత ఘటనలపై కూడా విచారణ జరపాలని డిమాండ్**

ఇదిలా ఉండగా, సాయి సుప్రియ ఆసుపత్రిలో గర్భసంచి ఆపరేషన్లకు సంబంధించి గతంలోనూ పలువురు మహిళలు మృతి చెందినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా ధృవీకరించిన వివరాలు వెలువడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో గతంలో జరిగిన ఇలాంటి ఘటనలపై కూడా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు వైద్య సంఘాల స్థాయిలో రాజీ చర్చలు జరగడం కంటే, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

మృతురాలి కుటుంబ సభ్యుల ఆరోపణలు, వైద్యుల వివరణ, పోలీసుల దర్యాప్తు, వైద్య ఆరోగ్యశాఖ విచారణలో వెలువడే వాస్తవాల ఆధారంగానే ఘటనకు గల అసలు కారణాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది. ఈ ఘటనపై సమగ్ర వైద్య విచారణ జరిపి నివేదికను బహిరంగంగా వెల్లడించాలని బాధిత కుటుంబం కోరుతోంది.

## దొడర్నా నెం.1 రామ్ నాయక్ తండాలో జగదాంబ దేవి, సేవాలాల్ మహారాజ్ ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా ప్రారంభం - హాజరైన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:**

కుబీర్ మండలం దొడర్నా నెంబర్ 1 (రామ్ నాయక్ తండా) లో శ్రీశ్రీశ్రీ జగదాంబ దేవి మరియు శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయ ప్రతిష్టాపన కార్యక్రమాలు నేడు ఘనంగా ప్రారంభమయ్యాయి. నేటి నుండి మూడు రోజుల పాటు ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

ఈరోజు జరిగిన కలశ పూజ మరియు యజ్ఞం కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి పాల్గొన్నారు. వారితో పాటు మాజీ జెడ్పీటీసీ శంకర్ చౌహాన్, మార్కెట్ చైర్మన్ గోనెలు కళ్యాణ్, గ్రామ సర్పంచ్ బిక్కులాల్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అలాగే వీరితో పాటు కుబీర్ మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కుబీర్ గ్రామ సర్పంచ్ సాయినాథ్, ఏఎంసీ వైస్ చైర్మన్ హైమద్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రాములు, మాజీ సర్పంచ్ విజయ్, మాజీ ఎంపీటీసీ నాగలింగం, మాజీ జెడ్పీటీసీ సంజయ్, బక్కన్న, రవి, బాల ఆనంద్, దిగంబర్ పటేల్, సాహెబ్ పటేల్, కంటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ హరిత హోటల్ నిర్మాణానికి టూరిజం శాఖ 2.31 ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పగించిన : రెవెన్యూ అధికారులు




**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:**

మంత్రి జూపల్లి కృషితో కొల్లాపూర్ కు రానున్న హరిత హోటల్ భవనం నిర్మాణానికి టూరిజం శాఖ 2 .31 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులకు అప్పగించారు.

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా టూరిజం శాఖ అధికారి కల్వరాల నరసింహ గారికి భూమి పత్రాలు అందజేసిన కొల్లాపూర్ తహసిల్దార్ మాధవి కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ వంగ రాజశేఖర్ గౌడ్ సహకారంతో చౌటబెట్ల శివారు లోని సర్వే నెంబర్ 72 లో ప్రభుత్వ భూమి హరిత హోటల్ కు కేటాయిచారు.టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తన కృషితో కొల్లాపూర్ లో హరిత హోటల్ భవన నిర్మాణం దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి . అందుకుగాను హరిత హోటల్ నిర్మాణనికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ సహకారంతో చౌటబెట్ల శివారులోని సర్వే నెంబర్ 72 లో 2.31 ఎకరాల ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశాల మేరకు కొల్లాపూర్ తహసిల్దార్ మాధవి ఆర్ ఐ బాలకోటి జి పి ఓ శివ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ సమక్షంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ స్వాధీనం చేసుకున్నారు.

ప్రభుత్వ భూమిని పర్యాటక శాఖకు అప్పగించడంతో త్వరలోనే పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హరిత హోటల్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ హర్షం వ్యక్తం చేశారు.

## ఉయ్యూరు అభివృద్ధికి భారీ నిధులు హ్యామ్ పనులకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:**

తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో హ్యామ్ పథకం ద్వారా రూ.51 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు,భారీగా నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి పెనమలూరు ఎమ్మెల్యే లిశ్రీ బోడే ప్రసాద్ లి కృతజ్ఞతలు తెలిపారు.ఉయ్యూరు ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తోట్లవల్లూరు కృష్ణానది నుంచి రూ.98 కోట్లతో పైపులైన్ ద్వారా నేరుగా ఉయ్యూరుకు తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు,ఇప్పటికే సుమారు 2 కిలోమీటర్ల పైపులైన్ నిర్మాణం పూర్తయిందని పేర్కొన్నారు...

## చెన్నాపురం చెరువులో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తిఅందుబాటులోకి క్రేన్.. నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:**

ఉమ్మడి జవహర్‌నగర్ పరిధిలోని గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం చెన్నాపురం చెరువులో ఏర్పాట్లు పూర్తయ్యాయి. నిమజ్జన ప్రక్రియను సులభతరం చేసేందుకు క్రేన్‌ను సైతం అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు వెల్లడించారు.

మంగళవారం సాయంత్రం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, స్థానిక పార్టీల నాయకులు చెన్నాపురం చెరువును సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. తొలిసారిగా చెన్నాపురం చెరువులో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు జరిగేలా కృషి చేసిన ఉత్సవ సమితి నాయకులను ఈ సందర్భంగా పార్టీ నాయకులు అభినందించారు.

అదేవిధంగా అతి తక్కువ సమయంలోనే చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లు పూర్తి చేసిన మున్సిపల్ సిబ్బంది, పోలీసు అధికారులు, ఇతర శాఖల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు చెన్నాపురం చెరువులోనే విగ్రహాల నిమజ్జనం నిర్వహించి, అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్లు దొంతమల్ల రాంబాబు, అరుణ్ కుమార్ యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు ఉడుత సంతోష్ గుప్తా, రజినీకాంత్, జమాల్పూర్ నవీన్, బండకింది ప్రసాద్, కార్తీక్ రెడ్డి, విష్ణు, శంకర్, నాగరాజు, మాజీ కార్పొరేటర్లు గొడుగు వేణు, బింగి లావణ్య, సతీష్ గౌడ్, కుతాడి సాయి, స్థానిక నాయకులు మహేందర్ యాదవ్, కొండల్ ముదిరాజ్, కమల్, రామ్ నాయక్, మరాఠీ బాబురావు, శాగంటి వెంకటేష్, బోయినపల్లి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నమూనా.. చంద్రబాబు పాలన : ప్రత్తిపాటి

**- పట్టణాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వ ప్రత్యేక దృష్టి.**
**- చిలకలూరిపేట మున్సిపాలిటీకి రూ.310 కోట్ల ప్రత్యేక నిధులు**
**- టెండర్లు, పరిపాలనా అనుమతుల మంజూరు దశలో పలు పనులు**
**- హ్యా.మ్ విధానంలో చేపట్టే పనుల్లో మౌలిక వసతుల కల్పనకే ప్రాధాన్యత**
**- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు ప్రారంభించండి**
**- మున్సిపల్ అధికారులు, పట్టణ టీడీపీ నాయకులకు ప్రత్తిపాటి ఆదేశాలు.**



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:**

ముఖ్యమంత్రి చంద్రబాబుకు జాతీయస్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజల అవసరాల్ని ముందే గ్రహించి, అభివృద్ధి పనులు చేపట్టడంలో ఆయనకు ఎవరూ సాటి రారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలు, కార్పొరేషన్లలో H.A.M (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో రూ.11,360 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు కుప్పం నుంచి వర్చువల్ గా శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో పాల్గొన్నశాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఈ సందర్భంగా పట్టణ ప్రజల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ముఖ్యమంత్రితో వర్చువల్ సమావేశం ముగిసిన తర్వాత, ప్రత్తిపాటి పట్టణ నాయకులు, మున్సిపల్ అధికారులకు చిలకలూరిపేట పురపాలక అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు. కూటమిప్రభుత్వం పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు. తాజాగా మంజూరైన రూ310 కోట్ల నిధులతో, ప్రజలకు అత్యంత ముఖ్యమైన మౌలిక వసతుల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యమివ్వాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పట్టణాభివృద్ధి దిశగా చేపట్టాల్సిన చర్యలపై వారికి దిశానిర్దేశం చేశారు.





**పట్టణాల అభివృద్ధితో రాష్ట్రాభివృద్ధి పుంజుకుంటుంది..**

చంద్రబాబు పాలన.. అభివృద్ధికి నమూనా అని, ఆయన నాయకత్వంలోనే ఉమ్మడి ఏపీ, విభజనానంతర నవ్యాంధ్రప్రదేశ్ లో ప్రజలు గర్వపడే అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రాష్ట్రం గర్వించేలా, యావత్ ప్రపంచమే ఆశ్చర్యపడేలా చంద్రబాబు ప్రజా రాజధాని అమరావతిని నిర్మిస్తున్నారని, దానికి ధీటుగా రాష్ట్రంలోని పట్టణాలు, నగరపాలక సంస్థల రూపురేఖలు మార్చాలన్న సంకల్పంతో H.A.M విధానంలో భారీస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల అభివృద్ధితో నియోజకవర్గ అభివృద్ధి ముడిపడి ఉందని, తద్వారా రాష్ట్రాభివృద్ధి వేగవంతమవుతుందని, వసతులు, ఆదాయం పెరిగి.. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ప్రత్తిపాటి తెలిపారు. పట్టణాభివృద్ధిలో భాగంగా ఇప్పటికే జరుగుతున్న పనుల్ని త్వరగా పూర్తిచేయాలన్నారు. రూ.310 కోట్ల అభివృద్ధి పనుల్లో కొన్ని టెండర్ల దశలో, మరికొన్ని పాలనా అనుమతుల మంజూరు దశలో ఉన్నాయన్నారు. H.A.M విధానంలో చేపట్టే పనుల్ని క్షేత్రస్థాయి ప్రాధాన్యతలకు అనుగుణంగా పూర్తిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రజలకు సురక్షిత తాగునీరు, సమర్థవంతమైన మురుగునీట వ్యవస్థ, సుస్థిర ఘనవ్యర్థాల నిర్వహణ, సీసీ రోడ్లు, డ్రెన్లు, డివైడర్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, పార్కులు, ఆటస్థలాల ఆధునీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రత్తిపాటి అధికారులు, నాయకులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అమరావతికి ధీటుగా రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, నగరాల్ని పునర్నిర్మించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా అధికార యంత్రాంగం నిబద్ధతతో పనిచేయాలన్నారు. అమృత్, జల్ జీవన్ మిషన్, ఎస్.బీ.ఎమ్ పథకాల పరిధిలో చేపట్టే పనుల్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని, నాణ్యతప్రమాణాల్లో ఎక్కడా తేడా రావడానికి వీల్లేదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో వివిధ పథకాల పరిధిలో చేపట్టే పనులన్నీ నిబంధనల ప్రకారమే జరగాలన్నారు. అధికారులు, గుత్తేదారుల సంస్థల పనితీరుపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.

**జగన్ పాలనలో అభివృద్ధి.. కాగితాలకే పరిమితమైంది**

జగన్ పాలనలో అభివృద్ధి కాగితాలు, ప్రకటనలకే పరిమితమైందని, ఐదేళ్లు ప్రజలు కనీస వసతులకు దూరమై పడరాని పాట్లు పడ్డారని ఎమ్మెల్యే చెప్పారు. పట్టణాలు, పల్లెలనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యపాలనకు బలైపోయారన్నారు. రోడ్లు, డ్రైనేజ్ ల నిర్వహణ సహా చివరకు మున్సిపాలిటీల్లో చెత్తను కూడా తొలగించలేని అసమర్థ ప్రభుత్వంగా వైసీపీ సర్కార్ నిలిచిందని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు.

సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, అమరా రమాదేవి, మారెళ్ళ అప్పారావు, పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, డి.ఈ అబ్దుల్ రహీమ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల లో గణేష్ నిమజ్జనంలో డీజేలు నిషేధం - అధిక శబ్దం ప్రాణాలకే ముప్పు రూరల్ పోలీస్ ఎస్ ఐ ఉమా సాగర్

త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:
జగిత్యాలలో గణేష్ నిమజ్జన ఊరేగింపులో డీజే సౌండ్ సిస్టమ్ లను పూర్తిగా నిషేధించడమైనది.

**డీజే వాడకం - ప్రాణాలకే ప్రమాదం**

సాధారణంగా డీజే సౌండ్ 120 నుండి 150 డెసిబుల్స్ కంటే ఎక్కువగా ఉంటుంది. ఇది మామూలు శబ్దం కాదు, ఇది ప్రాణాలకే ముప్పు.

గుండెపోటు ముప్పుఅధిక శబ్దం వల్ల బీపీ , గుండె వేగం ఒక్కసారిగా పెరిగి గుండె జబ్బులు ఉన్నవారికి, వృద్ధులకు గుండెపోటు వచ్చి ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది.చెవుడు, మెదడుపై ప్రభావం చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులకు శాశ్వతంగా చెవుడు వచ్చే, మెదడు నరాలపై తీవ్ర ఒత్తిడి పడే ప్రమాదం ఉంది.

ప్రాణ నష్టం గతంలో రాష్ట్రంలో డీజే శబ్దానికి గుండె ఆగి మరణించిన సంఘటనలు కూడా జరిగాయి.

ఇది ప్రాణాలతో చెలగాటం. కావున మానవతా దృక్పథంతో డీజేలను పూర్తిగా బహిష్కరించాలని కోరుతున్నాము.

డీజేకి బదులుగా సాంప్రదాయ డప్పులు, భజనలు, కోలాటాలతో భక్తి శ్రద్ధలతో నిమజ్జనం జరుపుకోవాలి.

నిబంధనలు అతిక్రమించి, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా డీజే వాడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. వారి సౌండ్ సిస్టమ్ లు సీజ్ చేయబడతాయి.

అందరూ సహకరించి నిమజ్జనాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకుందాం అని ఎస్సై ఉమాసాగర్ అన్నారు

# సాగునీటి కోసం ఆందోళన చేస్తున్న రైతులకు మద్దతుగా జూరాల వెళ్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అరెస్టు..

**- తీవ్రంగా ఖండించిన బిజెవైఎం జిల్లా అధ్యక్షులు-ధన్నోజు నరేష్ చారి.**



త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:
జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో,రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు జూరాల ప్రాజెక్టు సందర్శనకు వెళ్తున్న తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావుని జడ్చర్ల వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనను నిరసిస్తూ జడ్చర్లలో బీజేపీ నాయకులు కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. రైతులకు అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని అలాగే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన శాపంగా మారిందని రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు ఇలా రైతులను నట్టేట ముంచుతున్నందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం త్వరలోనే తెలంగాణ ప్రజలు గద్దె దింపుతారని,రైతుల పంటలను కాపాడేందుకు తక్షణమే జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయాలని అలగే రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ధన్నోజు నరేష్ చారి డిమాండ్ చేశారు.

# పోషకాహారంతో ఆరోగ్య సంరక్షణ



త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:
చింతపల్లి మండలం విటి నగర్ సెక్టార్ పరిధిలోని బోటిమీది తండా అంగన్‌వాడీ కేంద్రంలో 'పోషణ మాసం' కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది.

ఐసిడిఎస్ అధికారుల మార్గదర్శకాలకు అనుగుణంగా, సిడిపిఓ సక్కు భాయి ప్రత్యేకాదేశాల మేరకు ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిరుధాన్యాలు, స్థానికంగా లభించే పోషకాహార పదార్థాల ప్రాముఖ్యతపై ప్రాజెక్ట్ సూపర్వైజర్ సుగుణ అవగాహన కల్పించారు.

**కార్యక్రమంలోని ముఖ్య అంశాలు:**

1000 రోజుల ప్రాముఖ్యత: గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు ఉండే ఈ "తొలి 1000 రోజులు" అత్యంత కీలకమైనవని, ఈ సమయంలో తల్లి, బిడ్డకు సరైన పోషకాహారం అందిస్తేనే శారీరక, మానసిక ఎదుగుదల సక్రమంగా ఉంటుందని వివరించారు.మన ప్రాంతంలో స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, ధాన్యాలతో తక్కువ ఖర్చుతోనే ఎంతో రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలను ఎలా తయారు చేసుకోవాలో ప్రత్యక్షంగా చేసి చూపించారు.

ఈ పోషణ మాసంలో గర్భిణుల భర్తలు కూడా ఉత్సాహంగా పాల్గొని, తమ భార్యల ఆరోగ్యం, పోషణ కోసం ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తయారుచేసి ప్రదర్శించడం విశేషం.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుగుణ, స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్ నేనావత్ సరోజ జవహర్ లాల్ నాయక్ , అంగన్‌వాడీ టీచర్ వసంత, ఆయా చాంది, గ్రామ ప్రజలు, పెద్ద సంఖ్యలో తల్లులు, గర్భిణీలు, వారి భర్తలు, పిల్లలు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం సమృద్ధిగా ఉంటుందని, ప్రతీ ఒక్కరూ పోషకాహార లోపం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

# వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:
ఆదిలాబాద్ లో పర్యటించి, స్వల్ప విరామం కొరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టియానా జె. చోంగ్తూ లకు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు.

అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో మంత్రి సమావేశమయ్యి, వివిధ అంశాలపై చర్చించారు.

మంత్రికి స్వాగతం పలికినవారిలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఎస్పీ శ్రీనివాస్, ఆర్డీఓ దేవీదాస్, వైద్యారోగ్య శాఖ



# మానసిక వికలాంగులకు అన్న వితరణ కార్యక్రమం మానవత్వానికి ప్రతీక ప్రతి ఒక్కరికి ఆదర్శం ఉప్పుతోళ్ల ఆకాష్



త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:
పుట్టినరోజు వేడుకలను ఆడంబరంగా నిర్వహించుకోవడం కంటే, ఆపన్నులకు అండగా నిలిచి సేవా కార్యక్రమాలు నిర్వహించడమే నిజమైన మానవత్వమని మహిమ సిల్క్ షోరూం యజమాని ఉప్పుతోళ్ల వెంకటేశ్వర్లు అన్నారు.

తన కుమారుడు ఉప్పుతోళ్ల ఆకాష్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మాచర్ల పట్టణంలోని సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజనం వడ్డించి, వారితో ఆప్యాయంగా గడిపారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సమాజంలో ప్రత్యేక అవసరాలు ఉన్నవారికి ప్రేమ, ఆప్యాయత, సహకారం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. పుట్టినరోజు వంటి ప్రత్యేక సందర్భాలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ద్వారా ఆ వేడుకలకు మరింత అర్థం, ఆనందం లభిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ విద్యాధరణి, జనార్దన్ రాణి, ఆకాష్ తల్లి ఈశ్వరి, నానమ్మ నీలమ్మ, నానయ్య నాగయ్య, అన్న ప్రవీణ్, పల్సూరి లక్ష్మీప్రియ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు,ఎల్ఓసీ పత్రాల పంపిణీహౌసింగ్‌పై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:
కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి హైదరాబాద్‌లోని తమ నివాసంలో వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు ఎల్ఓసీ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరైన సహాయాన్ని సకాలంలో అందేలా సంబంధిత నాయకులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.అనంతరం కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో హౌసింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలపై హౌసింగ్ శాఖ అధికారులు,ఏఈలు మరియు ఎంపీడీవోలతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమీక్ష నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ గృహ పథకాల ద్వారా సహాయం అందేలా పెండింగ్‌లో ఉన్న అంశాలు,మంజూరైన ఇళ్ల నిర్మాణ దశలు తదితర వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని అధికారులను ఆదేశించారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో చర్యలు తీసుకోవాలని



ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈలు హరి,సురేష్,ఎంపీడీవోలుసీత,గీత,సుజాత,సులోచన, జయరాం,విజయలక్ష్మి,శంకర్,మున్సిపల్ కమిషనర్లు మహమూద్,రాఘవేందర్ రెడ్డి,హౌసింగ్ ఏఈలు హరి,సురేష్,కేదార్‌నాథ్,పల్లవి,శాలిని,చక్రి,పృథ్వీరాజ్, క్రాంతి,మున్సిపాలిటీల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఆరోగ్యాని కి భద్రత కల్పించండిరక్షణ కిట్లు ఇచ్చేవరకు యంత్రాలనే వాడండి మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షులు బత్తిన.

త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:
గ్రామ పంచాయతీలో మోకాళ్ళ లోతు మురుగులో రక్షణ పరికరాలు లేకుండా కార్మికులతో పని చేయిస్తున్నట్లు తెలుస్తుంది అని మానవ హక్కుల ఫౌండేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బత్తిన రామకృష్ణ అన్నారు ఈనేపథ్యంలో మురుగులో మాన్యువల్ పనికి అధికారులు బ్రేక్ చెప్పాలి అని రక్షణ పరికరాలు ఇచ్చేంతవరకు యంత్రాలను వాడాలి అని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షులు బత్తిన రామకృష్ణ అధికారులను కోరుతూ మంగళవారం మీడియాకు ప్రకటన విడుదల చేసారు. ఆ ప్రకటనలో కోరుతూ ఏ గ్రామ పంచాయతీలో నైనా సరే ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల రక్షణ కోసం బ్లౌజులు మాస్కులు డ్రెస్సులు షూ కూడా ఇవ్వాలని దీనికి సంబంధించి స్వాలిడ్ వేస్ట్




మేనేజ్మెంట్ రూల్ 2016 మాన్యువల్ స్కావెంజింగ్ యాక్ట్ 2013 ప్రకారం ప్రతి కార్మికుడి కి కిట్లు కొనుగోలుకు కోట్ల రూపాయలు వస్తున్నాయని ఆ నిధులతో కార్మికులకు రక్షణ చర్యలు చేపట్టకుండా ఆ నిధులు ఏం చేస్తున్నారని ఏమవుతున్నాయని ఆయన ప్రశ్నించారు.పారిశుద్ధ్య కార్మికులు సరైన ఆరోగ్య రక్షణ లేకుండా పారిశుద్ధ్య వృత్తులలో నిమగ్నం అయితే వారికి ఎవరు భరోసా ఇస్తారని తక్షణం జిల్లా పంచాయతీ అధికారి యుద్ధ ప్రతిపాదికన ఆదేశాలిచ్చి ఆచరణలో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మోకాళ్ళ లోతు మురుగు, పూడిక ఉన్న చోట మనుషులను దింపవద్దు అని జేసీబీ,పొక్లెయిన్,సక్షన్ మెషీన్ వంటి యంత్రాల తోనే పూడిక తీయించాలని రక్షణ కిట్లు ఇచ్చేంతవరకు యంత్రాలనే వాడాలి అని అన్నారు.పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యమే మన పరిశు భ్రతకు భద్రత అని పారిశుద్ధ్య కార్మికుల రక్షణ కిట్ల కోసం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడమే కాకుండా ఇది మానవ హక్కుల ఉల్లంఘన లోనికి వస్తుందని మానవ హక్కుల ఉల్లంఘించడం నేరమని జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టి కూడా తీసుకెళ్లడం జరుగుతుందని అయన హెచ్చరించారు.

# షట్టర్ తాళాలు పగలగొట్టి చోరీ.. నలుగురు అదుపులో ఏడు ద్విచక్ర వాహనాలు, దుస్తులు, సిగరెట్లు స్వాధీనం

త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:
షట్టర్ తాళాలు పగలగొట్టి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఏడు ద్విచక్ర వాహనాలు, దొంగిలించిన దుస్తులు, సిగరెట్లను స్వాధీనం చేసుకున్నట్లు కోరుకొండ సీఐ ఎస్.వి.వి.ఎస్. మూర్తి తెలిపారు.

గోకవరం మండలం వీరలంకపల్లి కూడలిలో ఈ నెల 5వ తేదీ అర్ధరాత్రి షెడ్ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు అక్కడి నిఘా కెమెరాను ధ్వంసం చేసి దుస్తులు, కళ్లజోళ్లు అపహరించారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు గోకవరం ఎస్సై పవన్ కుమార్ నేర సంఖ్య 232/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దర్యాప్తులో భాగంగా మంగళవారం ఉదయం గోకవరం ఠాణా కేంద్రం వద్ద నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కీలు శివ (19), కామకుల వినయ్ ఏ గుండు (20)తో పాటు మరో ఇద్దరు బాలలు ఉన్నట్లు సీఐ తెలిపారు. కుంజం అభి అనే వ్యక్తి పరారీలో ఉండగా.. అతడి కోసం గాలింపు కొనసాగుతోందన్నారు.

ఏడు ద్విచక్ర వాహనాలు స్వాధీనంనిందితుల నుంచి నేరానికి ఉపయోగించిన ఏపీ39క్యూఎల్2712 యమహా



ఆర్15, ఏపీ40డీ6183 సుజుకి యాక్సెస్ 125 ద్విచక్ర వాహనాలతో పాటు చోరీ చేసిన దుస్తులు, సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు.

విచారణలో గత ఆగస్టు నుంచి కొంతమూరునల్లజర్ల రహదారి పరిధిలో సుమారు ఏడు ద్విచక్ర వాహనాలను చోరీ చేసినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

**స్వాధీనం చేసుకున్న వాహనాలు:**

ఏపీ40జేయూ9933 సుజుకి యాక్సెస్ 125
ఏపీ05ఈకే6640 కేటీఎం డ్యూక్
ఏపీ39సీటీ8961 హెచ్ఎఫ్ డీలక్స్
ఏపీ05డబ్ల్యూడీ4577 హోండా యాక్టివా
నమోదు సంఖ్య లేని సుజుకి యాక్సెస్ 125
కేఏ51హెచ్ఎల్9364 కేటీఎం డ్యూక్



ఏపీ05డీఎఫ్8416 యమహా ఎఫ్‌జెడ్

టీ దుకాణంలోనూ చోరీనిందితుల విచారణలో గోకవరం పోలీస్‌స్టేషన్ నేర సంఖ్య 246/2026కు సంబంధించిన మరో చోరీ వెలుగులోకి వచ్చినట్లు సీఐ తెలిపారు. ఈ నెల 18న వీరలంకపల్లి కూడలి సమీపంలోని టీ దుకాణం తాళాలు పగలగొట్టి సుమారు రూ.5,000 నగదు, సిగరెట్లు దొంగిలించినట్లు విచారణలో తేలిందన్నారు.

నిందితులపై గతంలోనూ కేసులుఅదుపులోకి తీసుకున్న వారిలో అడ్డతీగల ఆది శివశంకర్ ఏ లిల్లీపై రంపచోడవరం పోలీస్‌స్టేషన్‌లో నేర సంఖ్య 44/2026లో గంజాయి కేసు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కీలు శివపై రాజానగరం పోలీస్‌స్టేషన్‌లో నేర సంఖ్య 137/2026లో ద్విచక్ర వాహన చోరీ కేసు ఉన్నట్లు వెల్లడించారు.

# నల్గొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:
నల్గొండ జిల్లాలో 202627 విద్యా సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన చింతపల్లి మండలానికి చెందిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

అవార్డు గ్రహీతలైన కె. శ్రీనివాసులు ( ఎస్ ఎ -ఇంగ్లీష్, జెడ్పిహెచ్ఎస్ కుర్మపల్లి), జె . చంద్రయ్య ( ఫిజికల్ డైరెక్టర్, జెడ్ పి హెచ్ ఎస్ కుర్మేడు), జె . పద్మ ( ఎస్ జి టి, ఎంపీపీ ఎస్ గొల్లపల్లి), వై . పద్మావతి ( ఎస్ జి టి, ఎంపీపీ ఎస్ హోమాంతలపల్లి తండా), వై . ప్రణీత ( ఎస్ జి టీ,ఎంపీపి ఎస్ కుర్మపల్లి)లకు ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి



మండల విద్యాధికారి నీరుడు అంజయ్య, పి ఆర్ టి యు అధ్యక్షులు పి. వాసుదేవ రెడ్డి, పి ఆర్ టి యుప్రధాన కార్యదర్శి బి. యాదయ్య, యుటిఎఫ్ అధ్యక్షులు సిలివేరు నారాయణ పాల్గొని అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేస్తూ విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించిన ఉపాధ్యాయులకు లభించిన ఈ అవార్డులు వారి కష్టానికి తగిన గుర్తింపుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తూ భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యా సిబ్బంది పాల్గొని అవార్డు గ్రహీతలకు హృదయపూర్వక అభినందనలు తెలిపాం

# మంచినీరు.. వర్షం పడినప్పుడు కాలవ లోకి వెళ్లే దారి లేక రోడ్డున పారుతున్న పట్టించుకోని అధికారులు




త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:
సమస్యను పరిష్కరించాలని మాజీ ఉప ప్రతిపక్ష నేత అబ్దుల్ రౌఫ్ డిమాండ్

చిలకలూరిపేట: పట్టణంలోని నెహ్రూ నగర్ చర్చి సమీపంలో గత రెండు నెలలుగా తాగునీటి పైపులైన్ లీకై మంచినీరు వృథాగా పోతుండటం పట్ల మున్సిపల్ మాజీ ఉప ప్రతిపక్ష నాయకులు అబ్దుల్ రౌఫ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫారానికి కూతవేటి దూరంలో పైపులైన్ లీకేజీ కారణంగా నీరంతా పల్లపు ప్రాంతాలకు చేరి కాల్వల్లోకి వెళ్లలేక రోడ్లపైనే నిలిచిపోతోందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఈ ప్రాంతాన్ని పరిశీలించి మాట్లాడారు.ఒకపక్క విలువైన మంచినీరు వృథా అవుతుండగా, మరోపక్క వర్షం పడినప్పుడు ఆ నీరు బయటకు పోయే మార్గం లేక రోడ్డు మధ్యలోనే కుంటలా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నీటి నిల్వల కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బురదలో వాహనాలు జారిపోయి ఉదయం ఇద్దరు కింద పడినట్లు ఆయన గుర్తుచేశారు. అలాగే, చిన్నపిల్లలు ఈ మురికి నీటిలోనే నడుచుకుంటూ వెళ్లాల్సి రావడంతో వారు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు పడుతున్న ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, కాలవలోకి నీరు పోయే విధంగా, చేపట్టాలని అబ్దుల్ రౌఫ్ డిమాండ్ చేశారు.

# స్వచ్ఛత హీ సేవా--2026కు శ్రీకారం

## పరిశుభ్రత, అవగాహన కార్యక్రమాలు చేపట్టిన కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 22:





దేశవ్యాప్తంగా పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ 'స్వచ్ఛత హీ సేవా--2026' కార్యక్రమాన్ని చేపట్టింది. మంత్రిత్వ శాఖ పరిధిలోని అన్ని సంస్థల్లో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఈ ప్రచారం కొనసాగనుంది.

ఈ ఏడాది 'స్వచ్ఛత మే సహభాగ్ -- స్వచ్ఛ భారత్, వికసిత్ భారత్' అనే నినాదంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పరిశుభ్రతను సమష్టి బాధ్యతగా భావిస్తూ ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడమే దీని ప్రధాన లక్ష్యమని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

ప్రచారంలో భాగంగా కార్యాలయ ప్రాంగణాలు, విద్యాసంస్థల క్యాంపస్‌లు, ప్రజా ప్రదేశాల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణ, పౌర బాధ్యత, పరిశుభ్రమైన అలవాట్లపై అవగాహన కల్పించేందుకు ఉద్యోగులు, విద్యార్థులు, పౌర సమాజ సంస్థలు, స్థానిక ప్రజలను భాగస్వాములను చేస్తున్నారు.

కార్యక్రమాల ప్రారంభంలో భాగంగా సెప్టెంబర్ 18న న్యూఢిల్లీలోని నేతాజీ నగర్ జీపీఓఏ--3లో థీమ్ ఆధారిత ఆర్ట్ పోస్టర్ తయారీ పోటీ నిర్వహించారు. జౌళి మంత్రిత్వ శాఖలోని వివిధ విభాగాల అధిపతులు కార్యాలయాల్లోని సెక్షన్లను సందర్శించి పరిశుభ్రత పరిస్థితులను సమీక్షించారు.

ఉద్యోగులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు కార్యాలయ పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ 'స్వచ్ఛత హీ సేవా--2026' లక్ష్యాలను విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భక్తిశ్రద్ధలతో

## మహా గణపతి హోమం అనంతరం అన్నవితరణ.

మహబూబాబాద్ జిల్లా వార్తా లోకం ప్రతినిధి రాపోలు శ్రీనివాస్ తొర్రూర్ (సెప్టెంబర్ 22)

పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో మహా గణపతి హోమం నిర్వహించారు.

వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ఈ హోమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి, రాజరామ్మోహన్ రెడ్డి, ప్రత్యేక పూజలు నిర్వహించి మహా గణపతి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతోఉండాలని, పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని



స్వామివారిని ప్రార్థించారు.

హోమంఅనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్నవితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్వయంగా భక్తులకు, నాయకులకు, కార్యకర్తలకు అన్నప్రసాదాన్ని వడ్డించి ఆప్యాయంగా సేవలందించారు. భక్తులతో కలిసి ప్రసాదాన్ని పంచుకుంటూ అందరికీ వినాయక చవితి



శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ పుణ్య కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గానికి చెందినప్రజాప్రతినిధులు, నియోజకవర్గ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, గణేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా గణపతి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

# విద్యుత్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం- నీళ్లు లేక జూటూరు

## గ్రామ రజక కాలనీ వాసులు, ప్రజలు



ట్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:

-పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామంలో విద్యుత్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల గత 20 రోజులుగా నీళ్ల లేక అవస్థలు పడుతున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ శివారులో ఉన్న చాకలి వీధి ప్రాంతంలో విద్యుత్ కాంట్రాక్టర్ త్రీఫేస్ లైన్ కోసం విద్యుత్ స్తంభాన్ని వేసారు, అయితే ఆ విద్యుత్ స్తంభం వేసే సమయంలో పైప్ లైన్ పగలగొట్టడంతో పైప్లైన్ ద్వారా వచ్చే నీళ్లన్నీ వృధాగా పోతున్నాయనీ అన్నారు.

తమ కుళాయిలకు గత 20 రోజులుగా నీళ్లు రావడంలేదని ఎన్నిసార్లు విద్యుత్ కాంట్రాక్టర్ కు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఇప్పటికైనా అధికారులు కానీ, కాంట్రాక్టర్ గాని తమ పైప్ లైన్ సరిచేసి నీళ్ళు ఇవ్వవలసిందిగా కోరుచున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న సమస్య సీసీ రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తాగునీటికి పైపు లైన్ లు వేసి మా రజక కాలనీ వాసులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలనిజూటూరుగ్రామస్తులు మౌళాలి,చిన్నన్న, సుంకన్న,శేఖర్, రాములు, సామక్క , మాధవి, సావిత్రి, మధులత, భువనేశ్వరి, లక్ష్మీదేవి కోరుతున్నారు.రజక కాలనీ వాసుల తాగునీటి గురించి జూటూరు గ్రామపంచాయతీ కార్యదర్శి నీ



వివరణ అడుగగా ఇప్పుడు ఉన్న పరిస్థితులో మేము ఏమి చేయలేము, గ్రామ పంచాయతీ నిధులు లేవు, విద్యుత్ కాంట్రాక్టు వాళ్ళు ఈ సమస్యపై స్పందించి వారు పైపులైన్ వేయిస్తే సరిపోతుందనీ సమాధానమిచ్చారు.

ఈ విషయముపై సంబంధించిన గ్రామ పంచాయతీ అధికారులు, కానీ, విద్యుత్ కాంట్రాక్టు కానీ, స్పందించి దెబ్బతిన్న పైపు లైన్ ను వెంటనే మరమ్మతులు చేసి, నీటి సరఫరా పునరుద్ధరించాలని

# జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో

## ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు



ట్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:



**డిజిటల్ యుగంలో హిందీతో విస్తృతంగా ఉపాధి అవకాశాలు - ప్రిన్సిపాల్ ప్రొ. డా. కె. రామకృష్ణ**

డిజిటల్ యుగంలో హిందీ భాషకు విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు హిందీతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) ప్రిన్సిపాల్ ప్రొ. డా. కె. రామకృష్ణ పేర్కొన్నారు.

హిందీ దినోత్సవ సాప్తాహికోత్సవాల్లో భాగంగా కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం "డిజిటల్ యుగం మరియు నూతన ఉపాధి అవకాశాల కోసం హిందీ" అనే అంశంపై ఒకరోజు సెమినార్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, హిందీని కేవలం సాహిత్య అధ్యయన భాషగా కాకుండా డిజిటల్ కంటెంట్, అనువాదం, మీడియా, ఆన్‌లైన్ విద్య, సోషల్ మీడియా, పర్యాటకం, ప్రజాసంబంధాలు, భాషా సాంకేతికత వంటి రంగాల్లో ఉపయోగపడే నైపుణ్యంగా విద్యార్థులు అభివృద్ధి చేసుకోవాలని సూచించనున్నారు. "హిందీ + సాంకేతిక పరిజ్ఞానం + కమ్యూనికేషన్ నైపుణ్యం" విద్యార్థులకు భవిష్యత్తులో అనేక అవకాశాలకు మార్గం చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించినందుకు హిందీ విభాగాధిపతి డా. వాసాల వరప్రసాద్ ని అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిందీ సహాయ ఆచార్యులు డా. ఈ. రాజ్‌కుమార్ హాజరై ప్రధానోపన్యాసం చేశారు. డిజిటల్ మీడియా విస్తరణ, కృత్రిమ మేధస్సు, మెషిన్ ట్రాన్స్‌లేషన్, డిజిటల్ కంటెంట్, ఆన్‌లైన్ కమ్యూనికేషన్ వంటి రంగాల్లో హిందీకి ఏర్పడుతున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన వివరించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి, ముఖ్య అతిథి మరియు విశిష్ట అతిథులను సన్మానించారు.

కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ డా. కె. రామకృష్ణ మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రిటైర్డ్ హిందీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎ. రాజేశ్వర్, ప్రొ. టి. ప్రమోద్ కుమార్, డా. ఎన్. సంగీత రాణి తదితర అధ్యాపకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి. చంద్రయ్య, అధ్యాపకులు డా. యన్. వాసవి, జి. రామచంద్రమ్, ఎస్. మల్లికార్జున్, జి. నీరజ, డా. వి. జమునలతో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

Sd/`

ప్రిన్సిపల్

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), జగిత్యాల

# విద్య, ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారమే ఎస్టియూ లక్ష్యం

## ఎస్టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి సుధాకరా చారి

ట్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:

తొర్రూరు:(సెప్టెంబర్ 22)విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్టియూ టీఎస్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి సుధాకరా చారి అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టియూ టీఎస్ ) 80వ వసంతోత్సవాలను ఈనెల 27న హైదరాబాద్ నాగోలులోని శుభం కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హరిపిరాల హైస్కూల్ తో పాటు పలు పాఠశాలల్లో సంఘం ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్టీయూ సంఘం 1947లో స్థాపించబడిందని, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం మరియు విద్యాభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. ఉపాధ్యాయుల వేతనాలు, పదోన్నతలు, సేవా భద్రత వంటి అంశాలపై అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు.



విద్యారంగంలో వచ్చిన అనేక మార్పులు, సంస్కరణలో ఎస్టియూ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఉద్యోగులకు 317 జీవో తో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ను రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలు, 6 డిఏలు ప్రభుత్వం నేటికీ విడుదల చేయకపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులకు మెరుగైన పిఆర్సిని అందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బకాయిల కోసం వెంటనే 20 వేల కోట్లు మంజూరు చేయాలని, ఆరోగ్య కార్డులను పూర్తిస్థాయిలో అమలు పరచడం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈనెల 27న జరిగే రాష్ట్రస్థాయి 8వ వసంత ఉత్సవాలకు జిల్లా నుండి ఎస్టియూ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, సంఘ శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులసమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎస్టియూ దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీజీహెచ్ఎం బి.వెంకటేశ్వరరావు, ఎస్టియూ జిల్లా కార్యదర్శి బి. సంపత్ కుమార్, అసోసియేట్అధ్యక్షుడు జి.యాకయ్య,ఉపాధ్యాయులు మధుకర్ రెడ్డి, రాజేశ్వర్, కుమార్, శంకర్, రవీందర్, రాజు, కోటేశ్వర్, రవి, రమేష్,

# బీజేపీ నాయకుల హౌస్ అరెస్టులను తీవ్రంగా ఖండించిన ఎంపీ డీకే అరుణ

ట్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:

జూరాల ఆయకట్టుకు తక్షణమే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్జూరాల ప్రాజెక్టు ఆయకట్టు కింద ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతులకు మద్దతుగా బీజేపీ చేపట్టిన జూరాల ప్రాజెక్టు సందర్శనను అడ్డుకునేందుకు బీజేపీ నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడాన్ని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తీవ్రంగా ఖండించారు.

గద్వాల జిల్లా బీజేపీ అధ్యక్షులు రామాంజనేయులు, బీజేపీ యువ నాయకురాలు డీకే స్నిగ్ధా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బండల వెంకట్రాములు, వెంకటేశ్వర్ రెడ్డి తదితర జిల్లా నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంపై ఎంపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతుల పక్షాన బీజేపీ నిరంతరం పోరాడుతుందని ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు. జూరాల ఆయకట్టు కింద సాగు చేస్తున్న పంటలు నీరందక ఎండిపోతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి సాగునీటిని విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

"రైతుల పంటలను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. జూరాల ప్రాజెక్టు నుంచి ఆయకట్టుకు తక్షణమే సాగునీటిని విడుదల చేయాలి. రైతుల సమస్యలను పరిష్కరం చూపకుండా, శాంతియుతంగా నిరసన తెలిపే నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమే" అని ఎంపీ డీకే అరుణ అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు పిలుపు మేరకు జూరాల ప్రాజెక్టు సందర్శనకు సిద్ధమవుతున్న బీజేపీ నాయకులనుప్రభుత్వంఅడ్డుకోవడంసరికాదన్నారు.జూరాల ప్రాజెక్టులో తగినంత నీటి నిల్వలు ఉన్నప్పటికీ ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాగు చేసిన పంటలు నీరందక ఎండిపోతున్నాయని, రైతులు ఆందోళన



చెందుతున్నారని తెలిపారు.రైతుల సమస్యలను పరిష్కరించకుండా నాయకులను గృహనిర్బంధం చేయడం ద్వారా రైతుల గొంతు నొక్కలని చూస్తోందన్నారు. జూరాల ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే వరకు బీజేపీ రైతుల పక్షాన తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి జూరాల ప్రాజెక్టు నుంచి ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసి రైతుల పంటలను

# జగిత్యాల తారక రామ నగర్ లో పలువినాయకులను దర్శనం

## చేసుకున్నా మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాలా జ్యోతి లక్ష్మణ్

ట్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:

జగిత్యాల పట్టణం మరియు తారక రామనగర్ పలు వినాయకులను దర్శనం చేసుకున్నా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ .

ఈ సందర్భంగా అడువాలా జ్యోతి లక్ష్మన్ మాట్లాడుతూ వినాయకుడు మన హిందూ పండుగలో మొదటి పూజ వినాయకుని చేస్తామని అలాగే వినాయకుడి పూజించుకుంటున్నామని రాష్ట్రంలో మంచి వర్షాలతో సుఖసంపన్నశీ గా ఉండాలని రైతులు క్షేమంగా ఉండి పాడిపంటలు సమృద్ధిగా పండించే విధంగా ఉండాలని ఆ వినాయకుని ప్రత్యేక పూజలు చేశానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు



# ఎలెవన్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఫోక్ సింగర్ శిరీష సందడి

ట్రినెట్ న్యూస్, సెప్టెంబరు 22:

వేల్పూర్ మండలం కుకునూర్ గ్రామంలోని వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే కుకునూర్ ఎలెవన్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 21-09-2026 నాడు తెలంగాణ జానపద ఫోక్ సింగర్ శిరీష మరియు శిరీష కళా బృందంను ఆహ్వానించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగానే ఎనిమిదవ రోజు నాడు ఎంతో ఘనంగా కళాబృందం వారు గణపతి భక్తి పాటలతో మొదలుకొని తెలంగాణ జానపద పల్లె పాటలతో డాన్సులతో,కామెడీ మిమిక్రీ తో,బతుకమ్మని గుర్తు చేసుకుని బతుకమ్మ ఆటపాటలతో అక్కడ ఉన్న పిల్లలు పెద్దలు



బతుకమ్మ పాటలకు చిందులు వేశారు.ఈ ప్రోగ్రాంను చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి చూడడానికి జనాలు అత్యధిక సంఖ్యలో వచ్చారు.ఈ ప్రోగ్రాం గ్రాండ్ సక్సెస్ అయ్యిందని ఎలెవెవన్ యూత్ అసోసియేషన్ సభ్యులు



తెలిపారు. ఇలాంటి ఈవెంట్ జరపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి గ్రామ అభివృద్ధి కమిటీ సర్పంచ్, ఉప సర్పంచ్, వేల్పూర్

# మనంసైతం' నుంచి మరో బృహత్తర కార్యక్రమం
## 'సపర్య' ప్రాజెక్ట్‌ను ప్రకటించిన కాదంబరి కిరణ్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:**

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం.. ఆర్థికంగా వెనుకబడిన వారికి భరోసా ఇవ్వడం.. ఒంటరిగా మిగిలిన వృద్ధులకు తోడుగా నిలవడం.. సేవను ఒక కార్యక్రమంగా కాకుండా బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతున్న 'మనం సైతం' ఫౌండేషన్ మరో బృహత్తర సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'సపర్య -- వుయ్ కేర్ ఫర్ అన్ కేర్డ్' పేరుతో నూతన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, నటుడు కాదంబరి కిరణ్ ప్రకటించారు. హైదరాబాద్‌లోని తెలుగు ఫిలిం ఛాంబర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాదంబరి కిరణ్ మాట్లాడుతూ.. గత 13 ఏళ్లుగా 'మనం సైతం' ద్వారా సమాజంలో ఆపదలో ఉన్నవారికి, అవసరార్థులకు వివిధ రూపాల్లో సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలనే ఉద్దేశంతో 'సపర్య' ప్రాజెక్టును రూపొందించినట్లు చెప్పారు.



**ఆశ్రమంతో పాటు 'జనతా వైద్యం'**

'సపర్య' ప్రాజెక్టులో భాగంగా అనాథాశ్రమం, వృద్ధాశ్రమం, పేదలకు అందుబాటులో ఉండే 'జనతా వైద్యం' ఆసుపత్రి ఏర్పాటు చేయనున్నట్లు కాదంబరి కిరణ్ తెలిపారు. కేవలం వైద్యం అందించడమే కాకుండా.. రోగులు, వృద్ధులు, అనాథలు మానసిక ప్రశాంతతతో ఉండేలా ఈ ప్రాజెక్టును ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. పెద్ద వాటర్ పాండ్, దాని చుట్టూ వాకింగ్ ట్రాక్, పచ్చని చెట్లతో కూడిన వనం, గాజు తలుపులతో కూడిన గదులు వంటి సౌకర్యాలతో ప్రశాంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వైద్యం, వసతి, ఆత్మీయత.. ఈ మూడింటినీ ఒకే చోట అందించాలన్నదే 'సపర్య' లక్ష్యమని పేర్కొన్నారు.

**ఒంటరి వృద్ధులకు 'మనం సైతం' తోడు**

నేటి సమాజంలో పిల్లలు విదేశాల్లోనో, ఇతర నగరాల్లోనో స్థిరపడటంతో చాలామంది వృద్ధులు ఒంటరిగా మిగిలిపోతున్నారని కాదంబరి కిరణ్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వృద్ధులను ఆదరించి, వారికి అవసరమైన వసతి, వైద్యం, మానవీయమైన తోడ్పాటును అందించడమే 'సపర్య'లోని ప్రధాన ఉద్దేశాల్లో ఒకటని తెలిపారు. 'ఎవరూ లేని వారికి మేమున్నాం' అనే భరోసాను కల్పించేలా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నట్లు చెప్పారు.

**సినీ కార్మికుల పిల్లలకు విద్యా భరోసా**

సేవా కార్యక్రమాలను కేవలం వైద్యం, వసతికే పరిమితం చేయకుండా విద్యారంగంలోనూ విస్తరించనున్నట్లు కాదంబరి కిరణ్ తెలిపారు. ఈ ఏడాది నుంచి 'క్వాలిటీ థాట్ ఫ్యూచర్ స్కిల్స్ ఫౌండేషన్' భాగస్వామ్యంతో సినీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ప్రత్యేక విద్యా పథకాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం ఐదుగురు సినీ కార్మికుల పిల్లలకు ఉచిత హాస్టల్ వసతితో పాటు రెండేళ్ల పాటు నీట్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. మరో ఐదుగురు విద్యార్థులకు ఉచిత ఐఐటీ కోచింగ్ అందించేలా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.

సినీ పరిశ్రమకు తెర వెనుక సేవలందించే కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలన్నదే ఈ కార్యక్రమం ఉద్దేశమని వివరించారు.

**"పేదవాళ్లే నా కుటుంబం"**

తన 40 ఏళ్ల సినీ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని కాదంబరి కిరణ్ గుర్తుచేసుకున్నారు. కష్టాలు ఎదురైనప్పుడు సమాజంపై ద్వేషం పెంచుకోవడం కంటే.. తనకు సాధ్యమైనంత మేరకు సాటి మనిషికి సాయం చేయడంలోనే నిజమైన తృప్తి ఉందనే భావనతో 'మనం సైతం'ను ప్రారంభించానని చెప్పారు. "పేదవాళ్లే నా పేరెంట్స్.. పేదవాళ్లే నా కుటుంబం. భగవంతుడు మనల్ని పైకి తీసుకువచ్చినప్పుడు మన రెండో చెయ్యి చాచి వందలాది మంది పేదలను ఆదుకోవాలి" అని ఆయన అన్నారు.

'సర్వీస్ ఈజ్ గాడ్'.. అందరి సహకారం కావాలి

'సర్వీస్ ఈజ్ గాడ్' అనే నినాదంతో 'మనం సైతం' సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందని కాదంబరి కిరణ్ తెలిపారు. 'సపర్య' ఒక వ్యక్తి లేదా ఒక సంస్థ కార్యక్రమం కాకుండా.. సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన మానవీయ ఉద్యమంగా ఎదగాలని ఆకాంక్షించారు. దాతలు, సినీ ప్రముఖులు, పరిశ్రమ పెద్దలు 'సపర్య' ప్రాజెక్టుకు మనస్ఫూర్తిగా మద్దతు, ఆశీస్సులు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆపదలో ఉన్నవారికి ఆసరా.. ఒంటరిగా ఉన్నవారికి ఆత్మీయత.. పేదలకు వైద్యం.. ప్రతిభ ఉన్న పిల్లలకు విద్య.. ఇలా సేవకు పలు కోణాలను జోడిస్తూ 'మనం సైతం' చేపడుతున్న 'సపర్య' ప్రాజెక్ట్.. సేవా భావానికి మరో విస్తృత రూపంగా నిలవనుంది.

# 9వ ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వీక్ 2026ను ప్రారంభించిన ఉపరాష్ట్రపతి
## జల భద్రత, వాతావరణ ప్రతిఘటన సామర్థ్యమున్న భారత్ కోసం సమిష్టి చర్యలు, ఆవిష్కరణలు అవసరం: సి.పి. రాధాకృష్ణన్




**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:**

భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ మంగళవారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో 9వ ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వీక్ (IIWW) 2026ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్, జలశక్తి శాఖ సహాయ మంత్రులు వి. సోమన్న, రాజ్ భూషణ్ చౌధరి పాల్గొన్నారు. తాగునీరు, పారిశుధ్య శాఖ కార్యదర్శి అశోక్ కె.కె. మీనా, జలవనరులు, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవన శాఖ కార్యదర్శి అర్చనా వర్మ, కేంద్ర జల సంఘం చైర్మన్ అనుపమ్ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

భారత్‌తో పాటు విదేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు, రాయబారులు, అంతర్జాతీయ జల రంగ నిపుణులు, సీనియర్ అధికారులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, పరిశోధకులు, పరిశ్రమల ప్రతినిధులు, ఆవిష్కర్తలు, ఇతర భాగస్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'క్లైమేట్ రెసిలియంట్ వాటర్ మేనేజ్‌మెంట్' ప్రధాన ఇతివృత్తం కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబరు 22 నుంచి 26 వరకు ఐదు రోజులపాటు ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఈ ఏడాది కార్యక్రమాన్ని "క్లైమేట్ రెసిలియంట్ వాటర్ మేనేజ్‌మెంట్" అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు.

వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకునే విధంగా నీటి వనరులను సమర్థవంతంగా నిర్వహించడం, నీటి భద్రతను పెంపొందించడం, భవిష్యత్ తరాలకు స్థిరమైన జల వనరులను అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించనున్నారు.

'ఇండియా వాటర్ వీక్' నుంచి 'ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వీక్'గా విస్తరణ

గతంలో 'ఇండియా వాటర్ వీక్' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఇప్పుడు లి'ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వీక్'లిగా రూపాంతరం చెందడం తొమ్మిదో ఎడిషన్ ప్రత్యేకతగా నిలిచింది.

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భాగస్వామ్యం, నీటి సమస్యల పరిష్కారానికి అంతర్జాతీయ సహకారం ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో ఈ మార్పు చోటుచేసుకుంది.

జల వనరుల పరిరక్షణ, వాతావరణ మార్పుల ప్రభావానికి తట్టుకునే నీటి నిర్వహణ వ్యవస్థల నిర్మాణం, అంతర్జాతీయ స్థాయిలో జ్ఞానం, సాంకేతికత, అనుభవాల పరస్పర మార్పిడికి ఈ కార్యక్రమం కీలక వేదికగా నిలవనుంది.

జల భద్రతతో కూడిన, వాతావరణ మార్పులను సమర్థంగా ఎదుర్కోగల భారత్ నిర్మాణానికి ప్రభుత్వాలు, సంస్థలు, నిపుణులు, ప్రజలు సమిష్టిగా పనిచేయాలని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. నీటి భద్రత సాధనలో సహకారం, జన్ భాగీదారి (ప్రజా భాగస్వామ్యం) అత్యంత కీలకమని కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ పేర్కొన్నారు.

# భారత్--ఈయూ పారిశ్రామిక సహకారంపై హెచ్.డి. కుమారస్వామి చర్చలు
## ఈవీలు, బ్యాటరీలు, పారిశ్రామిక డీకార్బనైజేషన్, గ్రీన్ స్టీల్ రంగాల్లో సహకారానికి ప్రాధాన్యం

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:**

భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి మంగళవారం న్యూఢిల్లీలో యూరోపియన్ పార్లమెంట్‌కు చెందిన పరిశ్రమలు, పరిశోధన, ఇంధన వ్యవహారాల కమిటీ (ITRE) ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. భారత్--యూరోపియన్ యూనియన్ మధ్య పారిశ్రామిక అభివృద్ధి, స్వచ్ఛ ఇంధనం, ఎలక్ట్రిక్ మొబిలిటీ, పారిశ్రామిక డీకార్బనైజేషన్ రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు.

యూరోపియన్ పార్లమెంట్ ప్రతినిధి బృందంలో రాఫెలే స్టాంకనెల్లీ, ఏంజెలికా వింజిగ్, మహమ్మద్ చాహిమ్, రౌల్ డి లా హోజ్ క్వింటానో, నికోలాస్ గోంజాలెజ్ కాసారెస్, మోర్టెన్ లెక్కెగార్డ్, జ్యూరి రాటాస్, విర్జినియస్ సింకెవిసియస్ తదితర యూరోపియన్ పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు ఐటీఆర్ఈ సెక్రటేరియట్ డైరెక్టర్ ఎటియెన్ బాసోట్, అడ్మినిస్ట్రేటర్ మారియుజ్ కావ్నిక్, అసిస్టెంట్ బ్రాహిమ్ ఎబ్న్ ఐస్సా తదితర అధికారులు కూడా సమావేశానికి హాజరయ్యారు.

**కీలక దశలో భారత్--ఈయూ సంబంధాలు**

2026 జనవరిలో జరిగిన 16వ భారత్--ఈయూ సదస్సు అనంతరం భారత్--యూరోపియన్ యూనియన్ సంబంధాల్లో కీలక దశలో ఈ ప్రతినిధి బృందం పర్యటన జరుగుతోందని కుమారస్వామి పేర్కొన్నారు. ఆ సదస్సులో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్టీఏ) చర్చలు ముగియడంతో పాటు భారత్--ఈయూ సమగ్ర వ్యూహాత్మక అజెండాను ఆమోదించిన



విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, ప్రపంచ సరఫరా గొలుసుల రంగాల్లో రెండు పక్షాల మధ్య మరింత లోతైన సహకారానికి విశేష అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

**ఈవీ రంగానికి కేంద్రం ప్రత్యేక ప్రోత్సాహం**

భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ చేపట్టిన పలు కీలక కార్యక్రమాలను మంత్రి వివరించారు. ఆటోమొబైల్, ఆటో కాంపోనెంట్లకు సంబంధించిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (PLI), అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్స్‌కు పీఎల్ఐ పథకం, పీఎం ఈ-డ్రైవ్ వంటి కార్యక్రమాలు దేశీయ తయారీని పెంచడం, ఎలక్ట్రిక్ మొబిలిటీని వేగవంతం చేయడం, ఈవీ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

స్టేషనరీ స్టోరేజ్ ఎనర్జీ సిస్టమ్స్ కోసం 10 గిగావాట్ అవర్స్ (+ఔష్ట్ర) అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ తయారీకి ప్రస్తుతం జరుగుతున్న అంతర్జాతీయ బిడ్డింగ్ ప్రక్రియలో యూరోపియన్ పరిశ్రమలు పాల్గొనాలని ఆయన ఆహ్వానించారు. ఈ బిడ్డింగ్‌కు 2026 అక్టోబర్ 13 వరకు అవకాశం ఉందని తెలిపారు.

పారిశ్రామిక డీకార్బనైజేషన్‌పై దృష్టి

భారత్ పారిశ్రామిక రంగాన్ని కార్బన్ ఉద్గారాల నుంచి దశలవారీగా దూరం చేయడం, ఇంధన మార్పును వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పేర్కొన్నారు.

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (దీఎజుూ) అభివృద్ధి చేసిన స్వదేశీ గ్యాసిఫికేషన్ సాంకేతికతను ప్రస్తావించిన ఆయన, ఉక్కు రంగాన్ని మరింత పర్యావరణహితంగా మార్చేందుకు స్క్రాప్ రీసైక్లింగ్, స్టీల్ స్లాగ్ వినియోగం, సర్క్యులర్ ఎకానమీ విధానాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

క్లీన్ టెక్నాలజీల్లో సహకారానికి ఆసక్తి

ఈ సమావేశంలో భారీ పరిశ్రమలు, ఉక్కు మంత్రిత్వ శాఖలకు చెందిన సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. కార్యదర్శి కమ్రాన్ రిజ్వీ, అదనపు కార్యదర్శి హనీఫ్ ఖురేషీ తదితరులు హాజరయ్యారు.

ఎలక్ట్రిక్ మొబిలిటీని వేగవంతం చేయడం, దేశీయ తయారీ సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, పారిశ్రామిక డీకార్బనైజేషన్ దిశగా భారత్ చేపడుతున్న చర్యలను యూరోపియన్ పార్లమెంట్ ప్రతినిధి బృందం అభినందించింది.

క్లీన్ టెక్నాలజీలు, సుస్థిర రవాణా, అధునాతన ఇంధన పరిష్కారాల్లో భారత్--ఈయూ సహకారాన్ని మరింత విస్తరించేందుకు తాము ఆసక్తిగా ఉన్నట్లు ప్రతినిధులు తెలిపారు.

# భారత్--జపాన్ సంయుక్త వైమానిక విన్యాసం 'వీర్ గార్డియన్ 2026' ముగింపు
## పరస్పర సమన్వయం, వ్యూహాత్మక రక్షణ భాగస్వామ్యం బలోపేతమే లక్ష్యం

**తేజస్ యుద్ధ విమానంలో ప్రయాణించిన జపాన్, భారత వైమానిక దళాధిపతులు**

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:

భారత వైమానిక దళం (IAF), జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ (JASDఫీ) సంయుక్తంగా నిర్వహించిన ద్వైపాక్షిక వైమానిక విన్యాసం 'వీర్ గార్డియన్ 2026' సెప్టెంబరు 22న జోధ్‌పూర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో ముగిసింది.

రెండు దేశాల వైమానిక దళాల మధ్య పరస్పర కార్యకలాప సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ విన్యాసం కీలక వేదికగా నిలిచింది.

ఈ విన్యాసంలో భారత వైమానిక దళం సుఖోయ్-30 ఎంకేఐ, రఫేల్, స్వదేశీ లైట్ కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ాజూూ) తేజస్ యుద్ధ విమానాలను **మోహరించింది. జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ ఎఫ్-2ఏ యుద్ధ విమానాలతో పాల్గొంది.**

**14 రోజులపాటు అధునాతన వైమానిక శిక్షణ**

14 రోజులపాటు సాగిన ఈ సంయుక్త శిక్షణలో భారత, జపాన్ వైమానిక దళాలు పలు అధునాతన వైమానిక యుద్ధ మిషన్లలో పాల్గొన్నాయి. ప్రత్యక్ష దృశ్య పరిధిలో జరిగే వైమానిక పోరాట విన్యాసాలు, పలు యుద్ధ విమానాలు సమన్వయంతో నిర్వహించే మిషన్లు ఇందులో





ప్రధానంగా ఉన్నాయి.

డిస్టింగ్విష్డ్ విజిటర్స్ డే సందర్భంగా జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ టకేహిరో మోరిటా, భారత వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ జోధ్‌పూర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇద్దరూ స్వదేశీ తేజస్ యుద్ధ విమానంలో ప్రయాణించారు.

సాంకేతిక, కార్యాచరణ అంశాలపై విస్తృత చర్చలు

ఈ విన్యాసంలో కేవలం గగనతల శిక్షణకే కాకుండా, రెండు దేశాల వైమానిక దళ సిబ్బంది మధ్య అనేక స్థాయి చర్చలు, పరస్పర అవగాహన కార్యక్రమాలు కూడా జరిగాయి.

సబ్జెక్ట్ మ్యాటర్ ఎక్స్‌పర్ట్ ఎక్స్ఛేంజ్‌లు, ఆపరేషనల్ చర్చలు, మిషన్ ప్లానింగ్ సమావేశాలు, ఇంజినీరింగ్ అంశాలు, నిర్వహణ పద్ధతులు, ఏరోస్పేస్ భద్రతకు సంబంధించిన బ్రీఫింగ్‌లు నిర్వహించారు.

దీంతో రెండు వైమానిక దళాల సిబ్బందికి పరస్పరం అనుసరిస్తున్న ఉత్తమ విధానాలు, ప్రత్యేక సామర్థ్యాలపై అవగాహన పెరిగింది. ఒకరి అనుభవాల నుంచి మరొకరు నేర్చుకునేందుకు ఈ విన్యాసం దోహదపడింది.

భారత్--జపాన్ రక్షణ బంధానికి మరింత బలం

'వీర్ గార్డియన్ 2026' విన్యాసం భారత్, జపాన్ వైమానిక దళాల మధ్య ఉన్న సుదీర్ఘ స్నేహం, వృత్తిపరమైన అనుబంధానికి నిదర్శనంగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు.

ఇలాంటి సంయుక్త విన్యాసాలు రెండు దేశాల రక్షణ రంగ సహకారాన్ని మరింత విస్తరించడంతో పాటు భారత్--జపాన్ వ్యూహాత్మక రక్షణ భాగస్వామ్యానికి మరింత లోతు తీసుకురావడానికి దోహదపడతాయని తెలిపారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా నిర్మాణాలు
## సమగ్ర ప్రణాళికతో విమానాశ్రయాల పనులు చేపట్టాలి...

**- శాఖల మధ్య సమన్వయంతోనే పనులు వేగవంతం**
**-ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,ట్రైనెట్‌న్యూస్, సెప్టెంబర్ 22:**

ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతికి ప్రతిరూపాలుగా ఉన్న కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయం, పిల్లలమర్రి దేవాలయం శిల్ప, వాస్తు కళను పరిశీలించి, అవి ప్రతిబింబించేలా నిర్మాణాలు చేపట్టాలని సీఎం సూచించారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణాలపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు నిర్మించే ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ లైన్ల మార్పు, వాగుల ప్రవాహం మార్పు, రహదారుల మళ్లింపు, బీఎస్ఎన్ఎల్ లైన్లు, తాగు నీటి సరఫరా లైన్ల మార్పు అంశాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఆయా అంశాలపై పూర్తి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. విమానాశ్రయాల కాంపౌండ్ వాల్ సమీపం నుంచి రహదారులు నిర్మించాలని, ఆ రహదారులను సమీప జిల్లా, రాష్ట్ర, జాతీయ రహదారులకు అనుసంధానం చేయాలని సూచించారు. ఏ శాఖకు



ఆ శాఖ విడివిడిగా పనులు చేపడితే, అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. విద్యుత్, ఆర్ అండ్ బీ, తాగు నీటి సరఫరా, నీటి పారుదల శాఖ అధికారులు సమావేశమై బీఎస్ఎన్ఎల్ అధికారులతో చర్చించి, ఏకకాలంలో పనులు సాగేలా చూడాలని సూచించారు. ప్రస్తుత అవసరాలనే కాకుండా భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని సమగ్ర ప్రణాళిక రూపొందించుకొని పనులు ముందుకు సాగేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులు, ఇతర నీటి ప్రవాహాలను మళ్లించాల్సి వస్తే, విమానాశ్రయాల ప్రాంగణం లేదా సమీపంలో చెరువులను నిర్మించి, అక్కడి నుంచి ప్రవాహాలను మళ్లించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. విమానాశ్రయాలకు వచ్చే, వెళ్లే రహదారులు విశాలంగా ఉండడంతో పాటు సమీపంలోని ముఖ్య రహదారులకు అనుసంధానించేలా నిర్మించాలని సీఎం ఆదేశించారు. నిర్దేశిత సమయంలో పనులు పూర్తయ్యేందుకు పూర్తి

ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలతో పాటు ఢిల్లీ తెలంగాణ భవన్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి నిర్మాణంలోనూ తెలంగాణ సంస్కృతి, శిల్ప, వాస్తు కళలకు పెద్దపీట వేయాలని ఆదేశించారు. పలు ఆకృతుల్లో మార్పులను సీఎం సూచించారు. సమీక్షలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, విద్యుత్ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక శాఖ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి గంగాధర్, పవర్ గ్రిడ్ ఈడీ డొమన్ యాదవ్, టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఎయిర్ కమోడొర్ రాహుల్ శుక్లా, ఏవియేషన్ డైరెక్టర్ భరత్ రెడ్డి, స్థపతి ఈమని శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం రాంగోపాల్ పేట డివిజన్ లో ద్విచక్ర వాహనంపై తిరుగుతూ సుడిగాలి పర్యటన చేశారు.






హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబర్,22.
గణేష్ నవరాత్రుల సందర్భంగా డివిజన్ లోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణ నాధులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ముందుగా జీరా గార్డెన్ లో శ్రీ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, బాపనింటి ఎల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణ నాధులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం హైదర్ బస్తీ, ఓల్డ్ బోయిగూడ లో శ్రీ చక్ర వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఓల్డ్ గ్యాస్ మండి లో ఓల్డ్ మేకల బండ అసోసియేషన్ ఆధ్వర్యంలో, పాన్ బజార్ లో సత్కార్య సేవ అసోసియేషన్ ఆధ్వర్యంలో, సుభాష్ రోడ్డులో విగ్న హర టీమ్, కుమ్మరి బస్తీ లో మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో, రంగ్రేజ్ బజార్ లో స్నేహిత వ్యాయామశాల, జనరల్ బజార్ లో తెలంగాణ మరాఠా అసోసియేషన్ ఆధ్వర్యంలో, కళాసిగూడా లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు, అనూప్, పార్క్ లైన్ లో గణపతి సేవా మండల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. పార్క్ లైన్ లో గణపతి సేవా మండల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో పూజల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు గద ను బహుకరించారు. అదేవిధంగా హైదర్ బస్తీ లో ద్వారకా ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడి కి పూజల అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పంపిణీ చేశారు. చుట్టాల బస్తీ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడిని, నల్లగుట్ట జే లైన్ లో బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, మహావీర్ యూత్ అసోసియేషన్, భ్రమరాంబ ఆలయం వద్ద మోరియా ఫ్రెండ్స్ అసోసియేషన్, ఎఫ్ లైన్ లో టీమ్ భజరంగ్ ఆధ్వర్యంలో, నల్లగుట్ట మార్కెట్ లో ఖన్నా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణ నాధులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, కోటేశ్వర్ గౌడ్, కొండాపురం మహేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, ఆంజనేయులు, సతీష్, టీనా, గణేష్, అరుణ్ భట్, చంద్ర ప్రకాష్, జనార్దన్, ఆనంద్ పాటిల్, నర్సింగ్, విఠల్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి, సాగునీటి ప్రాజెక్టుల అనుమతుల సరళీకరణకు ఎన్‌హెచ్ఏఐ--ఎస్ఎస్ఎన్ఎన్ఎల్ ఒప్పందం

**గుజరాత్‌లో రహదారులు, కాలువలు, పైప్‌లైన్ క్రాసింగ్‌లకు వేగవంతమైన అనుమతులు**
**శాఖల మధ్య సమన్వయం పెంపు, ప్రాజెక్టుల సకాల అమలే లక్ష్యం**



న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:
గుజరాత్‌లో జాతీయ రహదారులు, కాలువలు, పైప్‌లైన్ క్రాసింగ్‌లకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను సరళీకరించి, నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేసే విధంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI), సర్దార్ సరోవర్ నర్మదా నిగమ్ లిమిటెడ్ (ఞూచీచీూ) మధ్య అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదిరింది.
వివిధ సంస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయడం ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశం. జాతీయ రహదారి, సాగునీటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులను త్వరగా మంజూరు చేయడం, శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం, ప్రాజెక్టుల అమలు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగేలా చూడడం లక్ష్యంగా ఈ ఒప్పందం రూపొందించారు.
గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఎన్‌హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి, ఎస్ఎస్ఎన్ఎన్ఎల్ చీఫ్ ఇంజనీర్ (క్యూసీ, టెక్నికల్ అండ్ సీపీసీ) ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎన్ఎన్ఎల్ డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
ఫీజులు, ఛార్జీలకు పరస్పర మినహాయింపు
ఈ ఒప్పందంలోని ముఖ్యమైన అంశాల్లో ఒకటి జాతీయ రహదారులు, కాలువలు, పైప్‌లైన్ క్రాసింగ్‌లకు సంబంధించి ఎన్‌హెచ్ఏఐ, ఎస్ఎస్ఎన్ఎన్ఎల్ పరస్పరం వివిధ రకాల ఫీజులు, ఛార్జీలు, ఇతర లెవీలను మినహాయించడం.
దీని వల్ల ప్రాజెక్టుల వ్యయం తగ్గడంతో పాటు అనవసరమైన పరిపాలనా, ప్రక్రియాపరమైన అడ్డంకులు తొలగే అవకాశం ఉంది. ప్రజాధనాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించి మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగాన్ని పెంచేందుకు ఈ చర్య తోడ్పడనుంది.
ముందస్తు సమాచారంతో మెరుగైన ప్రణాళిక
ప్రాజెక్టులకు సంబంధించిన సమాచారాన్ని ప్రారంభ దశలోనే పరస్పరం పంచుకోవడం, ప్రమాణీకరించిన ఇంజినీరింగ్ విధానాలను అనుసరించడం, క్రాసింగ్ నిర్మాణాల నిర్మాణం, నిర్వహణకు సంబంధించి బాధ్యతలను స్పష్టంగా నిర్వచించడం వంటి అంశాలకు కూడా ఈ ఒప్పందంలో ప్రాధాన్యం ఇచ్చారు.
ఈ చర్యల వల్ల ప్రాజెక్టుల ప్రణాళిక మరింత మెరుగుపడటంతో పాటు నిర్మాణ నాణ్యత, నిర్వహణ సామర్థ్యానికి సంబంధించిన ఉన్నత ప్రమాణాలను పాటించడం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు.
సమగ్ర మౌలిక సదుపాయాల ప్రణాళికకు కీలక ముందడుగు
గుజరాత్‌లో సమగ్ర మౌలిక సదుపాయాల ప్రణాళికను ప్రోత్సహించడంలో ఈ అవగాహన ఒప్పందం కీలక మైలురాయిగా నిలవనుంది. ఎన్‌హెచ్ఏఐ, ఎస్ఎస్ఎన్ఎన్ఎల్ మధ్య మరింత సమన్వయం పెరగడంతో జాతీయ రహదారులు, సాగునీటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలు వేగవంతమవుతుందని భావిస్తున్నారు.
అదేవిధంగా ప్రాజెక్టుల అమలు సామర్థ్యం పెరగడంతో పాటు పూర్తి చేయాల్సిన కాలపరిమితులు తగ్గడం, ప్రాజెక్టులపై పడే మొత్తం ఆర్థిక భారం తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు.
వేగవంతమైన అనుమతులకు మార్గం సుగమం చేయడం, శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలన్న ఎన్‌హెచ్ఏఐ లక్ష్యానికి ఈ ఒప్పందం మరింత బలం చేకూరుస్తుందని అధికారులు తెలిపారు. ఈ చర్యలు రవాణా అనుసంధానాన్ని మెరుగుపరచడమే కాకుండా ఆర్థిక వృద్ధికి కూడా దోహదపడతాయని పేర్కొన్నారు.

## రిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:
ఆదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్‌లోని స్పెషల్ నియోనాటల్ కేర్ యూనిట్(సీఎన్సీయూ )లో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించారు.
అగ్ని ప్రమాదం అనంతరం చేపట్టిన రెస్క్యూ, రిలీఫ్ చర్యలను మంత్రి పరిశీలించారు. ఎస్ఎన్సీయూలో చికిత్స పొందుతున్న శిశువులను సురక్షితంగా ఇతర వార్డులకు తరలించిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న శిశువులు, పిల్లల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు. శిశువులు, పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం మానిటర్ చేయాలని వైద్యులను మంత్రి ఆదేశించారు. పిల్లల కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. హాస్పిటల్‌లో ఫైర్ సేఫ్టీ, ఎమర్జెన్సీ సమయంలో తీసుకున్న చర్యలపై అధికారులతో మంత్రి సమీక్ష చేస్తున్నారు. సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, ఇతర అధికారులు ఉన్నారు.

## ‘ఆదర్శ కుటుంబం AK47’ విడుదల తేదీ వాయిదా.. అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్!



విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపొందుతోన్న భారీ వినోదాత్మక చిత్రం ‘ఆదర్శ కుటుంబం --ాూఖ47’ విడుదల తేదీ మారింది. తొలుత ప్రకటించిన తేదీ కంటే వారం ఆలస్యంగా, ఈ చిత్రాన్ని అక్టోబర్ 9, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.
ప్రేక్షకులకు సంపూర్ణ వినోదానుభూతిని అందించాలనే ఉద్దేశంతో చిత్ర విడుదలను వారం రోజుల పాటు వాయిదా వేయాలని చిత్ర బృందం నిర్ణయించింది.
ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. మధ్యతరగతి కుటుంబ నేపథ్యంలో వెంకటేష్ పాత్రను పరిచయం చేస్తూ.. హాస్యం, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలతో టీజర్ ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలో సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది.
త్రివిక్రమ్ శ్రీనివాస్ రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, సత్య, బ్రహ్మాజీ, వెన్నెల కిశోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.
హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తమన్ ఎస్ సంగీతం అందిస్తున్నారు.
వినోదం, కుటుంబ భావోద్వేగాల సమ్మేళనంగా తెరకెక్కుతున్న ‘ఆదర్శ కుటుంబం --ాూఖ47’ అక్టోబర్ 9, 2026న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## భారత్--ఈయూ భాగస్వామ్యంతో ఏఐ, క్వాంటమ్, సెమీకండక్టర్ల రంగాల్లో కొత్త అవకాశాలు
## కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో యూరోపియన్ పార్లమెంట్ ప్రతినిధి బృందం భేటీ




భారత్--ఈయూ ఎఫ్‌టీఏ సమర్థవంతమైన అమలు, సైన్స్--టెక్నాలజీ సహకారంపై విస్తృత చర్చలు
వాతావరణ మార్పులు, క్లీన్ అండ్ గ్రీన్ టెక్నాలజీస్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో సహకారం మరింత బలోపేతం చేయాలి: జితేంద్ర సింగ్
న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:
భారత్--యూరోపియన్ యూనియన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు కృత్రిమ మేధస్సు (ఏఐ), క్వాంటమ్ టెక్నాలజీలు, సెమీకండక్టర్లు, అత్యాధునిక పరిశోధన, క్లీన్ అండ్ గ్రీన్ టెక్నాలజీల రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.
యూరోపియన్ పార్లమెంట్‌కు చెందిన పరిశ్రమలు, పరిశోధన, ఇంధన వ్యవహారాల కమిటీ (ITRE) ప్రతినిధి బృందం మంగళవారం డాక్టర్ జితేంద్ర సింగ్‌ను కలిసింది. ఏంజెలికా వింజిగ్ నేతృత్వంలోని ఈ బృందం భారత్--ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఖీూా)ను సమర్థవంతంగా అమలు చేయడం, శాస్త్ర సాంకేతిక రంగాలు, పరిశోధన, కీలకమైన మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల్లో సహకారాన్ని మరింత పెంచడంపై విస్తృతంగా చర్చించింది.
భారత్--ఈయూ వ్యూహాత్మక భాగస్వామ్యంలో శాస్త్రం, పరిశోధన కీలక భాగాలుగా కొనసాగుతాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. పరస్పర ప్రాధాన్యత కలిగిన రంగాల్లో రెండు పక్షాల మధ్య మరింత సన్నిహిత సహకారం కోసం విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు.
యూరోపియన్ పార్లమెంట్ ప్రతినిధి బృందంలో ఆస్ట్రియాకు చెందిన ఏంజెలికా వింజిగ్, రాఫెలే స్టాంకనెల్లీ, నెదర్లాండ్స్‌కు చెందిన మహమ్మద్ చాహిమ్, స్పెయిన్‌కు చెందిన రౌల్ డి లా హోజ్ క్వింటానో, నికోలాస్ గోంజాలెజ్ కాసారెస్, డెన్మార్క్‌కు చెందిన మోర్టెన్ లెక్కెగార్డ్, ఎస్టోనియాకు చెందిన జ్యూరి రాటాస్, లిథువేనియాకు చెందిన విర్జినియస్ సింకెవిసియస్ తదితరులు పాల్గొన్నారు.
భారత ప్రతినిధి బృందానికి డాక్టర్ జితేంద్ర సింగ్ నాయకత్వం వహించగా, అంతరిక్ష విభాగానికి చెందిన డాక్టర్ రాజీవ్ జైస్వాల్, శాస్త్ర సాంకేతిక శాఖకు చెందిన డాక్టర్ నిషా మెందిరట్టా, డాక్టర్ ప్రవీణ్‌కుమార్ సోమసుందరం, బయోటెక్నాలజీ విభాగానికి చెందిన డాక్టర్ ధనంజయ్ తివారీ, సీఎస్ఐఆర్‌కు చెందిన డాక్టర్ ప్రభాసిస్ బంద్యోపాధ్యాయ్, అణుశక్తి విభాగానికి చెందిన డాక్టర్ అనిల్ చౌహాన్, శాస్త్ర సాంకేతిక శాఖకు చెందిన డాక్టర్ ఏక్తా కపూర్, విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన నిధి చౌధరి పాల్గొన్నారు.
ప్రతినిధి బృందం తరపున ఏంజెలికా వింజిగ్ మాట్లాడుతూ, యూరోపియన్ యూనియన్‌కు భారత్ కీలక వ్యూహాత్మక భాగస్వామి అని పేర్కొన్నారు. భారత పారిశ్రామిక, సాంకేతిక విధానాలను మరింత లోతుగా అర్థం చేసుకోవడంతో పాటు భవిష్యత్ సహకార రంగాలను గుర్తించడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పారిశ్రామిక పోటీతత్వాన్ని పెంచడం, కీలక సరఫరా గొలుసులను సురక్షితంగా, స్థిరంగా తీర్చిదిద్దడం, హరిత మరియు డిజిటల్ మార్పులను వేగవంతం చేయడం రెండు పక్షాల ఉమ్మడి ప్రయోజనాలుగా పేర్కొన్నారు.
ఎఫ్‌టీఏతో వ్యాపారాలకు కొత్త అవకాశాలు
భారత్--ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా, సమర్థవంతంగా అమలు చేయడం రెండు పక్షాల ఉమ్మడి ప్రాధాన్యతగా ఉండాలని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఈ ఒప్పందంపై త్వరితగతిన సంతకాలు చేసి, ఆమోదించే ప్రక్రియకు యూరోపియన్ పార్లమెంట్ మద్దతు కొనసాగుతుందని భారత్ ఆశిస్తున్నట్లు తెలిపారు.
ఎఫ్‌టీఏ అమలులోకి వస్తే వ్యాపార సంస్థలు, వినియోగదారులు, నైపుణ్యవంతులైన వృత్తి నిపుణులకు కొత్త అవకాశాలు లభిస్తాయని చెప్పారు. భారత్--ఈయూ బహుముఖ వ్యూహాత్మక సంబంధాలకు ఇది మరింత ఊతమిస్తుందని పేర్కొన్నారు.
‘వికసిత భారత్--2047’లో పరిశోధనకు కీలక స్థానం
‘వికసిత భారత్--2047’ లక్ష్య సాధనలో పరిశోధన, ఆవిష్కరణలకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. అధిక ప్రభావం కలిగించే పరిశోధన, పరిశోధన ఫలితాలను సాంకేతికతలు, ఉత్పత్తులుగా మార్చడం, పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.
అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ాూచీ=ఖీ)తో పాటు 10 బిలియన్ యూరోల విలువైన రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ (=ఔ×) కార్యక్రమాన్ని ఆయన ప్రస్తావించారు. అధిక ప్రమాదం ఉన్నప్పటికీ భారీ ఫలితాలను అందించే పరిశోధనలను ప్రోత్సహించడం, డీప్‌టెక్ స్టార్టప్‌లను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమాల లక్ష్యమని వివరించారు.
ఏఐ నుంచి 6జీ వరకు సహకారానికి అవకాశం
కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ టెక్నాలజీలు, అధునాతన పదార్థాలు, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్లు, హై-పర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, 6జీ సహా తదుపరి తరం టెలికమ్యూనికేషన్ రంగాల్లో భారత్--ఈయూ సహకారాన్ని మరింత విస్తరించాలని డాక్టర్ జితేంద్ర సింగ్ కోరారు.
క్వాంటమ్ టెక్నాలజీలలో పరిశోధన, అనువర్తనాలు, నైపుణ్యాభివృద్ధి, విస్తృత క్వాంటమ్ ఎకోసిస్టమ్ నిర్మాణానికి రెండు పక్షాల మధ్య పెద్దఎత్తున సహకారం సాధ్యమని తెలిపారు.
కృత్రిమ మేధస్సు రంగంలో ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, శాస్త్రీయ పరిశోధన వంటి విభాగాల్లో ఏఐ అనువర్తనాలను అభివృద్ధి చేయడంపై భారత్ ఆసక్తి చూపుతోందని, అదే సమయంలో బాధ్యతాయుతమైన, విశ్వసనీయమైన ఏఐ వినియోగానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు.
సెమీకండక్టర్ల రంగంలో పరస్పర భాగస్వామ్యం
భారత్‌లో వేగంగా విస్తరిస్తున్న సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ ఎకోసిస్టమ్‌తో పాటు, సురక్షితమైన, స్థిరమైన సెమీకండక్టర్ సరఫరా గొలుసులను అభివృద్ధి చేయాలన్న యూరోపియన్ యూనియన్ లక్ష్యాలు రెండు పక్షాలకు కొత్త అవకాశాలను అందిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు.
భారత్ చేపడుతున్న సెమీకండక్టర్ కార్యక్రమాలు, ఈయూ చిప్స్ ఫ్రేమ్‌వర్క్ మధ్య పరిశోధన, ఆవిష్కరణ, పెట్టుబడులు, ఎకోసిస్టమ్ అభివృద్ధి రంగాల్లో సమన్వయ అవకాశాలను పరిశీలించవచ్చని తెలిపారు.
క్లీన్, గ్రీన్ టెక్నాలజీలపై మరింత దృష్టి
వాతావరణ మార్పులు, పర్యావరణ సవాళ్ల పరిష్కారంతో పాటు క్లీన్ అండ్ గ్రీన్ టెక్నాలజీలపై భారత్--ఈయూ పరిశోధన సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని డాక్టర్ జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు.
భారత్--ఈయూ ట్రేడ్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ (TTC) పరిధిలో ఇప్పటికే పలు కీలక క్లీన్, గ్రీన్ టెక్నాలజీ కార్యక్రమాల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు తెలిపారు.
వ్యర్థాల నుంచి హైడ్రోజన్ ఉత్పత్తి, సముద్ర కాలుష్య నియంత్రణ, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల రీసైక్లింగ్ వంటి రంగాల్లో సంయుక్త పరిశోధనకు మద్దతుగా నాలుగేళ్లలో 60 మిలియన్ యూరోల సంయుక్త పెట్టుబడి చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.
శాస్త్రం, సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణలు భారత్--ఈయూ మధ్య విస్తరిస్తున్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి కీలక స్తంభాలుగా కొనసాగుతాయని డాక్టర్ జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు.

## ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం
## ఆధారాలు, పరిశోధన, ఆవిష్కరణలు, సమాజ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

ఆయుర్వేద దినోత్సవంలో సేఫ్టీ డోసియర్లు, మార్గదర్శకాలు, నివేదికలు, CCRAS--AGNI వెబ్ పోర్టల్ ఆవిష్కరణ
ఆయుష్ సేవల రంగంపై తొలి నివేదిక విడుదల
న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:
కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 11వ ఆయుర్వేద దినోత్సవం రేపు నాగ్‌పూర్‌లో “ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం” అనే ఇతివృత్తంతో నిర్వహించనున్నారు. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఆయుర్వేద సంస్థలు, వైద్య నిపుణులు, వివిధ భాగస్వాములు ఈ వేడుకల్లో పాల్గొననున్నారు.
నాగ్‌పూర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి కార్యక్రమంలో లి“ఆయుష్ సర్వీసెస్ సెక్టార్”లిపై తొలిసారిగా రూపొందించిన నివేదికను విడుదల చేయనున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం రీసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (RIS) రూపొందించిన ఈ నివేదికలో ఆయుష్ సేవల రంగంపై సమగ్ర అంచనా పొందుపరచనున్నారు.
గోక్షుర, చంద్రసూరపై సేఫ్టీ డోసియర్లు
ఈ సందర్భంగా గోక్షుర (Tribulus terrestris), చంద్రసూర (ాావజూఱఎఱబఎ య్‌ఱజబఎ) ఔషధ మొక్కలకు సంబంధించిన సేఫ్టీ డోసియర్లను విడుదల చేయనున్నారు. అలాగే చర్మ సంబంధిత వ్యాధులపై లిస్టాండర్డ్ ట్రీట్‌మెంట్ గైడ్‌లైన్స్ (ూ+ం)లిను కూడా ఆవిష్కరించనున్నారు.
ఆయుర్వేద రంగంలో శాస్త్రీయ ఆధారాలు, పరిశోధన, ఆవిష్కరణలను బలోపేతం చేయడంతో పాటు సమాజ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో పలు ఇతర కార్యక్రమాలు, ప్రచురణలను కూడా ప్రారంభించనున్నారు.
‘ఆయుష్ విజన్ 2030’ నివేదిక ఆవిష్కరణ
“సాంప్రదాయ జ్ఞానం నుంచి ప్రపంచ నాయకత్వం వరకు: ఆయుష్ విజన్ 2030” నివేదికను కూడా ఈ కార్యక్రమంలో విడుదల చేయనున్నారు. భారత్‌లో ఆయుష్‌కు సంబంధించిన ఆవిష్కరణల స్థితిగతుల నివేదికను కూడా ప్రజల ముందుకు తీసుకురానున్నారు.
అదేవిధంగా CCRAS--AGNI (సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్ -- ఆయుర్వేద జ్ఞాన్ నైపుణ్య ఇనిషియేటివ్) అసెస్‌మెంట్ స్కేల్ వెబ్ పోర్టల్ను ప్రారంభించనున్నారు.
ఆయుర్వేదం--2047 దిశగా శాస్త్రీయ చర్చలు
కార్యక్రమంలో రెండు ప్రధాన శాస్త్రీయ సెషన్లు నిర్వహించనున్నారు.
మొదటి సెషన్‌కు “శాశ్వతం నుంచి విశ్వాసం వరకు -- ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం మరియు 2047 దిశగా ప్రయాణం” అనే అంశాన్ని నిర్ణయించారు.
రెండో సెషన్‌లో “2027 నాటికి అసంక్రమిత వ్యాధుల (చీజణం) భారాన్ని తగ్గించేందుకు సమగ్ర చికిత్సా విధానాల అవసరం” అనే అంశంపై నిపుణులు చర్చించనున్నారు.
జ్ఞాన మార్పిడికి వేదిక
కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, వివిధ కౌన్సిళ్ల ప్రతినిధులు, ఆయుష్ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.
ఆయుర్వేద రంగంలోని వివిధ భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకువచ్చి జ్ఞాన మార్పిడి, అనుభవాల పంచుకోలు, విస్తృత సహకారానికి ఈ కార్యక్రమం అవకాశం కల్పించనుంది.
11వ ఆయుర్వేద దినోత్సవం ద్వారా ఆయుర్వేదాన్ని మరింత బలోపేతం చేయడంలో శాస్త్రీయ ఆధారాలు, పరిశోధన, ఆవిష్కరణలు ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా ప్రస్తావించనున్నారు. దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా జరిగే ఈ వేడుకలు “ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం” అనే సందేశాన్ని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నాయి.

## జాతీయ చలనచిత్ర అవార్డుల కోసం ఉత్తమ పర్యాటక ప్రాంతాలను ప్రతిపాదించండి: రాష్ట్రాలకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఆహ్వానం

ఢిల్లీ, సెప్టెంబర్ 22, 2026:
దేశంలోని అత్యుత్తమ పర్యాటక ప్రాంతాలకు జాతీయ స్థాయి కార్యక్రమాలను తీసుకెళ్లాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దృక్పథం స్ఫూర్తితో జాతీయ చలనచిత్ర అవార్డుల కార్యక్రమాలను దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

మీడియాతో మాట్లాడుతూ అశ్విని వైష్ణవ్, "గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి స్ఫూర్తితో జాతీయ చలనచిత్ర అవార్డులను దేశంలోని అత్యుత్తమ పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్తున్నాం" అని చెప్పారు.

ఏక్తా నగర్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ పర్యాటక ప్రాంతంగా మారిందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం అక్కడ ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందన్నారు.

ఇలాంటి ప్రఖ్యాత పర్యాటక ప్రాంతాన్ని భారత రాష్ట్రపతితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న భారతీయ చలనచిత్ర రంగ ప్రముఖులు సందర్శించడం వల్ల ఆ ప్రాంతం గురించి మరింత మంది తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందని, ప్రత్యక్షంగా సందర్శించి అనుభవించే ఆసక్తి కూడా పెరుగుతుందని తెలిపారు.

జాతీయ చలనచిత్ర అవార్డులను కేవలం కాన్ఫరెన్స్ హాళ్లకు పరిమితం చేయకుండా ప్రజలకు మరింత చేరువ చేయడం, అదే సమయంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం తమ లక్ష్యమని మంత్రి వివరించారు.

జాతీయ చలనచిత్ర అవార్డుల నిర్వహణకు తమ రాష్ట్రాల్లోని అత్యుత్తమ పర్యాటక ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని అన్ని రాష్ట్రాలను అశ్విని వైష్ణవ్ ఆహ్వానించారు.

రాష్ట్రాలు సమర్పించే ప్రతిపాదనల్లో అత్యుత్తమ



సదుపాయాలతో పాటు, ప్రతిపాదిత పర్యాటక ప్రాంతం 360 డిగ్రీల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక కూడా ఉండాలని ఆయన సూచించారు.

ఎంపికైన రాష్ట్రం ప్రతిపాదించిన పర్యాటక ప్రాంతంలో తదుపరి జాతీయ చలనచిత్ర అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో భారత్ జీ20 సమావేశాలకు ఆతిథ్యం ఇచ్చిన సందర్భాన్ని మంత్రి గుర్తుచేశారు. అప్పుడు జీ20 కార్యక్రమాలను దేశంలోని వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లి, అనేక రాష్ట్రాల్లో నిర్వహించారని తెలిపారు.

అదే విధంగా సినిమా రంగం, పర్యాటక రంగాన్ని ఎలా అనుసంధానించవచ్చనే విస్తృత ఆలోచనలో భాగంగానే జాతీయ చలనచిత్ర అవార్డులను కూడా దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు.

సినిమా, పర్యాటక రంగాలను ఒకే వేదికపైకి తీసుకురావడం వల్ల సంబంధిత పర్యాటక ప్రాంతానికి ప్రయోజనం కలుగుతుందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. అదే సమయంలో జాతీయ చలనచిత్ర అవార్డులు కాన్ఫరెన్స్ హాళ్లకే పరిమితం కాకుండా దేశంలోని వాస్తవ పర్యాటక ప్రదేశాలకు చేరుకుని ప్రజలకు మరింత దగ్గరవుతాయని ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యారు– ఎంపీ ఈటెల రాజేందర్



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:
కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యారని, ప్రజలను డైవర్ట్ చేస్తున్నారని ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శించారు. రాజకీయ డ్రామాలు ఆపండని, మిమ్మల్ని చూసి ప్రజలు అసహించుకుంటున్నారని మండిపడ్డారు. పంటలు ఎండడం చూస్తుంటే పల్లె పల్లెల పల్లెర్లు మొలిచాయని అనే పాట గుర్తుకు వస్తుందన్నారు. ?ఈ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుంది,
పోయేకాలం వచ్చిందని ఎద్దేవా చేశారు. గోదావరిలో నీళు పారుతున్నప్పుడు ఎత్తి పోయకుండా కాంగ్రెస్ తెచ్చిన కరువు ఇది అని ఎంపీ అన్నారు. ఒకపక్క నీళ్లు లేక మరోపక్క కరెంటు కోతలతో పంటలు ఎండుతుంటే.. రోమ్ నగరం తగలబడుతుంటే పిడేలు వహించినట్లు ఉందని
రేవంత్ రెడ్డి వ్యవహారం అన్నారు. జూరాల నీళ్లు ఇవ్వాలని వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.
ప్రతిపక్ష నేతలను నిర్బంధించడం ఆపి రైతులకు నీళ్లు, కరెంటు ఇవ్వాలని ఎంపీ ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు.

## నిమ్స్ అదనపు సూపరింటెండెంట్ డా. నోరి లక్ష్మీ భాస్కర్ ఇంట్లోఏసీబీ సోదాలు



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:
హైదరాబాద్‌లోని నివాసంతో పాటు సంబంధిత ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఆస్తులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలపై అధికారులకు ఆరా
ఆరా తీస్తున్నారు. సోదాలు పూర్తయిన తర్వాత అధికారికంగా వివరాలు వెల్లడించే అవకాశం ఉంది.

నిమ్స్ ఆసుపత్రిలో గత ఐదేళ్లుగా డిప్యూటీ/అడిషనల్ సూపరింటెండెంట్‌గా కొనసాగుతున్న డాక్టర్ లక్ష్మీ భాస్కర్ పాత వివాదాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ఆయన గత 20 ఏళ్లుగా నిమ్స్ సంస్థలోనే వివిధ హోదాల్లో సేవలు అందిస్తున్నారు. అయితే, గతంలో (2025లో) రాజమండ్రికి చెందిన ఒక వైద్యుడితో జరిగిన దాదాపు రూ. 2 కోట్ల భూ వివాదం కేసు ఆయనను చుట్టుముట్టింది.

ఈ వ్యవహారంలో చీటింగ్ మరియు బెదిరింపులకు పాల్పడినట్లు డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌పై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో అప్పట్లో కేసు కూడా నమోదైంది. సుదీర్ఘ కాలంగా ప్రతిష్టాత్మక వైద్య సంస్థలో కీలక బాధ్యతల్లో ఉన్న అధికారిపై ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు రావడం అప్పట్లో సంచలనం సృష్టించింది. రూ. 2.7 కోట్ల భూ వివాదం (2025): బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఒక ప్లాట్
తక్కువ ధరకే ఇప్పిస్తామని రాజమండ్రికి చెందిన డాక్టర్ వి. శ్రీరాములును నమ్మించి రూ. 2.7 కోట్లు వసూలు చేశారు. రిజిస్ట్రేషన్ రద్దు కావడంతో డబ్బులు తిరిగి అడిగిన బాధితుడిని బెదిరించినందుకు కోర్టు ఆదేశాల ప్రకారం బంజారాహిల్స్ పోలీసులు
చీటింగ్, క్రిమినల్ కాన్స్పిరసీ కేసులు నమోదు చేశారు.

కోవిడ్ బెడ్ల అక్రమాలు (2021): కరోనా సెకండ్ వేవ్ సమయంలో నిమ్స్‌లో ఒక రోగికి బెడ్ ఇప్పించేందుకు 'ప్రశాంత్' అనే దళారీ ద్వారా రూ. 1 లక్ష వసూలు చేశారనే ఆరోపణలు వచ్చాయి. అంతర్గత విచారణలో లక్ష్మీ భాస్కర్ సిఫార్సు తోనే ఆ అడ్మిషన్ జరిగినట్లు తేలింది.

నాంపల్లి కోర్టు పాత కేసులు (2018--2019): కొన్ని ప్రైవేట్ ఆర్థిక లావాదేవీల వివాదాల్లో
ఈయనపై నాంపల్లి కోర్టులో సెక్షన్ 420 (చీటింగ్), 406 (నమ్మకద్రోహం) కింద కేసులు
నమోదయ్యాయి. వీటిపై ఆయన హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు.

## అప్రమత్తంగా ఉండాలి -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:
హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు.

హైదరాబాద్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హైడ్రా, పోలీసు కమిషనర్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రధాన రహదారులు, జంక్షన్లు, కాలనీల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో వెంటనే సిబ్బంది, యంత్రాలను రంగంలోకి దించాలని చెప్పారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని, ట్రాఫిక్ నిలిచిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నాలాలు, డ్రైనేజీల్లో నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని చెప్పారు.

అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని, కంట్రోల్ రూమ్‌లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

## బ్రిక్స్ 2026 న్యూఢిల్లీ డిక్లరేషన్: భారతీయ వ్యాపారాలు, నిపుణులకు కొత్త అవకాశాలు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:
బ్రిక్స్ 2026 న్యూఢిల్లీ డిక్లరేషన్ వ్యాపారాలు, మార్కెట్లు, కార్పొరేట్ పాలన రంగాల్లో పనిచేసే నిపుణులపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశముందని భావిస్తున్నారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల పోటీతత్వం, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వాతావరణ ఆర్థిక సహాయం, సమ్మిళిత వృద్ధి, సుస్థిర అభివృద్ధి అంశాలకు ఈ డిక్లరేషన్‌లో ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు.

పత్రంలోని వివరాల ప్రకారం, బ్రిక్స్ డిక్లరేషన్లు సంప్రదాయంగా సభ్య దేశాల ఏకాభిప్రాయంతో ఆమోదించబడుతున్నాయి. 140 పేరాగ్రాఫ్‌లతో రూపొందించిన న్యూఢిల్లీ 2026 డిక్లరేషన్‌ను బ్రిక్స్ చరిత్రలోనే అత్యంత విస్తృతమైన డిక్లరేషన్‌గా పేర్కొన్నారు. అంతేకాకుండా జూ+ --- పర్యావరణ, సామాజిక, పాలన చట్రాన్ని ప్రధాన అజెండాలో కేంద్రంగా ఉంచిన తొలి కీలక బ్రిక్స్ పత్రంగా ఇది నిలిచింది.

డిక్లరేషన్‌లో మరో ముఖ్యాంశంగా భారత్ ప్రవేశపెట్టిన 'బ్రిక్స్ కంటిన్యూటీ అండ్ ఇంప్లిమెంటేషన్ మెకానిజం' నిలిచింది. డిక్లరేషన్‌లో సభ్య దేశాలు చేసిన హామీలు, నిర్ణయాలను అమలు చేయగల విధానాలుగా మార్చేందుకు ఈ వ్యవస్థ దోహదపడేలా రూపొందించారు.

వ్యాపారాలకు కొత్త ఆర్థిక వ్యవస్థ

ప్రపంచ విలువ గొలుసుల్లో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు మరింత విస్తృతమైన, సమానమైన భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరాన్ని డిక్లరేషన్ స్పష్టం చేసింది. దీనివల్ల భారతీయ కంపెనీలకు తయారీ, సాంకేతికత, సేవలు, అంతర్జాతీయ సరఫరా గొలుసుల రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడే అవకాశం ఉంది.

స్థిరమైన సరఫరా, విలువ గొలుసులు, పరస్పరం అనుసంధానించగల ప్రమాణాలపై పెట్టిన దృష్టితో భారతీయ వ్యాపార సంస్థలు భవిష్యత్తులో పన్నులు, కస్టమ్స్, పోటీ చట్టాలు, మేధో సంపత్తి హక్కులు, వివాద పరిష్కారం వంటి అంశాల్లో ఉమ్మడి ప్రమాణాలు, వ్యవస్థల పరిధిలో మరింతగా పనిచేయాల్సి రావచ్చు.

ఎంఎస్ఎంఈ రంగానికి డిక్లరేషన్‌లో ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. ఆర్థిక సహాయం, డిజిటలైజేషన్, పారిశ్రామిక సామర్థ్యాల పెంపు, వాణిజ్య సులభతరం వంటి అంశాలకు సంబంధించిన కట్టుబాట్లు చిన్న, మధ్యతరహా



సంస్థలకు కొత్త వ్యాపార అవకాశాలను తెరవవచ్చని భావిస్తున్నారు.

సాంకేతికత, సైబర్ భద్రతపై దృష్టి

డిక్లరేషన్‌లో పేర్కొన్న సాంకేతిక అజెండాలో కృత్రిమ మేధస్సు (ఊ×), ఇండస్ట్రీ 4.0, రోబోటిక్స్, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, శాస్త్రీయ పరిశోధన, సైబర్ సెక్యూరిటీ వంటి కీలక రంగాలు ఉన్నాయి.

హైస్పీడ్ బ్రిక్స్ కేబుల్ నెట్‌వర్క్‌లు, ఆర్థిక రంగంలో సమన్వయంతో కూడిన సైబర్ రెసిలియన్స్ కార్యక్రమాలు సహా ఉమ్మడి డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిని కూడా ఇందులో ప్రస్తావించారు.

భారతీయ కార్పొరేట్ సంస్థల దృష్టిలో దేశాల మధ్య డేటా ప్రవాహాలు, డిజిటల్ కార్యకలాపాల భద్రత, సైబర్ ఘటనల నిర్వహణ వంటి అంశాలు కంపెనీల బోర్డు స్థాయిలో మరింత ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం ఉంది.

సుస్థిరత, వాతావరణ ఆర్థిక సహాయం

వాతావరణ మార్పులకు సంబంధించిన అంశాలకు డిక్లరేషన్‌లో ప్రముఖ స్థానం కల్పించారు. ఇందులో బ్రిక్స్ కార్బన్ మార్కెట్స్ పార్ట్‌నర్‌షిప్, పునరుత్పాదక ఇంధన సహకారం, హైడ్రోజన్ ఎకోసిస్టమ్స్, కీలక ఖనిజాలు, సర్క్యులర్ ఎకానమీ విధానాలు, వాతావరణ మార్పులను తట్టుకునే మౌలిక సదుపాయాలు వంటి అంశాలు ఉన్నాయి.

దీంతో ఇంధనం, తయారీ, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఫైనాన్స్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న భారతీయ కంపెనీలు భవిష్యత్తులో కార్బన్ మార్కెట్లలో భాగస్వామ్యం, గ్రీన్ ఫైనాన్స్ వెల్లడింపులు, వాతావరణ ప్రమాదాల నివేదికలు, రంగాల వారీ సుస్థిరత ప్రమాణాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఏర్పడవచ్చు.

సమ్మిళిత వృద్ధి, నైతిక పాలన

ప్రజలను కేంద్రంగా చేసుకున్న సమ్మిళిత అభివృద్ధికి కూడా డిక్లరేషన్ ప్రాధాన్యం ఇచ్చింది. సమానాభివృద్ధికి కంపెనీలు అందిస్తున్న సహకారం, సరఫరా గొలుసుల్లో విభిన్న వర్గాలకు అవకాశాలు, చిన్న వ్యాపార సంస్థలకు భాగస్వామ్యం కల్పించడం వంటి అంశాల ఆధారంగా భవిష్యత్తులో వ్యాపార సంస్థల పనితీరును అంచనా వేసే పరిస్థితులు పెరిగే అవకాశం ఉంది.

అవినీతి నిరోధం, అక్రమ ఆస్తుల రికవరీ, పారదర్శకతకు సంబంధించిన సహకారాన్ని కూడా డిక్లరేషన్ ప్రస్తావించింది. బ్రిక్స్ దేశాల మధ్య ఆర్థిక, నియంత్రణ సహకారం మరింత విస్తరించే కొద్దీ కంపెనీల్లో అంతర్గత నియంత్రణ వ్యవస్థలు, విజిల్‌బ్లోయర్ విధానాలు, నైతిక కార్పొరేట్ పాలన, పారదర్శకత విషయంలో అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉంది.

కార్పొరేట్ నిపుణులకు కీలక పాత్ర

ఈ కట్టుబాట్ల అమలుకు ప్రభుత్వాల సంకల్పం, వ్యాపార రంగ పెట్టుబడులు, నిపుణుల నుంచి చట్టపరమైన, నియంత్రణపరమైన మార్గదర్శకత్వం అవసరమని పత్రం పేర్కొంది.

కంపెనీ సెక్రటరీలు, చార్టర్డ్ అకౌంటెంట్లు, కాస్ట్ అకౌంటెంట్లు వంటి నిపుణులు ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషించే అవకాశముంది. ముఖ్యంగా కంపెనీ సెక్రటరీలకు పోటీ చట్టాలు, మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ, ఒప్పంద వ్యవస్థలు, ఆర్బిట్రేషన్, డిజిటల్ గవర్నెన్స్, జూ+ రిపోర్టింగ్ వంటి రంగాల్లో బాధ్యతలు మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఆర్థిక సహకారంలో కొత్త దశకు మార్గదర్శక ప్రణాళికగా అభివర్ణించారు. భారతీయ కార్పొరేట్ సంస్థలకు కొత్త మార్కెట్లు, మూలధనం, సాంకేతికత, సుస్థిర అభివృద్ధి రంగాల్లో అవకాశాలను ఇది అందించగలదని పేర్కొన్నారు.

మారుతున్న వ్యాపార వాతావరణంలో కంపెనీలకు సరైన దిశానిర్దేశం చేయడంలో చట్టపరమైన, నియంత్రణపరమైన, కార్పొరేట్ పాలనపై బలమైన అవగాహన కలిగిన నిపుణులు కీలక పాత్ర పోషించగలరని వ్యాసం పేర్కొంది.

--- మహదేవ్ తిరునగరి, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ

ఈ వ్యాసంలో వ్యక్తపరిచిన అభిప్రాయాలు రచయిత వ్యక్తిగతమైనవి మాత్రమే; అవి ×జూ× అభిప్రాయాలు కావు.

## రైతుల గొంతు నొక్కేందుకే అక్రమ అరెస్టులు, నిర్బంధాలు: కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:
ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుంటే పరిష్కరించాల్సింది పోయి అక్రమ అరెస్టులతో నిరసనలను అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ సందర్శనకు బయలుదేరిన బీజేపీ బృందాన్ని జడ్చర్ల వద్ద పోలీసులు అడ్డుకొని నిర్బంధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఏ కార్యక్రమం చేపట్టినా, ప్రజా సమస్యలపై ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వాన్ని ప్రశ్నించినా అరెస్టులు చేస్తున్నారే తప్ప సమస్యల పరిష్కారానికి పూనుకోవడం లేదన్నారు. మొన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలపై పోరాడినా, నేడు అన్నదాతల సమస్యలపై స్పందించినా ప్రభుత్వానికి నిర్బంధాలే సమాధానంగా మారాయని ఆక్షేపించారు. రైతులు అక్కడ తమను కలవనీయకుండా పోలీసులు అడ్డుకోవడంతో, వారి గోస వినేందుకు తాము ఇక్కడికి రావాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గోదావరి పరివాహక ప్రాంతాలు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, జూరాల ప్రాజెక్ట్ పరిధిలోని రైతులు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాంచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా ఎల్ నినో ఎఫెక్ట్ వల్ల నీరు ఇవ్వడానికి ఇబ్బంది ఉంటే, వ్యవసాయ అధికారులు, మండల స్థాయి అధికారులతో రైతులకు ఎందుకు కౌన్సిలింగ్ ఇప్పించలేదని ప్రశ్నించారు. నీటి లభ్యత తక్కువగా ఉంది కాబట్టి వేరే పంటలు వేసుకోవాలని ముందుగా రైతులకు చెప్పకుండా, విత్తనాలు వేసి పంటలు సగం మొలిచిన తర్వాత ఇప్పుడు "నీళ్లు ఇవ్వం" అని చెప్పడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. రైతుల పంటలకు నీరు అవసరమని తెలిసినా వ్యవసాయ, నీటిపారుదల శాఖ మంత్రులు ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. తాగునీటి కోసం దాచిపెడుతున్నామని స్థానిక మంత్రులు మాట్లాడుతున్నారని, అటు నారాయణపూర్, ఆల్మట్టి ప్రాజెక్టుల్లో నీళ్లు నిండుకుండలా ఉన్నాయని, ఆ నీళ్లను ఇవ్వకుండా రాజకీయం చేయడం సరికాదని తేల్చిచెప్పారు.

మమ్మల్ని ఆపినంత మాత్రాన రైతు ఉద్యమం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఒక్క జూరాల కిందే కాకుండా నాగార్జునసాగర్, గోదావరి ప్రాజెక్టుల కింద పసుపు, పత్తి, వరి, మొక్కజొన్న పండించే ప్రతి రైతు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారన్నారు.



వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫసల్ బీమా కన్నా మెరుగైన బీమా పథకం తెస్తామని చెప్పి వెయ్యి రోజులు దాటినా ఇంతవరకు దానిపై ఉనికి లేదని, మాట్లాడటం కూడా లేదని విమర్శించారు. ఇలాంటి విపత్కర సమయంలోనే బీమా పథకం అక్కరకు వస్తుందని, కేంద్రం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజననైనా ఇక్కడ వర్తింపజేయాలని లేదా రాష్ట్ర ప్రభుత్వమైనా కొత్త బీమా పథకాన్ని తేవాలని డిమాండ్ చేశారు. జూరాల కింద రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఉండుంటే ఈ నష్టం జరిగేది కాదని, కానీ రాష్ట్ర ప్రభుత్వం పథకాన్ని పెట్టలేదని, ప్రీమియం కట్టలేదని మండిపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా అని, ఈ జిల్లాను, జిల్లా రైతులను కాపాడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందన్నారు. ప్రభుత్వం నీటిని విడుదల చేసే ఆలోచన చేస్తే అది సంతోషకరమని, దాన్ని రైతుల విజయంగా భావిస్తామన్నారు.

ప్రభుత్వ ఖజానా నుంచి రైతులకు ఒక్క పైసా బయటకు వెళ్లాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను నిలిపివేసే ధోరణి ప్రదర్శిస్తోందని రాంచందర్ రావు ఆరోపించారు. రైతుబంధు కింద రూ.15,000 ఇస్తామని చెప్పి ఎన్ని ఎకరాలకు ఇచ్చారో లెక్క చెప్పాలని, కొనుగోలు కేంద్రాల్లో రూ.500 బోనస్ ఎంతమందికి ఇచ్చారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎంత ఇచ్చినా అది పెట్టుబడి మాత్రమే అవుతుంది తప్ప ఖర్చు కాదని, కానీ ప్రభుత్వం రైతులకు ఇచ్చే ప్రతిదీ ఖర్చు అనుకుంటోందని విమర్శించారు. ఎరువులపై దాదాపు 80 శాతం సబ్సిడీ కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంటే, రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడగానే సరిగ్గా పనిచేయని యాప్‌లను ముందుకు తెచ్చి ఆ వైఫల్యాన్ని కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని తప్పుపట్టారు. ఎరువుల నిర్వహణ, మార్కెటింగ్ మొత్తం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. రైతులు కష్టాల్లో ఉంటే ప్రభుత్వం భరోసా ఇవ్వాల్సింది పోయి ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం, రైతులపై లాఠీఛార్జ్ చేయడం, ప్రాజెక్టుల సందర్శనను అడ్డుకోవడం ప్రజాస్వామ్య పద్ధతి కాదన్నారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు ఇప్పటికే అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలిస్తున్నారని వెల్లడించారు. ఆసుపత్రుల్లో ఎయిర్ కండీషనర్లు, ఆక్సిజన్ మిషన్లు, ఎక్విప్‌మెంట్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, షార్ట్ సర్క్యూట్‌లు, కరెంట్ సరఫరాలో హెచ్చుతగ్గులు లేకుండా జాగ్రత్తగా చూడాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. ఈ సంఘటనపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి, ఎవరి మానవ తప్పిదం ఉన్నా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిర్భీత
తెలుగు దిన పత్రిక
బుధవారం,సెప్టెంబర్,23, 2026
www.trinetnews.com

## శ్రీకాంత్ అన్నకు జేఎంఎఫ్ఏ--టీఆర్టీ సభ్యుల ఘన జన్మదిన శుభాకాంక్షలు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపిన వెంకట్ రాపోలు








**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ట్రైనెట్ న్యూస్):**
శ్రీకాంత్ అన్న జన్మదినాన్ని పురస్కరించుకుని జేఎంఎఫ్ఏ--టీఆర్టీ (జీవీఖీూ-ు=) సభ్యులు ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వినాయకుడి సన్నిధిలో ఆత్మీయ వాతావరణంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీకాంత్ అన్న కేక్ కట్ చేసి సభ్యులతో కలిసి తన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.
ఈ సందర్భంగా జేఎంఎఫ్ఏ--టీఆర్టీ సభ్యులు శ్రీకాంత్ అన్నకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆయనకు కేక్ తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.
వెంకట్ రాపోలు ప్రత్యేకంగా శ్రీకాంత్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాంత్ అన్న జీవితంలో మరెన్నో విజయాలు సాధించాలని, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని కోరుకున్నారు.
వినాయకుడి ఆశీస్సులతో శ్రీకాంత్ అన్నకు ఆరోగ్యం, ఆనందం, విజయాలు కలగాలని జేఎంఎఫ్ఏ--టీఆర్టీ సభ్యులు ఆకాంక్షించారు. ఆత్మీయుల సమక్షంలో జరిగిన ఈ జన్మదిన వేడుక ఆనందోత్సాహాల మధ్య సాగింది.

## విజయ్ దేవరకొండ భారీ పాన్ ఇండియా మూవీ "రణబాలి" నుంచి 'ఏందయ్య సామీ..' ఫుల్ లిరికల్ సాంగ్ రిలీజ్



విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ "రణబాలి". ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అక్టోబర్ 16న విజయదశమి పర్వదినం సందర్భంగా "రణబాలి" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ చిత్రం నుంచి 'ఏందయ్య సామీ..' ఫుల్ లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ..ఐదు భాషల్లో ఈ పాటను విడుదల చేశారు.
"రణబాలి"లో విజయ్, రశ్మిక పెళ్లి వేడుక సందర్భంగా 'ఏందయ్య సామీ..' పాట చిత్రీకరించారు. 19వ శతాబ్దంలో పెళ్లి సందడి ఎంత సంప్రదాయంగా ఉండేదో 'ఏందయ్య సామీ..' పాటలో అందంగా రూపొందించారు. ఈ పాటను అజయ్ అతుల్ మెలొడియస్ గా కంపోజ్ చేశారు. రామజోగయ్య శాస్త్రి అద్భుతమైన లిరిక్స్ అందించగా, శ్వేతా మోహన్, అజయ్ గోగవలే మధురంగా పాడారు. 'ఏందయ్య సామీ..' పాట ఎలా ఉందో చూస్తే – 'ఏందయ్యా సామీ ఇట్ట గాస్తాందీ వెన్నెల, ఊపేస్తా ఉంది సిత్తరాలా ఉయ్యాలా, వీచే గాలికి అత్తరద్దిందెవ్వరు, మారే ఝూముకి మందుపెట్టిందెవ్వరు, మాయదారి మనస్సాగక జాగరమన్నరా...' అంటూ మళ్లీ మళ్లీ వినాలనిపించేలా సాగుతుందీ పాట.
19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా "రణబాలి" సినిమా రూపొందుతోంది. ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో మూవీ లవర్స్ లో ఆసక్తి కలిగిస్తోంది. రీసెంట్ గా రిలీజ్ చేసిన ఈ చిత్ర టీజర్ మూవీపై అంచనాలు మరింతగా పెంచేసింది.
నటీనటులు – విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న, ఆర్నాల్డ్ వోస్లూ, తదితరులు
టెక్నికల్ టీమ్
బ్యానర్ – మైత్రీ మూవీ మేకర్స్
సమర్పణ – గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్, టీ సిరీస్ ఫిలింస్
ప్రొడ్యూసర్స్ – నవీన్ యెర్నేని, రవిశంకర్
స్టోరీ, డైరెక్షన్ – రాహుల్ సంకృత్యన్
కో ప్రొడ్యూసర్స్– అనురాగ్ పర్వతనేని, శివ్ చనన
సీఈవో – చెర్రి
మ్యూజిక్ – అజయ్ – అతుల్
డీవోపీ – నీరవ్ షా, జిష్ణు భట్టాజిష్ణు భట్టాచర్జీ
రైటర్ – ప్రమోద్ తమ్మినేని
ప్రొడక్షన్ డిజైనర్ – శివం రావు నాగసాని
ఎడిటర్ – కార్తీక శ్రీనివాస్ ఆర్
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – ఆర్ చంద్రశేఖర్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – చెంబోలు సాయి ఆదిత్య
కొరియోగ్రఫీ – కృతి మహేశ్
కాస్ట్యూమ్ డిజైనర్ – అర్చన రావు
ఆర్ట్ డైరెక్టర్ – విఠల్ కోసనం
వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ – సునీల్ రాజు చింత
యాక్షన్ కొరియోగ్రాఫర్స్ – యెన్నిక్ బెన్, ఆండీ లాంగ్ గ్యుయెన్, రాబిన్ సుబ్బు
సౌండ్ డిజైనర్ – రఘునాథ్ కెమిశెట్టి
పబ్లిసిటీ డిజైనర్ – కబిలన్ చెల్లయ్య
పీఆర్ఓ – సురేష్ ( ఎస్ కె మీడియా )
మార్కెటింగ్ – ఫస్ట్ షోమైన ఘట్టాల్లో ఒకటి. అవెంజర్స్ కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆమె, అందరినీ తిరిగి తీసుకురావడానికి తన ప్రాణాలను త్యాగం చేస్తుంది. 'ఎంకోర్' ద్వారా అభిమానులు మరోసారి బ్లాక్ విడోను గుర్తు చేసుకోవచ్చు.
4. ఐరన్ మ్యాన్‌ను మరోసారి తెరపై చూసే అవకాశం
'ఎండ్‌గేమ్'లో టోనీ స్టార్క్ (ఐరన్ మ్యాన్)కు వీడ్కోలు అభిమానులను ఎంతో భావోద్వేగానికి గురిచేసింది. ఐరన్ మ్యాన్‌గా రాబర్ట్ డౌనీ జూనియర్‌కు ఇదొక కీలకమైన ముగింపు. ఇప్పుడు ఆయన మళ్లీ వీజఖలో డాక్టర్ డూమ్ పాత్రలో కనిపించనున్న నేపథ్యంలో, ఎండ్‌గేమ్‌ను మరోసారి చూడటం అభిమానులకు మరింత ప్రత్యేక అనుభూతిని కలిగించనుంది.
5. 'అవెంజర్స్: డూమ్స్‌డే'పై ప్రత్యేక ఆసక్తి
'ఎండ్‌గేమ్: ఎంకోర్'లో మరో ముఖ్యమైన ఆకర్షణ 'అవెంజర్స్: డూమ్స్‌డే'కు సంబంధించిన ప్రత్యేక ప్రివ్యూ. మార్వెల్ యూనివర్స్‌లోని విభిన్న ప్రాంతాలకు చెందిన హీరోలను కలుపుతూ కొత్త కథను తీసుకురాబోతున్న నేపథ్యంలో, ఈ ఎంకోర్ ప్రదర్శన తదుపరి అవెంజర్స్ కథపై ఆసక్తిని పెంచనుంది.
'అవెంజర్స్ ఎండ్‌గేమ్: ఎంకోర్' సెప్టెంబర్ 25న భారత్‌లో విడుదల కానుంది. ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇది 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' రీ–రిలీజ్ కాగా, రాబోయే 'అవెంజర్స్: డూమ్స్‌డే'కు వేదికగా నిలవనుంది.కావాలంటే దీన్ని ఇంకా చిన్నగా, సినిమా వెబ్‌సైట్‌లో ప్రచురించే న్యూస్ ఆర్టికల్ స్టైల్‌లో కూడా

## అవెంజర్స్ మరోసారి థియేటర్లలోకి – 'అవెంజర్స్ ఎండ్‌గేమ్: ఎంకోర్' చూడాల్సిన 5 కారణాలు







మార్వెల్ అభిమానులకు మరోసారి పండగ రాబోతోంది. 2019లో విడుదలైన 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. థియేటర్లలో హౌస్‌ఫుల్ షోలు, అర్ధరాత్రి ప్రదర్శనలు, అభిమానులు తమకు ఇష్టమైన సూపర్‌హీరోల వేషధారణలో థియేటర్లకు రావడం వంటి ఎన్నో ప్రత్యేక అనుభవాలను ఈ సినిమా అందించింది.
ఇప్పుడు ఏడేళ్ల తర్వాత 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' మరోసారి 'అవెంజర్స్ ఎండ్‌గేమ్: ఎంకోర్' పేరుతో థియేటర్లలోకి వస్తోంది. అలాగే త్వరలో 'అవెంజర్స్: డూమ్స్‌డే' రాబోతున్న నేపథ్యంలో ఎండ్‌గేమ్‌ను మరోసారి పెద్ద తెరపై చూడటానికి మరింత ఆసక్తి నెలకొంది.
1. మార్వెల్‌లో అతిపెద్ద ఈవెంట్‌ను మరోసారి ఆస్వాదించవచ్చు 22 సినిమాల్లో కొనసాగిన కథలు, పాత్రలను ఒకే సినిమాలో కలిపిన ఘనత 'అవెంజర్స్: ఎండ్‌గేమ్'కు ఉంది. ఈ సినిమాను మరోసారి పెద్ద తెరపై చూడటం ద్వారా ఆ భారీ అనుభూతిని మళ్లీ ఆస్వాదించవచ్చు.
2. కెప్టెన్ అమెరికా ఐకానిక్ సీన్
'ఎండ్‌గేమ్'లో కెప్టెన్ అమెరికా, థానోస్‌తో పోరాడే సన్నివేశం అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోయే సీన్‌గా నిలిచింది. అవెంజర్స్ హీరోలు ఒక్కొక్కరుగా రావడం, ఆ సన్నివేశం ప్రేక్షకుల్లో కలిగించిన ఉత్సాహం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
3. బ్లాక్ విడోకు నివాళి నటాషా రోమానోఫ్ (బ్లాక్ విడో) త్యాగం 'ఎండ్‌గేమ్'లో అత్యంత భావోద్వేగభరితమైన ఘట్టాల్లో ఒకటి. అవెంజర్స్ కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆమె, అందరినీ తిరిగి తీసుకురావడానికి తన ప్రాణాలను త్యాగం చేస్తుంది. 'ఎంకోర్' ద్వారా అభిమానులు మరోసారి బ్లాక్ విడోను గుర్తు చేసుకోవచ్చు.
4. ఐరన్ మ్యాన్‌ను మరోసారి తెరపై చూసే అవకాశం
'ఎండ్‌గేమ్'లో టోనీ స్టార్క్ (ఐరన్ మ్యాన్)కు వీడ్కోలు అభిమానులను ఎంతో భావోద్వేగానికి గురిచేసింది. ఐరన్ మ్యాన్‌గా రాబర్ట్ డౌనీ జూనియర్‌కు ఇదొక కీలకమైన ముగింపు. ఇప్పుడు ఆయన మళ్లీ వీజఖలో డాక్టర్ డూమ్ పాత్రలో కనిపించనున్న నేపథ్యంలో, ఎండ్‌గేమ్‌ను మరోసారి చూడటం అభిమానులకు మరింత ప్రత్యేక అనుభూతిని కలిగించనుంది.
5. 'అవెంజర్స్: డూమ్స్‌డే'పై ప్రత్యేక ఆసక్తి
'ఎండ్‌గేమ్: ఎంకోర్'లో మరో ముఖ్యమైన ఆకర్షణ 'అవెంజర్స్: డూమ్స్‌డే'కు సంబంధించిన ప్రత్యేక ప్రివ్యూ. మార్వెల్ యూనివర్స్‌లోని విభిన్న ప్రాంతాలకు చెందిన హీరోలను కలుపుతూ కొత్త కథను తీసుకురాబోతున్న నేపథ్యంలో, ఈ ఎంకోర్ ప్రదర్శన తదుపరి అవెంజర్స్ కథపై ఆసక్తిని పెంచనుంది.
'అవెంజర్స్ ఎండ్‌గేమ్: ఎంకోర్' సెప్టెంబర్ 25న భారత్‌లో విడుదల కానుంది. ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇది 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' రీ–రిలీజ్ కాగా, రాబోయే 'అవెంజర్స్: డూమ్స్‌డే'కు వేదికగా నిలవనుంది.కావాలంటే దీన్ని ఇంకా చిన్నగా, సినిమా వెబ్‌సైట్‌లో ప్రచురించే న్యూస్ ఆర్టికల్ స్టైల్‌లో కూడా మార్చగలను

## మనతో ఎంటర్టైన్మెంట్స్ సంస్థ నవంబర్ 28న నిర్వహించనున్న 'కోటి 50: ది బిగ్గెస్ట్ లైవ్ కాన్సర్ట్ ఇన్ హైదరబాద్ – ది గ్రాండెస్ట్ రోర్ ఆఫ్ హిజ్ లెగసి' ఈవెంట్ పోస్టర్ లాంచ్ చేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



సినీ ఇండస్ట్రీ అంతా కదిలి వచ్చి నవంబర్ 28న నా కాన్సర్ట్‌ను విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను – 'కోటి 50: ది బిగ్గెస్ట్ లైవ్ కాన్సర్ట్ ఇన్ హైదరబాద్ – ది గ్రాండెస్ట్ రోర్ ఆఫ్ హిజ్ లెగసి' పోస్టర్ లాంచ్ ఈవెంట్‌లో సంగీత దర్శకుడు కోటి
సంగీత దర్శకుడు కోటి సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ యాభై ఏళ్లలో ఎన్నెన్నో బ్లాక్ బస్టర్, క్లాసికల్ పాటల్ని అందించారు. 80, 90వ దశకంలో రాజ్ కోటి ద్వయానికి ఏర్పడిన క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక కోటి సంగీత సారథ్యంలో వచ్చిన ఎన్నో చిత్రాలు బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. ఈ యాభై ఏళ్ల సినీ జర్నీని పురస్కరించుకుని మనతో ఎంటర్టైన్మెంట్స్ సంస్థ 'కోటి 50: ది బిగ్గెస్ట్ లైవ్ కాన్సర్ట్ ఇన్ హైదరబాద్ – ది గ్రాండెస్ట్ రోర్ ఆఫ్ హిజ్ లెగసి' ఈవెంట్‌ను నవంబర్ 28న నిర్వహించబోతోంది. ఈ కాన్సర్ట్ ను ఎస్ఎంఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్, విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్, ఎన్ ఎస్ ఆర్ డెవలపర్స్, నవీన్ గోల్డ్ అండ్ బ్రదర్స్, జీ ఎన్ ఆర్ మయూక ఇన్ ఫ్రా, కాంచీపురం లక్ష్మీ వారాహి సిల్క్స్ గ్రాండ్ గా స్పాన్సర్ చేస్తున్నారు. ఈ కార్యక్రమం గురించి సంబంధించిన ప్రకటన చేసేందుకు సోమవారం నాడు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి గంగుల కమలాకర్ 'కోటి 50: ది బిగ్గెస్ట్ లైవ్ కాన్సర్ట్ ఇన్ హైదరబాద్ – ది గ్రాండెస్ట్ రోర్ ఆఫ్ హిజ్ లెగసి' ఈవెంట్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. అనంతరం..
ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ .. 'నా చిన్నతనంలో కోటి గారి పాటలెన్నో విన్నాను. ఈ రోజు ఇలా ఆయన్ను ఇక్కడ కలవడం ఆనందంగా ఉంది. ఈ యాభై ఏళ్లలో టెక్నాలజీ ఎంతో మారింది. ఒకప్పుడు గ్రామఫోన్‌లో ఆయన పాటలు వినేవాడ్ని. ఆయన మ్యూజిక్, పాటల వల్లే చాలా సినిమాలు విజయవంతమయ్యాయి. మా తరానికి కోటి గారి గురించి చాలా తెలుసు. కానీ ప్రస్తుతం ఉన్న జెన్ జీ ఆడియెన్స్‌కి ఈ ఈవెంట్‌తో కోటి గారు అంటే ఏంటో తెలుస్తుంది. నవంబర్‌లో జరిగే ఈ కార్యక్రమానికి నేను కూడా వస్తాను. నేను తీస్తున్న చిత్రాలకు కూడా కోటి గారే సంగీతాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఈ భూమ్మీద గాలి ఉన్నంత వరకు కోటి గారి పాటలు నిలిచి ఉంటాయి' అని అన్నారు.
సంగీత దర్శకుడు కోటి మాట్లాడుతూ .. 'ఈ రోజు ఇక్కడకు రావడంతోనే మా అమ్మానాన్నలు గుర్తుకు వచ్చారు. నా తండ్రి సాలూరి రాజేశ్వర్ గారికి చెడ్డ పేరు తీసుకు రాకూడదు అని ప్రతీక్షణం ఆలోచిస్తూ పని చేస్తూ వచ్చాను. నేను ప్రతీ సినిమాని, ప్రతీ పాటను మొదటి అవకాశంగానే భావించి కష్టపడి పని చేశాను. తరతరాలు గుర్తుండిపోవాలనే ప్రతీ పాటకు పని చేశాను. రాజ్ కోటిగా ఎన్నో అద్భుతమైన పాటల్ని చేశాం. ఆ తర్వాత కోటిగా నా ప్రయాణంలో గొప్ప గొప్ప పాటల్ని ఇచ్చాను. సంగీత ప్రియుల హృదయాల్లో కోటి పాటలు ఎప్పుడూ నిలిచి ఉంటాయి. ఇప్పుడు అలాంటి పాటల్ని ఎవ్వరూ క్రియేట్ చేయలేరు అని ఛాలెంజ్ చేయగలను. బీట్స్ గురించి రాజ్, నేను ఎంతో స్టడీ చేశాం. మా పాటలకు చిరంజీవి గారి బ్రేక్ డ్యాన్స్ కూడా తోడవ్వడంతో ఇప్పటికీ ప్రజాదరణ దక్కుతోంది. నవంబర్‌లో జరిగే ఈ కాన్సర్ట్‌లో అందరి హృదయాలకు దగ్గరైన పాటల్ని పాడతాం. 1984 నుంచి 1994 వరకు రాజ్ కోటి ద్వయం అందరినీ ఉర్రూతలూగించింది. ఆ తర్వాత నా ఒంటరి ప్రయాణంలో చేసిన ప్రతీ పాట హిట్ అయింది. ప్రతీ పాటను ఆడియెన్స్ ఆదరించి నన్ను ఈ స్థాయిలో నిలబెట్టారు. నేను ఎప్పుడూ అడ్వాన్స్‌గానే ఆలోచిస్తూ ఉండేవాడిని. నా దగ్గర పని చేసిన రెహమాన్, దేవీ శ్రీ ప్రసాద్, తమన్, హారిస్ జయరాజ్ ఇప్పుడు గొప్ప స్థాయిలో ఉండటం ఆనందంగా అనిపిస్తుంది. ఒక్కో పాటకు ఒక్కో బీట్ ఇవ్వడం నా అదృష్టం. ఇదంతా ఆ దేవుడు, నా తల్లిదండ్రుల ఆశీర్వాదం వల్లే జరిగింది. నా కోసం ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు. నేను చిరంజీవి గారు, బాలకృష్ణ గారు, వెంకటేష్ గారు, నాగార్జున గారు ఇలా అందరి హీరోలతోనూ పని చేశాను. సినీ ఇండస్ట్రీ అంతా కదిలి వచ్చి నా ఈ కాన్సర్ట్‌ను విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.
మంజుల రావు జూపల్లి మాట్లాడుతూ .. 'ఎన్ని కోట్లు సంపాదించినా కూడా మేం కొన్ని కాలాల పాటే అందరికీ గుర్తుంటాం. కానీ కోటి గారి లాంటి వారు మాత్రం తరతరాలకు గుర్తుండిపోతారు. 'మనతో' టీం నుంచి కొందరు నా దగ్గరకు వచ్చారు. ఈ ఈవెంట్ గురించి చెప్పారు. కోటి గారు అని చెప్పడంతో ఈవెంట్‌కి వస్తానని వెంటనే చెప్పేశాను. కోటి గారు ప్రతీ హీరో సినిమాకి పని చేశారు. ఇప్పటి తరానికి ఇది సాధ్యం అవుతుందా?.. ఆయన పాటలు గొంతు నుంచి కాకుండా నాభి నుంచి వస్తాయి. ఇలాంటి కార్యక్రమాలకు నా వంతు సాయం చేసే అవకాశం దొరకడం నా అదృష్టం' అని అన్నారు.
మనతో ఎంటర్టైన్మెంట్స్ శోభన్ మాట్లాడుతూ .. 'కోటి గారి సంగీతంతో పాటు మనం పెరుగుతూ వచ్చాం. ఆయన బీట్.. మన హార్ట్ బీట్. ఐదు దశాబ్దాలుగా ఆయన సంగీతాన్ని ఆస్వాధిస్తూనే వస్తున్నాం. ఆడియో క్యాసెట్ నుంచి ఏఐ ఇంటెలిజెన్స్ వరకు ఉన్న ఏకైకా గొప్ప సంగీత దర్శకుడు కోటి గారు. ఈ రోజు ఇలా కోటి గారి కాన్సర్ట్ గురించి ప్రకటిస్తుండటం ఆనందంగా ఉంది'అని అన్నారు.

## దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే లక్ష్యంసీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:**
దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిరమ్మను వారు ఇప్పటికీ మరిచిపోలేదని గుర్తు చేశారు. 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీది అన్నారు. మంగళవారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్? నిరోధక చట్టం అమలుపై ఉన్నత స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని, బడ్జెట్ లో జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం ఈ వర్గాల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ఇందిరమ్మ ఇండ్లల్లో 31 శాతం లబ్ధిదారులు దళితులే అని తెలిపారు. ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం అని సీఎం వివరించారు. రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నాం అన్నారు.
రాష్ట్రంలో 3 కోట్ల 48 లక్షల మందికి తెలంగాణలో సన్న బియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మంచి భోజనం అందించగలుగుతున్నామని చెప్పారు. దళితులు, గిరిజనులు,ఆదివాసీలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని, బాధితుల నష్టపరిహారాన్ని బడ్జెట్ తో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్ లో విడుదల చేయాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. చదువొక్కటే జీవితాలను మారుస్తుందని, అట్టడుగు వర్గాలను చదువు వైపు నడిపించకపోతే సమస్య పరిష్కారం కాదు. పిల్లల్ని చదువు వైపు, క్రీడలవైపు ప్రోత్సహించండి సీఎం సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకోసం పనిచేస్తుందని , రాజకీయలకు అతీతంగా అందరూ అభివృద్ధి చేసుకుందామని సీఎం పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళి నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, ఎస్సీ ఎస్టీ కమిషన్స్ చైర్మన్లు, సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# లక్ష పూలతో గణనాథునికి ప్రత్యేక పూజలు

## 600 దీపాలతో ఆకట్టుకున్న దీపాలంకరణ





**హైదరాబాద్,చెంగిచర్ల, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:**
చెంగిచర్లలోని మహాగణపతి నగర్ కాలనీలో గణనాథుని ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు సందర్భంగా గణనాథుడిని లక్ష పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.
అదేవిధంగా మండప ప్రాంగణంలో 600 దీపాలతో ప్రత్యేక దీపాలంకరణ చేపట్టారు. వందలాది దీపాల వెలుగులతో గణనాథుని మండపం శోభాయమానంగా మారి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.
ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మహాగణపతి నగర్ కాలనీలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం భక్తులను అలరించింది.

# నాట్య తపస్వి అవార్డును అందుకున్న రాగ రంజని

**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ 22:**
శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాగ ఫైన్ ఆర్ట్స్ ూఅకాడమీ అధ్యక్షురాలు రాగ రంజని నాట్య తపస్వి అవార్డును రసమయి అధినేత డా. ఏంకే రాము, అంజు బాబు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన జీవితంలో నాట్య తపస్వి అవార్డు 108వ పురస్కారంగా అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు . భారతీయ శాస్త్రీయ నృత్య సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ.. భావితరాలకు అందించడానికి తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. శాస్త్రీయ నృత్య కళా రంగంలో తాను చేస్తున్న సేవలను గుర్తించి ప్రోత్సహించిన నిర్వాహకులు శిఖరం థియేటర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లంక లక్ష్మీనారాయణ, షరీఫ్



తదితరులు పాల్గొన్నారు.

# శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో

## రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు రాగ రంజని

**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ 22:**
శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించినకార్యక్రమంలోరాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలురాగరంజనినాట్య తపస్వి అవార్డునురసమయి అధినేత డా. ఏంకే రాము, అంజు బాబు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన జీవితంలో నాట్య తపస్వి అవార్డు 108వ పురస్కారంగా అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు . భారతీయ శాస్త్రీయ నృత్య సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ.. భావితరాలకు అందించడానికి తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. శాస్త్రీయ నృత్య కళా రంగంలో తాను చేస్తున్న సేవలను గుర్తించి ప్రోత్సహించిన నిర్వాహకులు



శిఖరం థియేటర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లంక లక్ష్మీనారాయణ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో సుందరకాండ పారాయణం

## నవరాత్రోత్సవాల్లో 9వ రోజు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (ట్రైనెట్ న్యూస్):**
ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో జరుగుతున్న గణేశ నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు మంగళవారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా సుందరకాండ పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీమతి విజయ లావణ్య ఆధ్వర్యంలోని బృందం భక్తిపూర్వకంగా సుందరకాండ పారాయణం నిర్వహించి భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది.
ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది. శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించిన అనంతరం సుందరకాండ పారాయణం ప్రారంభమైంది. పారాయణం సందర్భంగా ఆలయ ప్రాంగణం శ్రీరామ నామస్మరణ, భక్తి గీతాలు, మంత్రోచ్చారణలతో మార్మోగింది. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఎంతో శ్రద్ధగా పారాయణాన్ని ఆలకిస్తూ స్వామివారి ఆశీస్సులు పొందారు.
సుందరకాండ పారాయణం భక్తుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం, భక్తి భావనలను పెంపొందిస్తుందని, కుటుంబాల్లో సుఖశాంతులు నెలకొనాలని



ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారిని దర్శించుకున్నారు.
నవరాత్రోత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రతిరోజూ వివిధ రకాల పూజలు, పారాయణాలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని పుష్పాలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించడంతో ఆలయ ప్రాంగణం మరింత శోభాయమానంగా మారింది.
ఈ సందర్భంగా శ్రీమతి విజయ లావణ్య బృందం సభ్యులు భక్తిశ్రద్ధలతో సుందరకాండ పారాయణాన్ని కొనసాగించగా, భక్తులు కూడా రామనామ స్మరణలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం ప్రత్యేక హారతి నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.
నవరాత్రోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

# అక్కినేని 102వ జయంతి సందర్భంగా అలరించిన 'పాడవోయి భారతీయుడా...'

## కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సినీ సంగీత విభావరి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 22:**
దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, పద్మవిభూషణ్, నటసామ్రాట్ డా. అక్కినేని నాగేశ్వరరావు 102వ జయంతిని పురస్కరించుకుని కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పాడవోయి భారతీయుడా...' అక్కినేని సినీ సంగీత విభావరి మంగళవారం ఘనంగా జరిగింది.
హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ, కళా సుబ్బారావు కళావేదికలో సాయంత్రం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అక్కినేని నటించిన చిత్రాల్లోని చిరస్మరణీయ గీతాలను ప్రముఖ గాయనీ గాయకులు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. పాతతరం సినీ సంగీత మాధుర్యాన్ని గుర్తుచేసిన పాటలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది.
కార్యక్రమానికి పూర్వ జిల్లా న్యాయమూర్తి, భారత సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీ నేరెళ్ళ మల్లాది ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ విజ్ఞాన విశారద శ్రీ యస్.వి. రామారావు గౌరవ అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని శ్రీ వై.ఎస్.



రామకృష్ణ సమర్పించారు.
ఈ సందర్భంగా వక్తలు అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినీ రంగానికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. నటనలో సహజత్వం, క్రమశిక్షణ, కళారంగంపై అంకితభావంతో ఆయన తరతరాలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అక్కినేని చిత్రాల్లోని సుప్రసిద్ధ గీతాలతో సాగిన సంగీత విభావరి ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకుంది.

# పీఎం మెమెంటోస్ ఈ-వేలం 2026లో అసోం సాంస్కృతిక వారసత్వానికి ప్రత్యేక స్థానం

## అసోం చేనేతలు, వెదురు--బెత్తం కళాఖండాలు, ఇత్తడి వస్తువులు, వారసత్వ చిత్రకళకు ప్రాధాన్యం

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 22:**
అసోం రాష్ట్రానికి చెందిన సుసంపన్నమైన సాంస్కృతిక సంప్రదాయాలు, వారసత్వ వైభవం పీఎం మెమెంటోస్ ఈ-వేలం 2026 ఎనిమిదో ఎడిషన్లో ప్రత్యేకంగా ప్రతిబింబిస్తున్నాయి. అసోం ప్రసిద్ధ చేనేత సంప్రదాయాలు, వెదురు--బెత్తం కళాకృతులు, లోహ కళలు, సాంప్రదాయ చిత్రకళ, వారసత్వ నిర్మాణాలను ప్రతిబింబించే పలు జ్ఞాపికలను ఈ వేలంలో ప్రదర్శిస్తున్నారు.
లఅసోం సేకరణలో రాష్ట్ర ప్రజల దైనందిన జీవన విధానంతో ముడిపడిన కళానైపుణ్యం నుంచి, తరతరాలుగా కొనసాగుతున్న సాంస్కృతిక జ్ఞాపకాలను ప్రతిబింబించే వస్తువుల వరకు విభిన్నమైన అంశాలు చోటు చేసుకున్నాయి.
లసాంప్రదాయ హస్తకళలు, కళాఖండాలతో పాటు అసోం చరిత్రలో ప్రముఖ వ్యక్తులు, సాంస్కృతిక సంస్థలు, చారిత్రక ఘట్టాలకు సంబంధించిన జ్ఞాపికలు కూడా ఈ సేకరణలో ఉన్నాయి.
లఈ జ్ఞాపికలు తరతరాలుగా సంక్రమించిన కళా నైపుణ్యాలు, సంప్రదాయాలు, సాంస్కృతిక ఆచారాలకు ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. ఇవి అసోం సాంస్కృతిక గుర్తింపులో కీలక భాగంగా కొనసాగుతున్నాయి.
చారిత్రక ప్రముఖులకు సంబంధించిన జ్ఞాపికలు
అసోం వారసత్వం, సాంస్కృతిక సంస్థలకు సంబంధించిన పలు ప్రతిరూపాలు కూడా ఈ సేకరణలో భాగమయ్యాయి. రాష్ట్రపు చారిత్రక, ఆధ్యాత్మిక సంపదను ప్రతిబింబించే కళాఖండాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు.
ప్రధానంగా బీర్ చిలారాయ్, భారతరత్న అవార్డు గ్రహీత లోకప్రియ గోపీనాథ్ బోర్డోలోయ్, స్వర్గదేవ్ చావ్‌లుంగ్ సుకాఫా, మహాపురుష శ్రీమంత శంకరదేవలకు సంబంధించిన కళాఖండాలు, స్మారక జ్ఞాపికలు ఇందులో ఉన్నాయి.
అలాగే అసోం చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిన 1894 పాథరూఘాట్ పోరాటంకు సంబంధించిన ప్రతిరూపం కూడా సేకరణలో చోటు చేసుకుంది. దాంతో పాటు బోర్దువా సత్ర, షహీద్ స్మారక్ క్షేత్ర





అండ్ పార్కుకు సంబంధించిన ప్రతిరూపాలను కూడా ప్రదర్శిస్తున్నారు.
మొత్తం 1,498 జ్ఞాపికల వేలం
అసోం రాష్ట్రానికి సంబంధించిన ఈ జ్ఞాపికలు, పీఎం మెమెంటోస్ ఈ-వేలం ఎనిమిదో ఎడిషన్‌లో భాగంగా వేలానికి ఉంచిన మొత్తం 1,498 జ్ఞాపికలలో భాగంగా ఉన్నాయి.
వివిధ సందర్భాల్లో ప్రధానమంత్రికి బహూకరించిన ఈ జ్ఞాపికలను కొనుగోలు చేసేందుకు పౌరులు, సేకరణకర్తలు, సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, కళా--సాంస్కృతిక అభిమానులకు ఈ వేలం అవకాశం కల్పిస్తోంది.
న్యూఢిల్లీలోని లినేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్



(NGMA)లిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన ద్వారా సందర్శకులు ఈ జ్ఞాపికలను ప్రత్యక్షంగా వీక్షించి వాటి కళాత్మక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని తెలుసుకోవచ్చు.
నిధులు నమామి గంగే కార్యక్రమానికి
పీఎం మెమెంటోస్ ఈ-వేలాన్ని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్ నిర్వహిస్తోంది.
ఈ వేలం ద్వారా సమకూరే నిధులను గంగా నది పరిరక్షణ, పునరుజ్జీవనానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నమామి గంగే కార్యక్రమానికి విరాళంగా అందజేస్తారు.










Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136